నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సూర్య 18 వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 8 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 17

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం సప్తమి రా.7.49, ఉత్తరాషాఢ ఉ.9.17 వర్జ్యం మ.1.11 నుంచి 2.45 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.08 వరకు తిరిగి మ.12.07 నుంచి 12.52 వరకు

## దేశంలోనే ఎత్తయిన స్వర్ణగోపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే



2 లో

- శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దేశంలోనే అత్యంత పరమ పావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
- మొత్తం 10 వేల చదరపు అడుగుల చదరపు అడుగుల బంగారు తాపడం పనులు పూర్తి
- 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయి

దేశంలోనే మొట్టమొదటి ఎత్తన స్వర్ణగోవురం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.




2 లో

## రేవంత్‌కు గుర్తుండిపోయేలా
# బర్త్‌డే కానుక

తెలంగాణ సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బిగ్ సర్ప్రైజ్ ఇవ్వాలని ఫ్యాన్స్ డిసైడ్ అయ్యారు. దీంతో జీవితంలో ఆయనకు గుర్తుండుపోయేలా ఓ కానుకను ఇచ్చారు.

- ఒడిశాలోని పూరి బీచ్‌లో రేవంత్ సైకత శిల్పం
- ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రత్యేక కానుక
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సైకత శిల్పం
- సిఎం రేవంత్‌పై అభిమానాన్ని చాటుకున్నానన్న సాయి

# ఉగ్రమూకల్ని ఏరిపారేస్తాం



6 లో

- ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం
- ఎలా దాడి చేసినా తిప్పి కొట్టి ఏరేస్తాం
- యువ అధికారులకు అత్యున్నత టెక్నాలజీతో శిక్షణ
- జాతీయ ఉగ్రవాద నిరోధంపై పట్టుదలగా ఉన్నాం
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి మోడీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తున్నా.

## వరుస లాభాలకు బ్రేక్..



5 లో

మళ్లీ 80వేల దిగువకు సెన్సెక్స్
సెన్సెక్స్ 836, నిఫ్టీ 284 పాయింట్లు చొప్పున నష్టం

## వ్యాపారాలకు వ్యతిరేకిని కాదు



6 లో

- గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తా
- వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

## రణరంగంగా మారిన కశ్మీర్ అసెంబ్లీ



6 లో

- తోపులాడుకుంటూ.. పిడిగుద్దులు
- ఎమ్మెల్యేల బాహాబాహీతో అసెంబ్లీలో యుద్ధ వాతావరణం
- పరస్పరం ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్న ఎమ్మెల్యేలు
- ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని తీర్మానం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు
# దివాలా తీశాయి



2 లో

- బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థనే ఊపిరి అన్న కిషన్ రెడ్డి
- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీశాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై 11 నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందన్నారు. సికింద్రాబాద్లో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలువునిచ్చారు. మహిళలు, యువత, రైతుల సమస్యలపై బీజేపీ పోరాటం చేయాలన్నారు.



3 లో

## పగడ్బందీగా
# కుల గణన

**సిఎస్ శాంత కుమారి**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై నేడు ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్ శాంతి కుమారి.

## ఏఐతో సీజేఐ
# మాటామంతి



6 లో

- ఏఐ టెక్నాలజీ పనితీరును పరీక్షించిన చీఫ్ జస్టిస్
- మరణశిక్షపై 'ఏఐ లాయర్'కు సీజేఐ ప్రశ్న
- భారత్‌లో రాజ్యాంగబద్ధమేనని బదులిచ్చిన ఏఐ
- అత్యంత ఘోరమైన నేరాల్లో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇస్తుంది
- అరుదైన కేసుల్లో దీనిని విధిస్తారని జవాబిచ్చిన ఏఐ

ఢిల్లీ: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గురువారం ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఏఐ సాంకేతికత పనితీరును పరీక్షించారు.

## అంతే ఇంతే!




మనం అరెస్టు చేయకముందే.. ఆయనే వచ్చి లొంగిపోతారేమో

## భూటాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో
# మరో ముందడుగు

- భూటాన్ ప్రధాని, అసోం గవర్నర్‌తో కలిసి దరంగా వద్ద 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- పొరుగుదేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్నదే భారత్ అభిమతం
- చెక్ పోస్ట్‌తో పొరుగుదేశాలతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్న బండి సంజయ్
- లాజిస్టిక్ ఖర్చులు కూడా ఆదా అవుతాయని పేర్కొన్న కేంద్ర మంత్రి



6 లో

భారత్ భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా కొద్దిసేపటి క్రితం 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్" ప్రారంభమైంది. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. చెక్ పోస్టు ఏర్పాటుతో భారత్‌కు లాజిస్టిక్ ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది.




2 లో

# డిఎస్పీల బదిలీలు

తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్నగర్ ఎస్డీపీవోగా ట్రాన్స్ఫర్ చేశారు.

## సమగ్ర కుల గణన సర్వేలో
# మనం దేశానికి దిక్సూచి



7 లో

- హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్ మున్సిపాలిటీలో రేషన్ షాపులు పెరిగేలా చర్యలు తీసుకుంటాం
- బుడగ జంగాల కాలనీకి అవసరమైన రోడ్లు మంజూరు చేస్తం
- బుడగ జంగాల కాలనీ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం పెట్టుకొని చౌరస్తా అభివృద్ధి చేస్తాం
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి
- అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
8 నవంబర్ 2024



# కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు దివాలా తీశాయి : కిషన్ రెడ్డి

- బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థనే ఊపిరి అన్న కిషన్ రెడ్డి
- ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీశాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై 11 నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోందన్నారు. సికింద్రాబాద్లో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి సంస్థాగత ఎన్నికల వ్యవస్థ ఊపిరి అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు, యువత, రైతుల సమస్యలపై బీజేపీ పోరాటం చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు.తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లయిందన్నారు. ఏడాది పాలన పూర్తి కావొస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ఓ వైపు సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకుంటూ మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై పోరాడాలన్నారు. దేశంలో జమ్ముకశ్మీర్ నుంచి తమిళనాడు వరకు దాదావు అన్ని పార్టీల్లోనూ కుటుంబ పాలన సాగుతోందన్నారు. కానీ బీజేపీలో మాత్రం కార్యకర్తల నుంచి ఉన్నతస్థాయి వరకు పదవులు దక్కుతాయన్నారు. కేసీఆర్ హయాంలో రూ.7 లక్షల కోట్లు అప్పులు అయితే... కాంగ్రెస్ పాలనలోనూ అదే కొనసాగుతోందని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని ప్రజలు లోక్ సభ ఎన్నికల్లో తీర్పును ఇచ్చారని వెల్లడించారు.

# రేవంత్‌కు ఫ్యాన్స్ బిగ్ సర్‌ప్రైజ్..

## జీవితంలో గుర్తుండిపోయేలా బర్త్‌డే కానుక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బిగ్ సర్ప్రైజ్ ఇవ్వాలని ఫ్యాన్స్ డిసైడ్ అయ్యారు. దీంతో జీవితంలో ఆయనకు గుర్తుండుపోయేలా ఓ కానుకను ఇచ్చారు. సైకత శిల్పాలకు ఫేమస్ అయిన ఒడిశాలోని పూరి బీచ్లో రేవంత్ సైకత శిల్పాన్ని వేయించి.. ఆయనకు బర్త్డే కానుకను అందజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృఎద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నేత. పదేళ్ల పాటు అధికారం కోల్పోయిన కాంగ్రెస్ను తిరిగి గద్దెనెక్కేలా చేశారు రేవంత్. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ దిగువ స్థాయి శ్రేణులను కూడా కలువుకుంటూ పోతూ కాంగ్రెస్ను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేశారు. మొత్తానికి అనుకున్నది సాధించిన రేవంత్.. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృఎద్ధి పదంలో నడిపేందుకు కృఎషి చేస్తున్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు రేవంత్. ఇదిలా ఉండగా.. రేపు (శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే తెలంగాణ సీఎం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బిగ్ సర్ప్రైజ్ ఇవ్వాలని ఫ్యాన్స్ డిసైడ్ అయ్యారు. దీంతో జీవితంలో ఆయనకు గుర్తుండుపోయేలా ఓ కానుకను ఇచ్చారు. సైకత శిల్పాలకు ఫేమస్ అయిన ఒడిశాలోని పూరి బీచ్లో రేవంత్ సైకత శిల్పాన్ని వేయించి.. ఆయనకు బర్త్డే కానుకను అందజేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డికి వచ్చిన ఓ స్పెషల్ కానుక మాత్రం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్.. రేవంత్ రెడ్డి పట్ల వెరైటీగా తన అభిమానాన్ని చాటుకున్నారు. సీఎంకు ఆయన ఇచ్చిన అపురూపమైన బహుమతి ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ సాయి కుమార్.. రేవంత్కు ఇచ్చిన బహుమతి ఏంటో ఇప్పుడు చూద్దాం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఒరిస్సాలోని సముద్రతీరం పూరీ బీచ్లో సైకత శిల్పాన్ని ఆవిష్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్. బీచ్లో ఇసుకతో రేవంత్ రెడ్డి చిత్రాపటాన్ని వేసి దానిపై హ్యాపీ బర్త్డే రేవంత్ అన్న తెలంగాణ సీఎం అంటూ రాశారు. బెస్ట్ విషెస్ ఫ్రమ్ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అంటూ అందులో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఎక్స్లో ఓ వీడియో పోస్టు అయ్యింది. ప్రియతమ ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రజా నేత రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఒరిస్సాలోని సముద్ర తీరంలో పూరీ బీచ్లో సైకత శిల్పం ఆవిష్కరణతో తన అభిమానాన్ని చాటుకున్న ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ అంటూ అందుకు సంబంధించి వీడియోను ఎక్స్లో పలువురు పోస్టు చేశారు. సీఎంపై అభిమానంతో మెట్టు సాయి ఇచ్చిన ఈ కానుక ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

### సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే షెడ్యూల్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజును జరువుకోనున్నారు. ఈ సందర్భంగా రేవు ఉదయం 8 గంటలకు ఆయన తన కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. ఉదయం 8:45 గంటలకు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు వైటిడిఏ అధికారులతో ఆలయ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం మూసి వునరుజ్జీవ ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు వలిగొండ మండలం సంగెం నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర చేపడుతారు. మూసీ పరివాహక ప్రాంతంలో 6కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే భీమలింగం, ధర్మారెడ్డి కాల్వలను సందర్శించనున్నారు. అనంతరం మూసీ పరివాహక ప్రాంత రైతులతో సమావేశం కానున్నారు. రైతుల యోగా క్షేమాలు అడిగి తెలుసుకోనున్నారు. రైతులతో సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఎంపీ చామల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.



# రాష్ట్రంలో డిఎస్పీల బదిలీలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో పలువురు డీఎస్పీ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు డీజీపీ ఇవాళ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం వెయిటింగ్లో ఉన్న అధికారి ఎస్ఆర్ దామోదర్ రెడ్డిని అంబర్పేట్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ప్రస్తుతం జగిత్యాల డీఎస్పీ, డీసీఆర్బీగా ఉన్న జీ మహేశ్ బాబుని కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా బదిలీ చేశారు. ఇక కరీంనగర్ డీఎస్పీ, పీటీసీగా ఉన్న బీ.రామానుజంను కాగజ్నగర్ ఎస్డీపీవోగా ట్రాన్స్ఫర్ చేశారు. కాగజ్నగర్ ఎస్డీపీవోగా ఉన్న ఏ.కరుణాకర్ను అసిఫాబాద్ ఎస్డీపీవోగా బదిలీ చేశారు. అసిఫాబాద్ ఎస్డీపీవోగా ఉన్న పీ.సదయ్యను బదిలీపై హైదరాబాద్లోని చీఫ్ ఆఫీస్లో రిపోర్ట్ చేయాలని డీజీపీ కోరారు. ప్రస్తుతం వనపర్తి డీఎస్పీ, డీసీఆర్బీగా ఉన్న కే.క్రిష్ణ కిశోర్ను తొర్రూర్ (మహబుబాబాద్) ఎస్డీపీవోగా బదిలీ చేశారు. ఇక తొర్రూర్ ఎస్డీపీవోగా ఉన్న వీ సురేశ్ను హైదరాబాద్లోని చీఫ్ ఆఫీస్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.నిర్మల్ డీఎస్పీ, డీసీఆర్బీగా ఉన్న పీ.రవీందర్ రెడ్డిని ఖమ్మం ఏసీపీ, సీసీఆర్బీగా బదిలీ చేశారు. ఖమ్మం ఏసీపీ, సీసీఆర్బీగా ఉన్న డీ.ప్రసన్న కుమార్ను మెదక్ ఎస్డీపీవోగా ట్రాన్స్ఫర్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు డీజీపీ ఉత్వర్వులు జారీ చేశారు. కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో తక్షణమే రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డికి ఈడీ నోటీసులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు పీజీ సీట్లు అక్రమంగా విక్రయించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఈడీకి ఫిర్యాదులందాయి. దాంతో గతేడాది జూన్లో ఈడీ రంగంలోకి దిగి మాజీ మంత్రి మల్లారెడ్డితోపాటు ఇతర ప్రదేశాల్లో సోదాలు చేపట్టింది. ఈ క్రమంలో పలు హార్డ్ డిస్కు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకుంది. పీజీ మెడికల్ కాలేజీ సీట్లు అక్రమంగా విక్రయించారనే అభియోగాలపై మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డికి ఈడీ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. దీనిపై ఈ రోజు జరిగే విచారణకు హాజరు కావాలని ఆయనకు జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. దీంతో ఈడీ ఎదుట విచారణకు మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీకి ఆయన వివరణ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో పలు మెడికల్ కాలేజీల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు విక్రయించారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో ఈడీకి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. అందులోభాగంగా గతేడాది జూన్లో మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి నివాసం, మెడికల్ కాలేజీతోపాటు కార్యాలయాలపై ఈడీ సోదాలు నిర్వహించింది. అలాగే 12 మెడికల్ కాలేజీల్లో సైతం సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా కీలక డాక్యుమెంట్లు, పెన్డ్రైవ్లు, హార్డ్డిస్క్లను సైతం ఈడీ స్వాధీనం చేసుకుంది. రాష్ట్రంలోని 10 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని 45 సీట్లను బ్లాక్ చేసి విక్రయించినట్లు.. ఈడీ తన సోదాల్లో గుర్తించింది. దాంతో దీనిపై వివరణ ఇవ్వాలంటూ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డితోపాటు వివిధ ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

## దేశంలోనే ఎత్తయిన స్వర్ణగోపురం శ్రీ లక్ష్మీనరసింహ స్వామిదే

# తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం

- శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని దేశంలోనే అత్యంత పరమ పావన క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
- మొత్తం 10 వేల చదరపు అడుగుల చదరపు అడుగుల బంగారు తాపడం పనులు పూర్తి
- 15 నవంబర్, 2024 నుండి విమాన గోపురానికి బంగారు తాపడం అమర్చే పనులు ప్రారంభమవుతాయి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:దేశంలోనే మొట్టమొదటి ఎత్తన స్వర్ణగోపురం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామిదే కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. తెలంగాణలోని దేవాలయాలను పరమ పావన క్షేత్రాలుగా, ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. రేవు సీఎం రేవంత్ రెడ్డి నేతృఎత్వంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి, యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన పనుల పై సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్) కెవిఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత్ కొండిబా, వైటిడిఏ వైస్ చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, ఆర్జెసి రామకృష్ణారావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. యాదగిరి గుట్ట దేవాలయ సమగ్రాభివృఎద్ధికి యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ (వైటిడిఏ), దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు, దేవాదాయ శాఖ ఈవో మంత్రి సురేఖ గారికి కూలంకషంగా వివరించారు. వైటిడిఏ ఆధ్వర్యంలో దేవాలయం, పరిసర ప్రాంతాల అభివృఎద్ధికి మొత్తం 1241.36 ఎకరాల భూమి సేకరించినట్లుగా వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు మంత్రి సురేఖ గారికి తెలిపారు. యాదగిరి గుట్ట దేవాలయ భవిష్యత్ అవసరాల నిమిత్తం సేకరించాలనుకున్న 101.10 ఎకరాల భూమికి సంబంధించిన ఫైలు ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనుమతుల నిమిత్తం వారి కార్యాలయంలో వున్న విషయాన్ని వైస్ ఛైర్మన్ తెలుపగా, మరోసారి సమీక్షించిన తర్వాత భూమిని సేకరించేది లేనిది తెలియజేస్తామని మంత్రి సురేఖ వైస్ ఛైర్మన్ కు స్పష్టం చేశారు. అదే విధంగా గాలి గోపురం విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి పరిహారంలో భాగంగా అందించనున్న ప్రయోజనాల వివరాల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. వీరిలో 162 మందికి అందించనున్న షెల్టర్ల వివరాలను మంత్రి సురేఖ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసి వాటిని లబ్ధిదారులకు అందించాలని నిర్దేశించారు. వైటిడిఏ కు కేటాయించిన మొత్తం బడ్జెట్, అందుబాటులో వున్న నిధులు, ఇప్పటికే నిర్ధారించి, పెండింగ్ లో వున్న పనులకు కావాల్సిన నిధులు తదితర వివరాలను వైటిడిఏ విసి కిషన్ రావు మంత్రి సురేఖ గారికి వివరించారు. ఈ సందర్భంగా రేవు సీఎం సమీక్ష నేపథ్యంలో కచ్చితమైన వివరాలతో రావాలని మంత్రి సురేఖ వైటిడిఏ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ దాతల విరాళాలతో చేపట్టిన వివరాలను యాదగిరి గుట్ట దేవాలయ ఈవో మంత్రి సురేఖ గారికి కూలంకషంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దాతల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో మార్గదర్శకాలను పాటించాలని మంత్రి సురేఖ ఈవోకు సూచించారు. దేవాలయ ఆదాయ, వ్యయాలు, ఆదాయ వనరులు తదితర అంశాల పై మంత్రి సురేఖ ఈవోను ఆరా తీశారు. పనులు పూర్తయిన తర్వాత విమాన గోపురానికి సీఎం రేవంత్ రెడ్డిగారు మహా కుంభాభిషేకం జరిపిన తర్వాత బ్రహ్మోత్సవాలను నిర్వస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## నమ్మించి మోసం చేశారు..

# తులం బంగారం ఇవ్వాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వంద రోజుల్లో హామీలు అమలు చేస్తానని చెప్పిన సీఎం రేవంతడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఇస్తానన్న లక్ష రూపాయలతో పాటు తులం బంగారం వెంటనే ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సరూర్నగర్ మండలం పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు బుధవారం మండల కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ రాధాధీరజడ్డితో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. అనంతరం సరూర్నగర్ కళాశాల నూతన భవనాన్ని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, నాయబ్ తహసీల్దార్ జంగయ్య, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్శర్మ, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, లోకసాని కొండల్రెడ్డి, న్యాలకొండ శ్రీనివ్వారెడ్డి, రాంనర్సింహగౌడ్, సాజిద్, పెంబర్తి శ్రీనివాసరావు, కంచర్ల శేఖర్, రుషి పాల్గొన్నారు.

# 20 రోజులుగా రైతన్నల బాధలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తడిగుడ్డతో గొంతు కోయడం అంటే ఏంటో అనుకున్నాం.. కొనుగోళ్లు లేక తడుస్తున్న ఈ ధాన్యం చూస్తుంటే తెలుస్తుంది.. కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం అంటే ఏంటో అనుకున్నాం.. కల్లాల వద్ద 20 రోజులుగా రైతన్నలు పడుతున్న బాధలు చూస్తే తెలుస్తోందని, ఈ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తడిగుడ్డతో గొంతు కోయడం అంటే ఏంటో అనుకున్నాం.. కొనుగోళ్లు లేక తడుస్తున్న ఈ ధాన్యం చూస్తుంటే తెలుస్తుంది.. కళ్లు కాయలు కాసేలా ఎదురుచూడడం అంటే ఏంటో అనుకున్నాం.. కల్లాల వద్ద 20 రోజులుగా రైతన్నలు పడుతున్న బాధలు చూస్తే తెలుస్తుంది. మీసాలెందుకు రాలేదురా అంటే మేనత్త సాలు అని, గడ్డం ఎందుకు వచ్చిందిరా అంటే మేనమామ పోలిక అంటే ఏంటో అనుకున్నాం.. రుణమాఫీ, రైతుభరోసా, ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి కింద రూ.లక్ష 116, తులం బంగారం అడిగితే కాంగ్రెస్ నేతలు చెబుతున్న సాకులు చూస్తుంటే అర్థం అవుతుంది.. అందితే జుట్టు అందకపోతే కాళ్ళు ఏమో అనుకున్నాం ఓట్ల కోసం నాడు నిరుద్యోగుల కాళ్లు పట్టుకుని, నేడు వారి మీద నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జ్ చేస్తుంటే అర్థం అవుతుంది. సుఖం వస్తే మొకం కడగడానికి తీరిక లేదంటే ఏమో అనుకున్నాం. పది నెలల పాలనలో సీఎం, మంత్రుల 25కు పైగా ఢిల్లీ, 26కు పైగా విదేశీ పర్యటనలు చూస్తే అర్థం అవుతుంది. తేలుకు పెత్తనం ఇస్తే తెల్లవార్లు కుట్టిందంటే ఏమో అనుకున్నాం.. హైడ్రా, మూసీ సుందరీకరణ పేరుతో పేదలపై ప్రభుత్వ ప్రతాపం చూస్తుంటే అర్థం అవుతుంది.. ఏరు దాటే వరకు ఓడ మల్లన్న ఏరు దాటిన తరువాత బోడ మల్లన్న అంటే ఏమో అనుకున్నాం.. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తే అర్థం అవుతుంది అంటూ కేటీఆర్ విమర్శలు చేశారు. సీఎం రేవంతడ్డి, మేఘా అధినేత కృష్ణారెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆంధ్రా కంపెనీ, ఈస్ట్ ఇండియా అరాచక కంపెనీ అని గతంలో విమర్శించిన రేవంతడ్డి. ఇప్పుడు అదే మేఘా కంపెనీకి పలు కాంట్రాక్టులు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. దొంగలు, దొంగలు కలసి ఊళ్లు పంచుకున్నట్లు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నింటినీ పొంగులేటికి చెందిన సంస్థ, మేఘా సంస్థకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు, ఇంజనీర్లు రేవంతడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ ఉద్యోగం ఊడిపోతుందని, ఆ తర్వాత అధికారుల ఉద్యోగాలూ ఊడుతాయని వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు కోసం రేవంత్ ఆగమాగం అవుతున్నారని, ఇప్పటికిప్పుడు కాంట్రాక్టులు అప్పజెప్పి.. అక్రమంగా డబ్బులు రాబట్టాలని చూస్తున్నారన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకానికి వెచ్చించనున్న రూ.4,350కోట్లలో రేవంత్ వాటా ఎంత? ఢిల్లీ వాటా ఎంత? అని నిలదీశారు. అమృఎత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్ర సంస్థలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని, వాటి బాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని అన్నారు. వాళ్లు, వీళ్లు జైలుకుపోతారని చెప్పడానికి పొంగులేటి శ్రీనివ్వారెడ్డి ఎవరు? ఆయనేమైనా హోంమంత్రా..? పోలీస్ ఉన్నతాధికారా..? బాంబులు పేల్చడం కాదు.. ముందు ఆయనే జైలుకు పోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

# బీసీల ఆకాంక్షలు కాపాడాలని డెడికేటెడ్ కమిషన్‌కు వినతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీల ఆకాంక్షలు కాపాడాలని, జనాభా ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కృఎషి చేయాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు, ఈ రోజు హైదరాబాద్ దామోదరం సంజీవయ్య భవన్ లో కమిషన్ కోసం భాధ్యతలు చేపట్టిన బి. వేంకటేశ్వర రావు, సెక్రటరీ బడుగు సైదులు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు, వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు లేక అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, స్థానిక సంస్థల్లో బీసీలకు వాటా పెంచుతామని నేటి రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో గా స్థానిక సంస్థల్లో బీసీలకు 42% వాటా పెంచుతామని హామీ ఇచ్చారని, గ్రామాలలో నూటికి 80% మంది బీసీలు ఉన్నరని కానీ 2% కూడా లేని వారు గ్రామాలలో పెత్తనం చెలాయిస్తూ వారిని బానిసత్వాన్ని మార్చుతున్నారని బీసీలను అన్ని రంగాలలో అనగతొక్కుతున్నారని మా గ్రామంలో మా పాలన సాధించేందుకు వాటా జనాభా ప్రాతిపదికన పెంచాలని అన్నారు, కోర్టు సిలింగ్ ల పేరిట ఉన్న ఆంక్షలను నెగ్గి బీసీలకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ అజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగిని అరవింద్, నాయకులు చక్రి, సంతోష్ తదితరులు ఉన్నారు.

# గంట సేపు మూసీలో నిలబడాలి..

## కేసీఆర్, కేటీఆర్‌కు కాంగ్రెస్ సవాల్..




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవు మూసీ వునరుజ్జీవ పాదయాత్ర చేయనున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవు మూసీ వునరుజ్జీవ పాదయాత్ర చేయనున్నారు. వలిగొండ టూ బీబీనగర్ 6కిలో మీటర్ల మేర మూసీ వెంట ఉన్న ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు స్వయంగా పాదయాత్ర చేయనున్నారు. మూసీ వునరుజ్జీవం ప్రాజెక్ట్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్లనుంది. ఈ నేపథ్యంలో భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు.

ఈ క్రమంలోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామని సీఎం కాకముందే చెప్పిన కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కాలయాపన చేశారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. లక్షల కోట్ల అప్పులు చేసి కూలిపోయే ప్రాజెక్టులు కట్టారని నిప్పులు చెరిగారు. డిపిఆర్ కూడా మొదలు కాని ప్రాజెక్టులో కమీషన్ల కోసమని జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నాడు ఎన్ జి టి మొట్టికాయలు వేస్తేనే నాలుగు ఎస్టీపీలు పెట్టారన్నారు. గంట సేపు మూసీలో నిలబడి కేసీఆర్, కేటీఆర్ ఒక గ్లాసు నీళ్లు తాగాలని సవాల్ విసిరారు.

రేవు జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి మూసీ వునరుజ్జీవ పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని తెలిపారు.

ప్రతిపక్షాలకు వాస్తవాలు తెలిపేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీకి వస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసి లక్షల కోట్ల అప్పులు చేసిందని మండిపడ్డారు. మూసి ప్రక్షాళన చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారని అన్నారు.

ప్రతిపక్షాలు.. పది నెలల కాంగ్రెస్ పాలనను రెచ్చగొట్టేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భూదాన్ భూమి అన్యాక్రాంతంపై ఈడి దూకుడు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భూదాన్ భూమి అన్యాక్రాంతం వ్యవహారంలో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్, తహశీల్దార్ జ్యోతిని విచారించిన ఈడీ.. తాజాగా ఆర్డీవో వెంకటాచారిని విచారిస్తోంది. ఈ భూమి విషయంలో అధికారులు కోట్లు పొందారని ఈడీ అనుమానిస్తోంది. రంగారెడ్డి జిల్లా నాగరంలోని 42 ఎకరాల భూదాన్ భూమి అన్యాక్రాంతంపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ కొనసాగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి ఆర్డీవో వెంకటాచారిని ఈడీ విచారిస్తోంది. ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్, తహశీల్దార్ జ్యోతి విచారణ ఆధారంగా ఆర్డీవోను ఈడీ ప్రశ్నిస్తోంది. భూదాన్ బోర్డుకు చెందిన భుమిని ఖాదురున్నీసా అనే మహిళకు అధికారులు రిజిస్ట్రేషన్ చేసిన విషయం తెలిసిందే. కోట్ల రూపాయల విలువైన భూమిని ఆర్డీవో, తహశీల్దార్ కలిసి ఆగమేఘాల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈడీ గుర్తించింది. దీని వలన అధికారులు కోట్లు రూపాయలు పొందినట్లు ఈడీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆర్థిక లావాదేవీలపైన ఆర్డీవో వెంకటాచారిని ఈడీ ప్రశ్నిస్తోంది. కాగా విజిలెన్స్ విచారణలో భూదాన్ భూముల భాగోతం వెలుగులోకి వచ్చింది. ఇదే వ్యవహారంలో అప్పటి ఎమ్మార్వో జ్యోతిపై కేసు నమోదు అయింది. జ్యోతిపై కేసు నమోదు అయిన తరువాత విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. విజిలెన్స్ విచారణ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరిపింది. దాదావు 50 ఎకరాల భూదాన్ భూముల అన్యాక్రాంతం అయినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా అమోయ్ కుమార్ ఉండడంతో ఆయనను ఈడీ విచారించింది. అయితే రంగారెడ్డి జిల్లా నాగరంలోని సర్వే నెంబర్ 181, 182 లోని 102.2 ఎకరాలపై కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఇందులో 50 ఎకరాల భూమి భూదాన్ బోర్డుకు చెందినదని బోర్డ్ వాదిస్తోంది. అయితే ఈ భూమి జబ్బార్దస్త ఖాన్ అనే వ్యక్తి పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది. తరువాత కాలంలో జబ్బర్దస్తు ఖాన్ కొడుకు హజీ ఖాన్ ఈ 50 ఎకరాలు ల్యాండ్ను భూదాన్ బోర్డుకు దానం చేశారు. అయితే 2021లో హాజీఖాన్ వారుసరాలినంటూ 40 ఎకరాలు తనదేనని ఖాదురున్నీసా అనే మహిళ దరఖాస్తు చేసింది. దీంతో ఆఘమేఘాల మీద ఆమె పేరు మీద భూమి రిజిస్ట్రేషన్ జరిగిపోయింది. క్షేత్ర స్థాయిలో ఆర్డీవో, తహశీల్దార్, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ ఆమెకి అనుకూలంగా పని చేసినట్లు విచారణలో బయటపడింది. ప్రస్తుతం ఈడీ విచారణలో మరికొందరి పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# తీన్మార్ మల్లన్నపై అధిష్టానానికి ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై త్వరలో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని నిఖిల్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు అంతా తెలుసునంటూ సొల్లు వాగుడు వాగుతున్నాడని తీన్మార్ మల్లన్నపై మండిపడ్డారు. తనకు నేరుగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సన్నిహిత సంబంధాలున్నాయంటూ ప్రచారం సైతం చేసుకుంటున్నాడన్నారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఆయన కేబినెట్లోని మంత్రులపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శలు గుప్పించడంపై పార్టీలోని పలువురు నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ క్రమంలో పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తీన్మార్ మల్లన్నను తన్నీ తరమడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా సిద్దంగా ఉన్నారని భువనగిరి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిఖిల్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్లో నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న వ్యవహార శైలిపై త్వరలో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఢిల్లీలో ఏం జరుగుతుందో తనకు అంతా తెలుసునంటూ సొల్లు వాగుడు వాగుతున్నాడని తీన్మార్ మల్లన్నపై మండిపడ్డారు. తనకు నేరుగా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సన్నిహిత సంబంధాలున్నాయంటూ ప్రచారం సైతం చేసుకుంటున్నాడన్నారు. తద్వారా రాహుల్ గాంధీ మన్ననలు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడని చెప్పారు.



# పగడ్బందీగా కుల గణన : సిఎస్ శాంతి కుమారి


తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు చిత్త శుద్ధితో కృాషిచేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై నేడు ప్రత్యేకాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ సర్వే కు సంబంధించి ఇంటింటి వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేసే ప్రక్రియ రేపటితో పూర్తవుతుందని, ఈ నెల 9 నుండి అసలు సర్వే మొదలవుతుందని అన్నారు. ఉమ్మడి జిల్లాలకు నియమితులైన ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడంతో పాటు, జిల్లా కలెక్టర్లు, సర్వే నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించేల చర్యలు చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టిన ఈ ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఈ సర్వేలో ప్రతీ ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతీ రోజూ ప్రజలను చైతన్య పర్చేలా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఏ ఇంటినికూడా వదలకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

# దళిత ఎమ్మెల్యేలతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం

● ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూటమి పార్టీల దళిత ఎమ్మెల్యేలతో చర్చ ● వర్గీకరణ అమలు ద్వారా దళిత ఉపకులాలందరికీ సమాన అవకాశాలు

● జానాభా దామాషా పద్ధతిలో జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు ● విద్య, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర దళితాభివృద్ధి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి:- దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమావేశమయ్యారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై కూటమి పార్టీల దళిత ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి చర్చించారు. వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుతో పాటు...ఎన్నికల హామీ కూడా ఉన్నందున కార్యాచరణపై ఎమ్మెల్యేలతో సిఎం చర్చించారు. జనాభా దామాషా పద్దతిలో జిల్లా ఒక యూనిట్ గా వర్గీకరణ అమలు చేస్తామన్నారు. సమైఖ్య ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు వర్గీకరణ అమలు చేశామని...తరువాత న్యాయ సమస్య కారణంగా ఆ కార్యక్రమం నిలిచిపోయిందని సిఎం గుర్తు చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేయడానికి సిద్ధమయ్యాయని...ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా ఒక యూనిట్ గా వర్గీకరణ అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు సిఎం తెలిపారు. తెలుగుదేశం దళితులకు మొదటి నుంచీ అండగా ఉందని సిఎం అన్నారు. జస్టిస్ వున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని సిఎం గుర్తు చేశారు. 2014 తరువాత జీవో నెంబర్ 25 ద్వారా దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చుపెట్టామని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వర్గీకరణపై స్పష్టత వచ్చింది కాబట్టి దీనికి అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సిఎం తెలిపారు. వర్గీకరణ అమలుపై కమిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనితో పాటు దళిత వర్గాన్ని పైకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాల్సి ఉందని సిఎం అన్నారు. విద్యా, ఉద్యోగ, నైపుణ్యాభివృాద్ధితో పాటు వ్యాపార అవకాశాలు కల్పించడం ద్వారా దళిత జాతి సమగ్రాభివృాద్ధి సాధ్యమవుతుందని సిఎం అన్నారు. 2014లో బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ తో పాటు అనేక కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. చంద్రన్న బాట పేరుతో ప్రతి దళితవాడలో నాడు సిమెంట్ రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తుచేశారు. గత 5 ఏళ్లలో దళిత వాడల్లో ఒక్క రోడ్డు కూడా వెయ్యలేదని...ఒక్క టాయిలెట్ కట్టలేదని ఎమ్మెల్యేలు అభిప్రాయ పడ్డారు. దళిత కుటుంబాల్లో పెద్ద ఎత్తున మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రస్తావించారు.



గత 5 ఏళ్లలో దళిత జాతి తీవ్ర అణచివేతకు, వివక్షకు గురయ్యిందని...గత ప్రభుత్వ దళిత వ్యతిరేక విధానాలతో తమ వర్గ ప్రజల జీవన ప్రమాణాలు తీవ్రంగా పడిపోయాయని ఎమ్మెల్యేలు సిఎంకు వివరించారు.

అవన్నీ దళిత జాతి ప్రజలు గుర్తు పెట్టుకున్నారని....అందుకే 2019లో జరిగిన తప్పును సరిదిద్దుకుని రెండు తప్ప అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో దళితులు కౌలు రైతులుగా సాగు చేస్తున్నారని..వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని ఎమ్మెల్యేలు కోరారు. వచ్చే 5 ఏళ్లలో దళిత వర్గాన్ని నిలబెట్టేందుకు ఏం చేయాలి...వారి సమగ్ర అభివృాద్ధికి ఎటువంటి విధానాలు అమలు చేయాలనే విషయంపై ప్రత్యేక ఆలోచనలు చేస్తున్నామని సిఎం అన్నారు.

మీరంతా స్వశక్తితో ఎదిగి ఇక్కడి వరకు వచ్చారు....నేడు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా ఉన్నారు...మీకు వచ్చిన అవకాశాల ద్వారా దళిత ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృాషి చేయాలని సిఎం అన్నారు.

మొన్నటి ఎన్నికల్లో 29 ఎస్సీ సీట్లకు గాను 27 నియోజకవర్గాల్లో ప్రజలు గెలిపించారని...వారి నమ్మకాన్ని నిజం చేస్తామని సిఎం అన్నారు. మళ్లీ మీ అందరినీ 2029లో ఎమ్మెల్యేలుగా గెలిపించుకుంటానని సిఎం అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉంటారా...కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉంటారా అనే విషయం మీ చేతిల్లో కూడా ఉంటుందంటూ సిఎం నవ్వుతూ వ్యాఖ్యానించారు. గెలిపించిన ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యేలకు సిఎం సూచించారు.

## నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు
# మెరుగైన వైద్య సహాయం

### వైద్యాధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాగులూరు ఆటో ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని రాష్ట్ర గృాహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ప్రమాద విషయాల లోకి వెళితే నూజివీడు మండలం అన్నవరం నుండి రెడ్డిగూడెం సమీపంలోని నాగులూరు లో వ్యవ సాయ పనులకు 9 మంది కూలీలతో గురువారం ఆటో బయలుదేరింది. సిద్ధార్థ నగర్ గ్రామం రాగానే టైరు పంచరై ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో నాగ మల్లేశ్వరి (50) రమణమ్మ (50), రజిని (43), రాజ్యలక్ష్మి (38), శ్రీదేవి (35), వెంకటరత్నమ్మ (60) లు గాయాల పాలయ్యారు. నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందించారు. వీరిలో నాగమల్లేశ్వరి, వెంకటరత్నం లను మెరుగైన చికిత్స కోసం విజయవాడకు రిఫర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న వెంటనే మంత్రి కొలుసు.పార్థ సారధి స్పందించి, భాదితులకు ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నూజివీడులో బాధితులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, తనకు తెలియజేయాలని నూజివీడులో తన క్యాంపు కార్యాలయంలోని సిబ్బందిని మంత్రి ఆదేశించారు. విజయవాడ ఆసుపత్రికి పంపించిన భాదితుల ఆరోగ్య పరిస్థితి పై విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఫోన్ చేసి వాకబు చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉండాలని మంత్రి పార్థ సారధి ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు.

# అసెంబ్లీ కార్యదర్శికి ఆ అర్హత లేదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై తెలంగాణ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. 'అనర్హత అంశంపై అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్పై సింగిల్ జడ్జి సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్పై తెలంగాణ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం మరోసారి విచారణ జరిపింది. 'అనర్హత అంశంపై అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన పిటిషన్పై తొలుత కడియం శ్రీహరి తరఫున న్యాయవాది మయూరెడ్డి వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున న్యాయవాది గండ్ర మోహన్రావు వాదించారు. అయితే, అసలు ఈ అప్పీల్లు దాఖలు చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని తెలుస్తుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లను స్పీకర్ ముందు ఉంచాలని సింగిల్ జడ్జి చెప్పారు. ఆ తర్వాత స్పీకర్ సూచన మేరకు షెడ్యూల్ను రిజిస్ట్రీ ముందు ఉంచమన్నారు. కాబట్టి కోర్టు ఉత్తర్వులు పాటించాల్సిందేనని తేల్చి చెప్పారు. స్పీకర్ ముందు ఉంచను అని చెప్పే అధికారం కార్యదర్శికి లేదని.. అతను ప్రభుత్వం నుంచి వేతనం పొందుతున్నారు.. అధికారాలను ఎంజాయ్ చేస్తా.. విధులను మాత్రం నిర్వహించను అంటే సరికాదని హెచ్చరించారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్లు మెయింటనబుల్ కాదని... కొట్టివేయాలని గండ్ర వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా ఎంపీగా పోటీ చేశారని అన్నారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. కాగా, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరారని.. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ కూకట్పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజూరాబాద్శాసన సభ్యులు పాడి కౌశిక్రెడ్డిలు కొద్ది రోజుల క్రితం వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేవారు. స్పీకర్ కార్యాలయంలో పిటిషన్ ఇచ్చినా స్పీకర్ చర్యలు తీసుకోలేదని కోర్టుకు పిటిషనర్లు తెలిపారు.

# మహిళలపై 25 శాతం నేరాలు తగ్గాయి

● చివరకు తల్లిని, చెల్లిని సైతం జగన్ రెడ్డి వదలలేదు ● ప్రతిపక్ష పార్టీల నేతలను నరికి చంపించాడు

● వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి అనగాని

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనతోపాటు రాష్ట్రంలోని పలు అంశాలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గురువారం తాడేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దీనిపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పందించారు.కళ్లుండి చూడలేని కబోధిలా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలపై 25 శాతం మేర నేరాలు తగ్గాయని గురువారం అమరావతిలో ఆయన వివరించారు. మరి ఈ విషయం కనిపించడం లేదా? అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు.

ఇది వాస్తవం కాదా..

మీ పాలనలో ప్రతి 8 గంటలకు ఒక రేప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక దాడులు జరిగేవని గుర్తు చేశారు. ఇది వాస్తవం కాదా జగన్? అంటూ మంత్రి అనగాని బల్లగుద్ది ప్రశ్నించారు. వ్యక్తిత్వ హననం చేయడంలో నిన్ను మించిన వాడు ప్రపంచంలోనే లేడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. చివరకు తల్లిని, చెల్లిని సైతం ఈ జగన్ రెడ్డి వదల లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అసభ్య పోస్టింగులు, సమాజాన్ని విధ్వంసం చేసే పోస్టులు పెట్టిన వారిని చట్టబద్దంగా అరెస్ట్ చేయడం చీకటి రోజులైతే... నీ పాలనలో పెట్టిన వేల కొద్ది అక్రమ కేసులను ఏమనాలి? జగన్ రెడ్డి అంటూ మంత్రి అనగాని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నేతలను నరికి చంపించిన నీవు శాంతిభద్రతలు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అభివర్ణించారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..

గత ప్రభుత్వ హయాంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ సీనియర్ నేత వంగలపూడి అనితతోపాటు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌పై సోషల్ మీడియా వేదికగా వైసీపీలోని సోషల్ మీడియా విభాగంలోని పలువురు తీవ్ర అభ్యంతరకర పోస్టులు చేశారు. అలాగే వైఎస్ జగన్ కన్నతల్లి వైఎస్ విజయమ్మ, సోదరిలు వైఎస్ షర్మిల, వైఎస్ సునీతపై ఇదే తరహాలో పోస్టులు సైతం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై గతంలో రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి.

వర్రా రవీందర్ రెడ్డి అదువులోకి తీసుకుని.. అంతలోనే వదిలేసిన పోలీసులు...

ఈ వ్యవహారంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి పీఏ వర్రా రవీందర్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. దీంతో మంగళవారం అతడిని



కడపలోని చిన్న చౌక్ పోలీసులు అదువులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి వెంటనే ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోన్నారు. దీంతో వర్రా రవీందర్ రెడ్డిని విడిచి పెట్టారు. అయితే అప్పటికే అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రొద్దుటూరు పోలీసలు చిన్న చౌక్ పీఎస్‌కు చేరుకున్నారు.

వెంటనే స్పందించిన ప్రభుత్వం..

కానీ అప్పటికే రవీందర్ రెడ్డిని విడుదల చేయడంతో.. వారు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృాష్టికి తీసుకు వెళ్లారు. దాంతో ఈ విషయంపై ప్రభుత్వం సీరియస్ అయింది. అందులోభాగంగా కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతోపాటు చిన్న చౌక్ పీఎస్ సీఐపై బదిలీ వేటు వేశారు.

# సీఎం రేవంత్ ఒకే ఒక్కడు

## పుస్తకం ఆవిష్కరించిన పీసీసీ చీఫ్..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి పై రాసిన ఒకే ఒక్కడు వుస్తకాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విలక్షణమైన నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న వయసులో రాజకీయాల్లో డైనమిక్ లీడర్ గా ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధాలతో పాలన చేస్తున్న కేసీఆర్ పైన పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవు రేవంత్ రెడ్డి వుట్టిన రోజు సందర్భంగా ఒకే ఒక్కడు వుస్తక ఆవిష్కరణ చేసుకున్నామని తెలిపారు. ఒకే ఒక్కడు వుస్తకాన్ని రచించిన వేణుగోపాల్ రెడ్డి, విజయార్కేకు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి నుంచి ముందుగా రేవంత్ రెడ్డికి వుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని .. ఎక్కువ కాలం రాజకీయాల్లో ఉండాలని మనస్పుర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఇదిలా ఉండగా.. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

# ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

● కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటా ● స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలవాలి

● వట్ పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:నా ప్రజల కు ఏ ఆపద వచ్చిన నేను ముందుంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం వట్పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం అభినందన సభకు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, ప్రజల కు తాను అండగా ఉండాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి గెలువు కోసం సాయి శక్తుల కృషి చేయునట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. కార్యకర్తలను ప్రజల ను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజా కుటుంబాలకు లో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే తనకు కానీ, సంగారెడ్డి లోని తన కార్యాలయంలో కానీ సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. వట్పల్లి అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్ తో ముందుకెళ్తున్నట్లు మంత్రి తెలిపారు. తాను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అదునాతన వసతులతో వట్పల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వట్పల్లి మార్కెట్ యార్డ్ ఏర్పాటుతో ఈ ప్రాంతం ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా మారిందన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యే గెలిచిన సమయంలో ఈ ప్రాంతంలో రాత్రి సమయంలో వెళ్లడానికి ప్రజలు భయపడేవారని అలాంటిది ప్రస్తుతం మట్పల్లి ఒక పెద్ద పట్టణంగా మారింది అన్నారు. అల్లాదుర్గం మెటల్ కుంట, జోగిపేట – వట్పల్లి , సంగుపేట– వుల్కల్ , అందోల్ నియోజకవర్గంలోని,రోడ్ల మరమత్తు పనులు రూ. 152 కోట్లతో త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవనం, మండల కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. వట్పల్లి ప్రాంతం విద్యాపరంగా



అభివృాద్ధి చెందడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నట్లు తెలిపారు. వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ శేష రెడ్డి, వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వర్ ను పాలకవర్గ సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్ల అంజయ్య, జూపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఆర్ డి ఓ పాండు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లికార్జున పాటిల్, సీనియర్ నాయకులు మరెల్లి సంగమేశ్వర్, మార్కెటింగ్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే పేరుతో కేసీఆర్ మోసం చేస్తే
# కులగణన పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది

● బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

● కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీత

● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపాటు

● ఏలేటి మహేశ్వర్ రెడ్డి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఆనాడు కేసీఆర్ మోసం చేస్తే... ఇప్పుడు కులగణన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నాలు చేస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని, కానీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కులగణన చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలను నెరవేర్చారా? అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ నెరవేర్చకుండా కులగణన అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్లో పెట్టకపోవడం వెనుక లోగుట్టు ఏమిటో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోర్టుల పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి కేబినెట్లో ఎంతమంది బీసీలు ఉన్నారని నిలదీశారు. రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కులగణన చేపడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి కులగణనపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎక్కడకు రమ్మన్నా తాము సిద్ధమే అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ,ఎస్సి , ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ,అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఘనంగా జన్మదిన వేడుకలు జరపాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దశాబ్ద కాలం తరువాత విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా సంక్షేమ హాస్టల్ లలో ,1100 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించిన సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పండగ వాతావరణం లాగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలువునిచ్చారు. రాష్ట్రం లో 2 లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు ,సన్న వడ్లకు 500 బోనస్ తో వడ్ల కొనుగోలు చేస్తూ దేశంలోనే వ్యవసాయానికి తెలంగాణ దిక్సూచి గా నిలిపినందున అన్ని వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాల్లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరువుతూ దేవాలయాల్లో ప్రజా పాలన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆశీర్వదించాలని పూజలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# దేశ అభివృద్ధిలో మోడీ విప్లవాత్మక నిర్ణయాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పై బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బై వన్, గేట్ వన్ రాజకీయాలు బీజేపీ పాలనలో ఉండవని అన్నారు. దేశ సంపద ముస్లింలకు మాత్రమే పంచి పెట్టాలనే మూల సిద్ధాంతం కాంగ్రెస్ది అని ఆరోపించారు. దేశ సంపదకు ప్రతి పౌరుడు అర్హుడు అనే విధానాలు బీజేపీది.. ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా బీజేపీ రాజకీయాలు చేయదని తెలిపారు. దేశ భక్తి, అట్టడుగు వర్గాల అభివృాద్ధి లక్ష్యంగా బీజేపీ అడుగులు వేస్తుంది.. 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో కొనసాగుతుందని లక్ష్మణ్ అన్నారు. దేశం బీజేపీ పాలన వైపుకు చూస్తోంది.. బీజేపీపై ప్రగాఢమైన విశ్వాసంతో దేశ ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం అడ్డదారులు తొక్కే పార్టీ బీజేపీ కాదు.. విలువలతో కూడుకున్న రాజకీయాలు చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. జనవరి చివరి లోపల రాష్ట్ర జాతీయ అధ్యక్షులు ఎంపిక ప్రక్రియ పూర్తి అవుతుందని లక్ష్మణ్ తెలిపారు.

కాంగ్రెస్ ఎంత విషపూరితమైన ప్రచారం చేసినా.. దేశ ప్రజలు మోడీని మూడోసారి గెలుపించుకున్నారని లక్ష్మణ్ అన్నారు. ప్రజా సంక్షేమ ప్రతిఫలాలు నేడు ఎక్కడ అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు అందుతున్నాయి.. నాటి కాంగ్రెస్ పాలనకు నేటి బీజేపీ పాలనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు, వన్ నేషన్, వన్ ఎలెక్షన్ సాహసోపేతమైన నిర్ణయాలు అని తెలిపారు. దేశ అభివృాద్ధిలో మోడీ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు.. ప్రభుత్వ ఫలాలు కింది స్థాయి ప్రజలకు అందించాలనే తపనతో మోడీ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీకి సంస్థాగత నిర్మాణం ముఖ్యమైనది.. సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉన్నందుకే గుజరాత్ లో గత 20 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నామన్నారు.


INDUS CROP CARE PVT.LTD (ICCPL)

In Pursuance to the order No 2900(E) dated 24th October 2015. Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt. of India. **Indus Crop Care Pvt.Ltd** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water soluble mixture of fertilizers as per the specifications given below:

LIST OF THE PRODUCTS

| S.NO | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 1 | 10:40:20+TE | Groful-growroot |
| 2 | 10:20:40+TE | Groful-FruitRich |
| 3 | 10:00:40+TE | Groful-Caliber |
| 4 | 03:00:40+TE | Groful-InstaK |
| 5 | 24:24:18 | Groful-All Nutri |
| 6 | 00:24:15+TE | Groful-GrowRich |
| 7 | 13:40:13 | Plant-N |
| 8 | 15:05:30+TE | Groful GrowRich 1 |
| 9 | 05:15:45+TE | AminoRich |
| 10 | 00:00:50 | Groful 00:00:50 |
| 11 | 19:19:19 | Groful 19:19:19 |
| 12 | 12-61-00 | Groful 12:61:00 |
| 13 | 13:00:45 | Groful 13:00:45 |
| 14 | 00:52:34 | Groful 00:52:34 |
| 15 | 17:44:00 | Groful 17:44:00 |
| 16 | 0:40:20+TE | Groful Indus |
| 17 | 15:05:10+TE | Coryze |
| 18 | 15:25:10 | Groful Power Veg |
| 19 | 20:16:17 | Groful Banana 1 |
| 20 | 11:18:23 | Groful Banana 2 |
| 21 | 12:00:38 | Groful Banana 3 |
| 22 | 15:15:13 | Groful Chilli 3 |
| 23 | 17:00:32 | Groful Chilli 5 |
| 24 | 08:21:21 | Groful Pomo Special 1 |
| 25 | 06:45:06 | Groful Pomo Special 2 |
| 26 | 08:06:38 | Groful Pomo Special 3 |

In all the grades mentioned above. (a) Moisture is Maximum 0.5 percent (by weight); (b) Total Chloride

is less than 0.5 per cent (by weight); (c) Matter insoluble in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (1) Arsenic is less than 0.01 per cent (by weight).

Regd. & Corporate Office ____________________

INDUS CROP CARE PVT.LTD (ICCPL)

Sy.No. 627/E1, Narayanagiri Road , Bhoodan Pochampally(v&M), Yadadri Bhuvanagiri (Dist.)-508284, Telangana. Ph: +918886069143, E-mail: cropcare.indus@gmail.com.

Visit us at: **www.induscropcare.com.**

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
8 నవంబర్ 2024
4
సంపాదకీయం
suryaeditpage@gmail.com

అంటువ్యాధుల్లో క్షయ లేదా టిబి ప్రమాదకరమైనది, ప్రాణాంతకమైనదిగా గుర్తించబడింది. ప్రధానంగా ఊపిరితిత్తులకు వచ్చే టిబి అంటువ్యాధి "మైకోబ్యాక్టీరియమ్ ట్యుబర్క్యులోసిస్" బ్యాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. వ్యాధి సోకిన రోగులు దగ్గడం, తుమ్మడం, మాట్లాడడం, నవ్వడం లాంటివి చేసినపుడు సమీపంలో ఉన్న ఇతరులకు సోకుతుంది. చికిత్సలో భాగంగా 4-రకాల యాంటీ బ్యాక్టీరియల్ మందుల కలయికతో టిబిని నయం చేస్తారు. ఇలాంటి ట్యుబర్క్యులోసిస్ లేదా టిబి వ్యాధి నివారణ, నిర్ధారణ, చికిత్స, కట్టడికి భవిష్యత్తు ప్రణాళికలు లాంటి అంశాలను అధ్యయనం చేసి 29 అక్టోబర్ 2024న ఐరాస-డబ్ల్యూహెచ్ఓ సంస్థ "గ్లోబల్ టిబి రిపోర్ట్-2024"ను జెనీవాలో విడుదల చేసింది. టిబి వ్యాధి భారం భారత్‌లో క్రమంగా తగ్గుతున్నట్లు స్పష్టం అవుతున్నప్పటికీ ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో టిబి కేసులు అత్యధికంగా నమోదు కావడం కొంత కలవరపరిచే అంశంగా పేర్కొనబడింది. 2023లో ప్రపంచవ్యాప్తంగా 10.8 మిలియన్ల కేసుల్లో లక్ష జనాభాలో 134 కేసులు టిబి కేసులు నమోదు కాగా 2015లో లక్షకు 237 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో 6.1 శాతం హెచ్ఐవి సోకిన వారికి సంభవించాయని తేలింది. 2023లో ఆగ్నేయ ఆసియాలో 45 శాతం, ఆఫ్రికాలో 24 శాతం, పశ్చిమ పసిఫిక్‌లో 17 శాతం, తూర్పు మెడిటరేనియన్ లో 8.6 శాతం, అమెరికాలో 3.2 శాతం, యూరొప్‌లో 2.1 శాతం టిబి కేసులు

## భారత్‌లో తగ్గని క్షయ వ్యాధి భారం


బయట పడినట్లు నివేదిక వివరిస్తున్నది. ప్రపంచ క్షయవ్యాధి లేదా ట్యుబర్క్యులోసిస్ (టిబి) కేసుల్లో అత్యధికంగా సంఖ్యలో 26 శాతం వరకు భారత్‌లోనే ఉన్నాయని, 55.9 శాతం ప్రపంచ టిబి కేసులు కేవలం ఐదు దేశాల్లోనే నమోదు అవుతున్నాయని తాజాగా డబ్ల్యూహెచ్ఓ విడుదల చేసిన "ప్రపంచ టిబి నివేదిక 2024 (గ్లోబల్ టిబి రిపోర్ట్-2024)" స్పష్టం చేస్తున్నది. భారత్ లో 26 శాతం, ఇండోనేషియాలో 10 శాతం, చైనాలో 6.8 శాతం, ఫిలిప్పీన్స్‌లో 6.8 శాతం, పాకిస్తాన్‌లో 6.3 శాతం టిబి కేసులు ఉన్నాయని నివేదిక వెల్లడించింది. 2024లో 193 దేశాలకు చెందిన టిబి కేసుల వివరాలు ఈ నివేదికలో చోటు దక్కించుకున్నాయి.

భారత ప్రభుత్వ అమలు చేస్తున్న "ఆయుష్మాన్ ఆరోగ్య మందర్"తో పాటు "నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామ్", "మల్టీ-డ్రగ్-రెసిస్టెన్ట్ టిబి(ఎండిఆర్-టిబి)" కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా టిబి కేసులు తగ్గడం లేదా చికిత్స అందుబాటులోకి రావడం గమనించారు. భారతదేశంలో 2010లో టిబి కారణ మరణాలు 5.8 లక్షలు ఉండగా, 2023లో 3.2 లక్షలకు తగ్గాయని, హెచ్ఐవి సోకిన లేదా సోకని వారితో కలిపి 26 శాతం ప్రపంచ టిబి కేసులు నమోదు అయ్యాయని స్పష్టం అవుతున్నది. టిబి చికిత్సలు పెరుగుతున్నాయని, అయినా పోషకాహారలోపం, మధుమేహం, పొగాకుఉత్పత్తుల వాడకం పెరగడంతో టిబి కారణ మరణాలు సంభవిస్తున్నట్లు నివేదిక పేర్కొంటున్నది. కోవిడ్ అనంతరం టిబి నివారణకు ప్రభుత్వ కేటాయింపులు తగ్గాయని, కాని గత ఏడాది 2022తో పోల్చితే 2023లో 38 శాతం అధిక నిధులు (3400 కోట్లు) కేటాయించడం జరిగినట్లు తెలుస్తున్నది. 2015లో 72 శాతం టిబి వ్యాధిగ్రస్తులకు చికిత్స అందగా, 2023లో 89 శాతానికి (27 లక్షల కేసుల్లో 25.1 లక్షల కేసులకు చికిత్స లభిస్తున్నట్లు) అందుబాటులోకి వచ్చినట్లు తెలుస్తున్నది. టిబి ప్రమాదకర, ప్రాణాంతక అంటువ్యాధి అని గుర్తించడం మన కనీస కర్తవ్యం. టిబి వ్యాధి సోకిన వ్యక్తులకు దూరంగా ఉండడం, ఆ రోగులకు సరైన చికిత్సలను చేయించడం తప్పనిసరి అని గమనించాలి. తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే టిబి నివారణ సాధ్యపడితుందని, టిబి పట్ల అవగాహన కలిగి క్షయ రోగాన్ని ప్రపంచ మానవాళి తరిమేయాలని కోరుకుందాం, టిబి రహిత భారత కలలను సాకారం చేసుకుందాం.

# కూటమి పాలనలో పలుచనవుతున్న బహుజన వాదం

- బీసీలకు 34 శాతం నామినేటెడ్ పోస్టులంటూ ప్రకటనలు
- రైతులకు పెట్టుబడి సాయం 20000 ఇస్తామన్న వాగ్దానం
- సర్దుబాటు చార్జీల పేరుతో 11,000 కోట్లు బాదుడే బాదుడు
- సామాజిక సమగ్రత లేని పార్టీలు బహుజనుల అభివృద్ధి సాధ్యమా?
- తిరుమలలో స్వామివారి పవిత్రతకు, ప్రసాదాలపై అనవసర రాద్ధాంతం

డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912



బీసీలకు 34 శాతం నామినేటెడ్ పోస్టులు అని బూటకపు ప్రకటన తప్ప ఊసే లేదు, మీకు పదిహేను వేలు మీకు మీకు అని బహుజన ఓట్లు వేయించుకున్నారు, బీసీ, ఎస్సీ, ఎస్టీ లో తొంభై శాతం ప్రజలు వ్యవసాయం, పాడి పరిశ్రమ, చేతివృత్తులు గ్రామీణ కూలీలుగా జీవనోపాధి సాగిస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం 20000 ఇస్తామన్న ప్రభుత్వం వాగ్దానం మరచి, చార్జీలు పెంచమని మానిఫెస్టోలో చెప్పి, సర్దుబాటు చార్జీల పేరుతో 11,000 కోట్లు వినియోగదారుల నుండి ముక్కుపిండి వసూలుచేయడానికి సిద్దపడ్డారు. వ్యవసాయ బోర్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. సమగ్ర కుల గణన జరిగితే సమాజంలో ఏ వర్గాలు బాగుపడ్డాయో తెలుస్తుంది. వీటితో పాటు ఎంతమంది నాబార్డ్, అపార్డ్, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, శీతల గిడ్డంగులు, బ్యాంకుల ద్వారా రుణం తీసుకున్న కులాల వారి జాబితా అన్ని పత్రికల్లో ప్రచురిస్తే బహుజనులు ఎంతమేరకు అభివృద్ధి చెందారో అర్థం అవుతుంది. ఏమాత్రం సామాజిక సమగ్రత లేని పార్టీలు బహుజనుల అభివృద్ధి కాంక్షిస్తారని అనుకోవడం ఎండమావే. తిరుమలలో స్వామివారి పవిత్రతకు, ప్రసాదాలకు అనవసర విషయాల పట్ల మొత్తం హిందూ సమాజానికి ప్రతినిధులుగా మాట్లాడుతున్న వారు, తమ పార్టీకి మూడు మంత్రి పదవులు ఇస్తే అందులో రెండు తన సామాజిక వర్గానికి ఒకటి కమ్మ సామాజిక వర్గానికి కేటాయించాడు. పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి, ఎకాలజి పట్ల ఏమాత్రం అవగాహనలేని వ్యక్తులు పచ్చని పంట పొలాల్లో యురేనియం మంట పెడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో హోం మినిస్టర్ దళితురాలు కాబట్టి నేను హోం మినిస్టర్ అయితే పరిస్థితి వేరుగా ఉంటుంది అంటూ ఆంధ్రాలో శాంతి భద్రతలు ఉత్తర్ ప్రదేశ్‌తో పోలుస్తున్నారు. ఇంతకూ ఆంధ్రను ఉత్తం ప్రదేశ్ లాగా మార్చాలని అనుకుంటున్నారా ఈ మేధావి. మరో వైపు పక్క నున్న తెలంగాణాలో పదిహేను వేల కోట్లు రైతు రుణ మాఫీ చేపట్టి, పదకొండు వేల ఉపాధ్యాయ పోస్టులు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా స్కూల్, మూసీ నది అక్రమ కట్టడాలు, చెరువులు, కుంటలు, తలపరిలో ఆక్రమించిన రియల్ ఎస్టేట్ అక్రమార్కుల ఆటకట్టించడానికి హైడ్రా, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పునర్నిర్మించడం నోటిఫికేషన్లు జారీ చేయడం, పరీక్షలు సక్రమంగా నిర్వహించడం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి దేశంలోనే ప్రత్యథంన్గా సమగ్ర కుల గణన చేపట్టి ఆదర్శ రాష్ట్రంగా మెరుగైన సమాజం వైపు అడుగులేస్తున్నది. కులం మన సమాజంలో ఎంతో ప్రధానమైనది, దానికి ఉన్న ప్రభావం ఎంతటిదో అన్ని కోణాల నుంచి వివరంగా అర్థం చేసుకోకుండా మన సామాజిక వ్యవస్థను సమగ్రంగా తెలుసుకోవడం సాధ్యం కాదు. ప్రాథమికంగా మన సమాజంలో ఏ కులానికి చెందిన వారు ఎంతమంది ఉన్నారు, వారు మొత్తం రాష్ట్ర జనాభాలో ఎంత శాతం, వారికి వారి జనాభా నిష్పత్తిలో విద్య, ఉద్యోగ, సంపద అవకాశాలు దక్కుతున్నాయా అనే మౌలికమైన ప్రశ్నలకు జవాబులు తెలుసుకున్నప్పుడు సామాజిక న్యాయం అనే భావన సార్థకం అవుతుంది. ఈ దేశంలో ఆ అసమానతలు,దోపిడీకి కారణం కులం అని అంబేద్కర్ చెప్పారు. ఎక్కువగా శూద్ర కులాలు, అతి శూద్ర కులాలు మాత్రమే అసమానతకు, అన్యాయనికి, దోపిడీకి గురికావడాన్ని కాదనలేము. వాటిని రూపుమాపడానికి ఈ దేశంలో రాజ్యాంగం ద్వారా ప్రయత్నించి హక్కులను కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బహుజనుల హక్కుల ఆలంబనగా, విముక్తి కోసం, విడుదల కోసం పోరాటం చేయడం అనివార్యం. ఆధిపత్య శక్తులు తమ దామాషాకు, మూడు నాలుగు రెట్ల అవకాశాలను నొక్కుతున్న నేపథ్యంలో, గత ఏడు దశాబ్దాల రాజ్యాంగ పాలన లో, ఎవరి హక్కుల కోసం వారు, ఎవరి ఆధిపత్యం కోసం వారు పరిమితం అయిపోతుండగా, యితరులకు కరివేపాకు లాగే మిగిలి పోతున్న బీసీ వర్గం, తమ హక్కులు తాము దక్కించుకోవాలంటే ప్రముఖంగా చేయవలసింది ఏమిటి అనే దానికి సరైన సమాధానం కావాలి. బీసీ కులాల అస్తిత్వ నిర్మాణం చిక్కబడాలి. బీసీ కులాల మధ్య అంతర్గత ఐక్యత పెరగాలి. ఈ రెండూ జరగడానికి వీలుగా, దామాషా హక్కుల కోసం సమిష్టి కృషి కొనసాగిస్తునే, దొరుకుతున్న అవకాశాలు బీసీ కులాల మధ్య సమానంగా పంపిణీ జరగాలి. సరైన నాయకత్వ నిర్మాణం బీసీలకు కావాలి. జాతీయ స్థాయిలో, బీసీలకు సరైన గుర్తింపు దొరకాలి. అది జాతీయ స్థాయిలో, బీసీ సంఘాన్ని వ్యవస్థీకృతం చేయకుండా వీలుకాదు. వ్యవస్థీకృత నిర్మాణం ద్వారా, బీసీల కీలక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు జరగాలి. అంతిమంగా, బీసీ నాయకత్వంలో బలమైన రాజకీయ వేదిక నిర్మాణం జరగాలి. తద్వారా జాతీయ స్థాయిలో బీసీలకు రాజ్యాధికారం చేపట్టాలి. దాంట్లో ఎవరి దామాషా హక్కులు వారికి చెందాలి. అదే సమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. బీసీలు వారికి చెందవలసిన అవకాశాలు వారికి దొరకడానికి ఇలాంటి కృషి చాలా అవసరం. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈబిసి రిజర్వేషన్లు ఎత్తివేయాలి.

# కఠిన శిక్షలుంటేనే.. కల్తీని అరికట్టగలం!

- నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్
- నాణ్యత కరువైనా పట్టని యాజమాన్యాల ఇష్టారాజ్యం
- గత కొన్ని రోజులుగా హోటల్స్‌లో ఆహారం విషమవుతోంది
- కొందరు మృత్యువాత పడగా, మరికొందరు ఆసుపత్రుల పాలు
- ఆకస్మిక తనిఖీలు, దాడులు జరపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు

-ఫిరోజ్ ఖాన్
9640466464



ఇటీవల నిర్మల్‌లోని ఓ హోటల్ లో నాన్ వెజ్ తిన్న యువతి ఫుడ్ పాయిజన్ అయి మృతి చెందింది. హైదరాబాద్ లో మోమోస్ తిని మరో మహిళ తనువు చాలించింది. కాగజ్ నగర్ లోని మరో హోటల్ లో చికెన్ మండీ తిన్న పలువురు తీవ్ర కడుపు, తల నొప్పి, వాంతులతో ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి ఘటనలు ప్రతి రోజు రాష్ట్రవ్యాప్తంగా ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. అయినా వీటిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయి. జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలతో ఫుడ్ బిజినెస్ చేసి వారి ఇష్టారాజ్యం కొనసాగుతున్నది. వారం, రెండు వారాల పాటు ఆ హోటల్ ను మూసివేసి.. ఆ తర్వాత మళ్లీ ప్రారంభించుకోవడం కామన్ అయిపోయింది. చేసిన తప్పునకు అనుగుణంగా కఠిన శిక్షలు ఉంటే తప్పా ఈ ఘటనలు ఆగవనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**కల్తీ ఇలా..** హోటళ్లు, ఫుట్ పాత్ లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉన్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీమళ్లీ నూనెలో వేయించి.. వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగుచూశాయి. నాసిరకం నూనెలు, అనుమతిలేని రంగులు మితిమీరి వాడుతున్నారు.

**తీవ్ర అనారోగ్యం బారిన..** కలుషిత ఆహారం కారణంగా ప్రతి రోజు ఎంతో మంది తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. పరిస్థితి చేయిదాటి ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. కలుషిత, కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్కతాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది.

**తనిఖీలు నిర్వహిస్తున్నా.. :** గత కొన్ని నెలలుగా హైదరాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వందలాది హోటళ్లపై అధికారులు వరుస దాడులు నిర్వహించారు. కుళ్లిపోయిన, బూజుపట్టిన మాంసం, నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిషేధిత రంగుల వాడకాన్ని గుర్తించారు. వంటశాలల్లో అపరిశుభ్ర వాతావరణం, చచ్చిన బొద్దింకలు దర్శనమిచ్చాయి. పురుగులు పట్టిన, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కల్తీ మసాలాలు, మళ్లీ మళ్లీ కాచి వాడుతున్న నూనెలు, అపరిశుభ్రమైన వంటశాలలు ఉన్నట్లు నిర్ధారించారు. పదుల సంఖ్యలో హోటళ్లపై కేసులు నమోదు చేశారు.

**కఠిన శిక్షలు అమలైతేనే ఫలితం బీ** వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992, వంటివి క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశించింది. ఆహార, పానియాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం (సబ్ స్టాండర్డ్) ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ వద్ద నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయటపడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేండ్ల జైలుశిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేండ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. అయితే, కేసులు నిరూపితమై శిక్షలు పడ్డ ఘటనలు వేళ్లమీదే లెక్కపెట్టొచ్చు. అయితే పూర్తి స్థాయిలో కఠిన శిక్షలు అమలైతేనే హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్ సైడ్ ఫుడ్ బిజినెస్‌లో కల్తీ కాకుండా అరికట్టగలమనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది.కల్తీ ఆహారం తిని ఎవరైనా మరణిస్తే వారిపై హత్యా యత్నం కేసు నమోదు చేసి జీవితఖైదు విధించే అంశాన్నీ ప్రభుత్వాలు పరిశీలించాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

**ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలనిస్తాయా!:** కల్తీ ఆహారానికి సంబంధించి వంరుస ఘటనలు వెలుగుచూస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చినట్లు కనిపిస్తున్నది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన తర్వాత.. మయోజీన్ తో ఫుడ్ పాయిజన్ అయినట్లు భావించి.. రాష్ట్ర ప్రభుత్వం మయోనీజ్ వినియోగంపై ఏడాదిపాటు నిషేధం విధించింది. అంతేకాకుండా మంత్రి దామోదర రాజనర్సింహ వరుస సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ కమిటీల పనితీరుపై ఆరా తీస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి కలెక్టరేట్లలోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. మరిన్ని మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్ ను అందుబాటులోకి తీసుకువస్తున్నది. అంతేకాకుండా హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్ ఇచ్చే ఆలోచనలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా.. కఠిన చర్యలు లేకుంటే మాత్రం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పు రాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# 'వాయులీన వైతాళికుడు' శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు

యనమండ్ర వేంకట కృష్ణయ్య
9849986679

1893 నవంబర్ 8వ తేదీ అమావాస్య నాడు దేశమంతా దీపావళి సంబరాలు జరుపుకుంటున్న రోజున బెంగుళూరులో ఒక జ్యోతి ఆవిర్భవించి మానవ గంధర్వుడు గాజన్మించాడు. అతడు ఒక ధ్రువతారని ఎవరూ ఎరుగరు. బాల్యంవిద్యాభ్యాసం ఇత్యాది విషయాలు కూడా ఆ వ్యక్తి విషయంలో చాలా సామాన్యంగా ఉన్నట్లు చరిత్ర ధృవీకరించింది. కానీ ఆ వ్యక్తి ఒక నివురుగప్పిన నిప్పు అప్పుడు. కాలం అనే గాలికి కప్పిన నివురు ఎగిరిపోతూ ఆ వ్యక్తిలో ఉన్న జ్యోతిని ప్రకాశింపచేసినది. ఆ వామనుడు ఇంతింతై త్రివిక్రముడై ముల్లోకాలను కొలిచినాడు.సూర్యుడై ప్రతాపం చూపినాడు, చంద్రుడై అమృతాన్ని పంచిపెట్టినాడు. ఆ వామనుడే ద్వారం వెంకటస్వామినాయుడు గారు. వీరి తండ్రి, తాతగారు వృత్తి రీత్యా మిలిటరీ వృత్తిలో ఉన్నప్పటికీ వాయులీన విద్వాంసులు, రామభక్తి, సంగీతాసక్తి కలిగినవారు. అటువంటి కుటుంబములో జన్మించిన నాయుడుగారికి ఖచ్చితమైన లయ జ్ఞానము, గతి తప్పని క్రమశిక్షణ జన్మతః సంక్రమించాయి. ప్రాథమిక విద్యాభ్యాసంలో ఉన్న సమయంలో తండ్రి బెంగుళూరు నుండి ఖాసింకోటకు మకాం మార్చారు. కొన్ని సంఘటనలు కొంతమంది వ్యక్తుల జీవన రూపురేఖలను మారుస్తాయి అన్నది నానుడి. నాయుడుగారి విషయంలో కూడా సరిగ్గా ఇదే జరిగింది. అయన ఒకటవ ఫారం చదువుతున్న రోజులలో కొన్ని సంఘటనలు జరిగాయి. దృష్టిలోపంవల్ల క్లాసులో బ్లాక్‌బోర్డు మీద వ్రాసినది చూసి చదువలేక పోయినందుకు ఆయనను ఉపాధ్యాయుడు కఠినంగా శిక్షించారు. నాయుడుగారు ఆ విషయాన్ని అమ్మగారి దగ్గర మొఱపెట్టుకొన్నారు. అది విన్న తాతగారు బడి మాన్పిస్తే, అన్న వెంకటకృష్ణయ్య ఇంటివద్ద సంగీత పాఠాలు చెప్పడం మొదలుపెట్టారు. తండ్రిగారితో పాటు చిన్నప్పటినుంచీ భజన పాటలు పాడుతూ, అన్నగారి ఫిడేలు వాద్యం ఆసక్తితో వింటూ సంగీతంలో అభిరుచి పెంచుకున్న నాయుడుగారు ప్రాథమిక శిక్షణ ప్రమేయం లేకుండానే అద్వితీయమైన కఠోర సాధనతో కృషిని మొదలుపెట్టారు. అన్నగారు నందిగాన వెంకన్న పంతులు, తుమరాడ సంగమేశ్వరశాస్త్రి గారి వద్ద వయోలిన్ విద్య అభ్యసించారు. అన్నగారు వయోలిన్ పై అభ్యాస సంగీతమంతా లెస్సగా నాయుడుగారికి నేర్పి, సోదరుని వారి గురువుల వద్దకు తీసుకొని వెళ్లి వయోలిన్ ప్రాక్టీస్ చేయించేవారు. ప్రముఖ విద్వాంసుల కచేరీలకు కాకినాడ, మద్రాసు వంటి ప్రదేశములకు కూడా తీసుకుని వెళ్లి, సంగీతం వినిపించి తమ్ముని వృద్ధిలోకి తీసుకు వచ్చిన మహామనీషి. అన్నగారిచ్చిన ప్రోత్సాహం అందుకుని నాయుడుగారు తిరుచినాపల్లి గోవిందస్వామి పిళ్ళైగారి వయోలిన్ వాదనను, తుమరాడ సంగమేశ్వర శాస్త్రి, వీణా ధనమ్మాళ్ గార్ల వీణావాదనము పలు పర్యాయములు విని వారి వాయిద్యములలో ఉన్న విశేషములు, మర్మములు గ్రహించి తన వయోలిన్ వాదనంలో జతకూర్చి విశిష్టమైన బాణీని రూపొందించుకొన్నారు. దీపావళి నాడు పుట్టిన నాయుడుగారు తమ విద్యను దేదీప్యమానంగా ప్రకాశింపచేసుకొని, తమ కంటికీ ఇంటికీ వెలుగు తెచ్చి వారుకూడా వెలుగులోనికి వచ్చారు.

యుక్త వయస్సులో ఉన్న నాయుడుగారు సుమారు 1914 సంవత్సరం ప్రాంతంలో విశాఖపట్నంలో ఒక కార్యక్రమములో శ్రావ్యమైన వాయులీన కచేరీ చేస్తుంటే వారి సంగీత వైదుష్యాన్ని మెచ్చుకొని మారేపల్లి రామచంద్రశాస్త్రి గారు అనే రసజ్ఞుడు, కవి ఒక బంగారపు ఉంగరాన్ని నాయుడుగారి వేలికి తొడుగుతూ "ఫిడేలు నాయుడు" అని నామకరణం చేశారు. నాటినుండీ ఆ పేరు చరిత్రలో స్థిరంగా ఉండిపోయింది. పాశ్చాత్యులతో పాటు వారి సంగీతం కూడా మన దేశంలో ప్రవేశించింది. వారి బ్యాండు మెట్లూ, జంత్రవాద్యాలూ మన సంగీతవేత్తలని ఆకర్షించాయి. కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితులవారు ఇంగ్లీష్ నొట్లులతో కృతులు రచిస్తే వారి సోదరుడు బాలుస్వామి దీక్షితులవారు ప్రప్రథమంగా మన సంగీతానికి ఫిడేలు వాయిద్యాన్ని ఉపయోగించారు. నాటినుండి నేటిదాకా శాస్త్రీయ సంగీతంలో ఎందరెందరు ఆ ఫిడేలు వాయిద్యాన్ని చేతపట్టినా భారతదేశమంతటికి ఒకే ఒక్కరికి "ఫిడేలు నాయుడుగారు" అనే పేరు లభించడటం ఆంధ్రులకు గర్వకారణం. ఫిడేలు వాయిద్యంకోసం నాయుడు గారు జన్మించారని లోకులు తలపోయడంలో ఆశ్చర్యం లేదు. వారి జీవితమంతా వాయులీనానికే అంకితమైంది. పుట్టుకతోనే వచ్చిన దృష్టి మాంధ్యమనే లోటు నాయుడుగారి జీవితంలో మరేలోటు లేకుండా చేసింది. ఈ వైకల్యమే వారి వైదుష్య వికాసనానికి కారణమైంది. ఒక దురదృష్టం మరొక అదృష్టమునకు దారితీసి ఫిడేలు వాదనలో 'ద్వారం నాయుడుగారి బాణీగా' జాతి ఖ్యాతిని పొందుటకు అంకురార్పణ జరిగింది. తాను నేర్చి, ఏర్పరచుకొన్న బాణీ సుస్థిరమయ్యేటందుకు ప్రతీ రోజు సుమారు ఏడు గంటల పాటు పదకొండు సంవత్సరములు కఠోరమైన క్రమశిక్షణ, దీక్షతో గతి తప్పకుండా సాధకం చేసి ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడుగా కచేరులు చేస్తుండేవారు. వంశపారంపర్యంగా వచ్చిన మిలిటరీ మనస్తత్వపు లక్షణాలు కావలసిన మానసిక ధైర్యాన్ని, పట్టుదలను ఇచ్చాయి. పరిస్తుతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ యుద్ధంలో పోరాడే సైనికునిలా జీవితరంగంలో ముందుకు దూసుకుని వెల్లడమేగాని వెనక్కు అడుగువెయ్యని వ్యక్తి నాయుడుగారు. వారి వేషం నిరాడంబరం - మనస్సు సాగర గంభీరం. క్రమశిక్షణతో మెలిగి కాలం విలువ, వ్యక్తుల, వస్తువుల విలువలు తెలిసిన వారు కూడా.

అప్పటికి దక్షిణ దేశంలో సంగీత కళాశాలలు లేవు. విద్యలకు నిలయమైన విజయనగరంలో 1919లో ప్రప్రథమ సంగీత కళాశాలను మహారాజావారు స్థాపించి 'హరికథా పితామహ' శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిని మొదటి ప్రిన్సిపాల్‌గా నియమిం చారు. అప్పటికే నాయుడుగారు చాలా ప్రాంతములలో తమ వాయులీన విద్యను ప్రదర్శించి శ్రోతల మన్ననలు పొందుతూ ఉన్నారు. అయినప్పటికీ సంగీత కళాశాలలో చేరి మరింత ఉన్నత విద్యను అభ్యసించాలనేది వారి అభిలాష. కళాశాల ప్రారంభోత్సవము నాడు మహారాజావారి, నారాయణదాసు గారి మరియు ఇతర ప్రముఖుల సమక్షంలో నాయుడుగారు కచేరి చేయడంతోపాటు రాజావారి కోటలో కూడా రెండు మూడు కచ్చేరీలు చేసి తన కళను ప్రదర్శించారు. వీరి ప్రతిభను గుర్తించిన రాజావారు, దాసుగారు నాయుడుగారిని విద్యార్థిగా గాక నేరుగా వయోలిన్ అధ్యాపకులుగా నియమించారు. సుమారు మూడు పుష్కర కాలము అనగా మొదట పదిహేను సంవత్సరములు అధ్యాపకునిగా, నారాయణదాసుగారు ప్రిన్సిపాల్ గా పదవీ విరమణ చేసిన అనంతరం ప్రధానాచార్యుడుగా బాధ్యతలు చేపట్టి మరో పద్దెనిమిది సంవత్సరములు వారి సేవలను అందించారు. కళాశాలలో అధ్యాపకులుగా ఉన్న రోజుల్లో కూడా వారు విద్యార్థిలాగా నిరంతర సాధన చేసేవారు. రోజూ లెక్కలేనన్ని త్రిస్థాయిలు వాయించేవారు. వయోలిన్ వాయిద్యం కూడా టైపు, షార్ట్ హ్యాండ్ (స్టెనోగ్రాఫి) లాంటిదని వారి అభిప్రాయం. నాలుగు రోజులు మానేస్తే ఆ రెండూ స్వాధీనంలో ఉండవు అందుకే నిత్య సాధన అనేవారు. అయన దినచర్య సంగీతజ్ఞులకు ఆదర్శప్రాయంగా ఉండేది. శ్రావ్యమైన వయోలిన్ వాదనం ప్రతీరోజు చెవిని పడుతూ ఉండాలని, అదీ సాధనే అని వారి అభిమతం.



(నేడు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు గారి 131వ జయంతి సందర్భంగా)

ఒకానొక సందర్భంలో అన్న వెంకటకృష్ణయ్య తమ్ముడిని అమృత్సర్ లో ఉన్న ప్రఖ్యాత నేత్రవైద్యుని వద్దకు తీసుకువెళ్లాలని తలపెట్టారు. కానీ నాయుడుగారు దానికి అంగీకరించలేదు. కారణమేమని ప్రశ్నించగా "సంగీతానికి మనోనేత్రం అవసరం. బాహ్యనేత్రాలు నాకు లేకపోవడం నుంచి నా మనోనేత్రాన్ని నేను వికసించేటట్లుగా చేసుకోగలిగాను. నా సంగీతం కూడా పరిపక్వదశకు వస్తోంది . మన సంగీతం ఏకత్వాన్ని సూచిస్తుంది. అందుకే ఇది ఏకస్వర సంగీతం. దీనికి తపస్సు అవసరం. కన్నులు ఉండడంవల్ల చూపులు బుద్ధికి చంచల్యాన్ని కలిగిస్తాయి. ఏ వైద్యుడైన నాకిప్పుడు కన్నులు ప్రసాదిస్తే నా మనోనేత్రం భగ్నమై నా సంగీతానికి ముప్పు రావచ్చు. అందుచేత నా సంగీతంకోసం నేను నా బాహ్యనేత్రాలను సంపర్పించుకో దలచు కున్నాను" అని అన్నారు నాయుడుగారు.

కచేరీలు మొదలుపెట్టాక అచిరకాలంలోనే నాయుడుగారు 1927లో మద్రాసులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా కచేరీ చేసి దక్షిణాది విద్వాంసుల, శ్రోతల మనస్సులను ఆకట్టుకున్నారు. ఆ రోజులలో దక్షిణాది విద్వాంసులలో వయోలిన్ వాయిద్యానికి గోవిందస్వామి పిళ్ళై గారిది పెట్టింది పేరు. చాలా రోజులకు ఆ మహావిద్వాంసునికి సరియైన వారసుడుగా నాయుడుగారు దొరికారాని అందరూ ఆనందించేవారు. 1929 ప్రాంతంలో దసరా ఉత్సవములలో కాకినాడ సరస్వతీ గాన సభలో గోవిందస్వామి పిళ్ళై గారు వయోలిన్ కచేరి చేయవలసి ఉంది. కానీ అనారోగ్య కారణంగా రాలేక వారు సంస్థ వారికి రాసిన లేఖలో నాకు బదులుగా వెంకటస్వామినాయుడు గారితో సోలో కచేరీ జరిపించమన్నారు. శ్రోతలందరి కరతాళ ధ్వనుల మధ్య నాయుడుగారి కచేరీ జరగటంబీ నాటినుండీ వారి సోలో కచేరీలు, సహకార వాద్య కచేరీలు దేశము నలుమూలల జరుగుతూ వారి కీర్తిప్రతిష్టలు మరింత పెంచాయి. వేరేవారి వాద్యంలో లేని గొప్పతనం ఆయన వాద్యంలో ఉందని అందరూ గుర్తించారు. అయన వయోలిన్ వాయిస్తే పంచదశ గమకాలు వినిపిస్తూ అందులో రవ్వ, పొడి ప్రత్యేకంగా శ్రావ్యంగా ఉంటాయి. ఎవరి వాద్యంలో వినపడని నాదశుద్ధి నాయుడుగారి చేతిలోనే వినపడుతుంది. నాయుడుగారు కర్ణాటక బాణీలో వయోలిన్ వాద్య విద్యకు సింహద్వారం వంటివారు. ఏ వ్యక్తికైనా నిమిత్తమాత్రంగా ఒక గురువు ఉండి తీరాలి. అందుచేతనే త్యాగయ్య గారు "గురులేక ఎటువంటి గుణికి తెలియగబోదు" అంటారు. అన్న వెంకటకృష్ణయ్య చూపిన మార్గంలో అవధులు దాటి వాయులీన వాదనంలో ఉన్న మర్మములను వశపరచుకున్నారు. చాలా సందర్భాల్లో అనేవారు "నాకు ఇద్దరే గురువులు - ఒకరు మా అన్నయ్య వెంకటకృష్ణయ్య, ఇంకొకరు నా చెవి - ఇంకెవరి దగ్గరా నేను నేర్చుకోలేదు అని". తమ ప్రజ్ఞా పాటవములతో వారికి ముందుతరం వాయులీన విద్వాంసులు చూపని అనేక ప్రక్రియలు వారి వాద్యంలో చేర్చుకొన్నారు. ఫిడేలు వాద్యం చాలా బాగా వాయించే విద్వాంసులు ఎంతోమంది ఉన్నప్పటికీ వారి వాద్యంలో ఉన్న లాఘవము, నాదశుద్ధి, శృతిశుద్ధి, మాధుర్యం, సర్వతోముఖ వాద్య విధానం మొదలయినవి నాయుడుగారిని సింహాసనం మీద కూర్చోబెట్టి సార్వభౌముడన్నాయి. ఆయన వాద్యంలో రసావేశమే కానీ వీరావేశం ఉండేది కాదు. ఆయనొక నిత్య విద్యార్థి, విజ్ఞానఖని, పరిశోధకుడు. ప్రపంచ సంగీతమందుగల విశేషాలను గ్రహించాలని అమితమైన కోరిక ఉన్నవ్యక్తి. వయోలిన్ పాశ్చాత్య వాద్యము అగుటచేత ఆయాదేశాలలో వయోలిన్ గురించి రచించిన గ్రంథములను మరియు ఆ దేశములందు ప్రఖ్యాతి చెందిన వయోలిన్ విద్వాంసుల గ్రామఫోన్ రికార్డులను సంపాదించి, విని వాటిలోని విశేషములను గ్రహించేవారు.

(మిగతా రేపటి సంచికలో)

# భార్యతో కలసి బెంగళూరు కాఫీషాప్‌లో రిషి సునాక్

● బెంగళూరు కాఫీషాప్‌లో బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ● భార్యతో కలసి సాదా సీదాగా వెళ్లి కాఫీని ఎంజాయ్ చేసిన రిషి సునాక్ ● రిషి జంటను చూసి థ్రిల్ అయిన స్థానికులు ●స్థానికులతో ఉత్సాహంగా సెల్ఫీలు దిగిన రిషి సునాక్



బెంగళూరుః బ్రిటన్ మాజీ ప్రధాని, భారత సంతతికి చెందిన రిషి సునాక్ భార్యతో కలిసి కాఫీషాప్లో సందడి చేశారు. తన భార్య అక్షతా మూర్తితో కలిసి ఓ కాఫీ షాప్లో సందడి చేశారు. స్థానికులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ ఆకట్టుకున్నారు. నిన్న కార్తీక మాసం సందర్భంగా కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేసిన రిషి సునక్.. నేడు భార్య అక్షతా మూర్తితో కలసి బెంగళూరులోని థర్డ్ వేవ్ కాఫీ షాప్లో కాఫీ డేట్ను ఆస్వాదించారు. ఇద్దరూ టేబుల్ వద్ద కాఫీని ఎంజాయ్ చేస్తూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కనిపించారు.
ఆ సమయంలో కాఫీ షాపుకు వెళ్లిన స్థానికులు రిషి సునాక్ జంటను చూసి థ్రిల్ అయ్యారు. వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్గా మారాయి.
కాగా, రిషి సునాక్ 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధాన మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో రిషి సునాక్ పార్టీ ఓటమి చవి చూసింది. ప్రతిపక్ష నాయకుడిగా క్రియాశీలకంగానే ఉన్నారు.

# ఉగ్రమూకలను ఏరి పారేస్తాం

● ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి గొప్ప వ్యూహం ● ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటు చేశాం ● ఎలా దాడి చేసినా తిప్పి కొట్టి ఏరేస్తాం ● యువ అధికారులకు అత్యున్నత టెక్నాలజీతో శిక్షణ ● యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా



ఢిల్లీ: ఉగ్రవాదాన్ని ఏరివేయడానికి మోడీ సర్కార్ ఎంతో కృషి చేస్తోందని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. అందుకు గొప్ప వ్యూహంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024' ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తోంది. అంతర్గత భద్రత కోసం సరిహద్దుల వద్ద ఇప్పటివరకు 36 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారందరికీ నివాళులర్పిస్తున్నా. దేశం తరపున వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఉగ్రవాద కార్యకలాపాల కట్టడి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' నినాదంతో ముందుకెళ్తోంది. ప్రస్తుతం ప్రపంచం అంతా ఈ విధానాన్నే అనుసరిస్తోంది" అని అమిత్ షా పేర్కొన్నారు. "ఉగ్రవాదంపై పోరాడేందుకు బలమైన వ్యవస్థను ఏర్పాటుచేశాం. అయితే.. ఉగ్రవాదులు ఎలా దాడి చేసినా దాన్ని మనం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకు యువ అధికారులకు అత్యున్నత సాంకేతిక నైపుణ్యం అవసరం. భవిష్యత్తుల్లో వారి శిక్షణలోను దీన్ని భాగం చేస్తాం. ఉగ్రవాదంపై పోరాడేందుకు కేంద్ర మంత్రిత్వశాఖ మరో అడుగు ముందుకువేస్తోంది. జాతీయ ఉగ్రవాద నిరోధక విధానాన్ని, మరింత బలమైన వ్యూహాన్ని తీసుకువస్తాం" అని తెలిపారు.

# భూటాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో ముందడుగు

● భూటాన్ ప్రధాని, అసోం గవర్నర్ తో కలిసి దరంగా వద్ద 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ● పొరుగుదేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేసుకోవాల్నదే భారత్ అభిమతమన్న కేంద్ర మంత్రి ● చెక్ పోస్ట్ తో పొరుగుదేశాలతో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్న బండి సంజయ్ ● లాజిస్టిక్ ఖర్చులు కూడా ఆదా అవుతాయని పేర్కొన్న కేంద్ర మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత్ భూటాన్ దేశాల మధ్య మధ్య నేడు చారిత్రక పరిణామం చోటు చేసుకుంది. అసోంలోని దరంగా వద్దనున్న భూటాన్ సరిహద్దులో 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభమైంది. భూటాన్ ప్రధానమంత్రి శెరింగె తోబ్గే, అసోం గవర్నర్ ఆచార్య లక్ష్మణ్ ప్రసాద్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా చేతుల మీదుగా కొద్దిసేపటి క్రితం 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్" ప్రారంభమైంది. ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు వల్ల ఇరు దేశాల ప్రజల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. చెక్ పోస్టు ఏర్పాటుతో భారత్ కు లాజిస్టిక్ ఖర్చుల భారం చాలా మేరకు తగ్గనుంది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు మరింతగా పెరగనున్నాయి. వ్యాపార, వాణిజ్య, సేవా కార్యకలాపాలను సులభతరం కానుంది. ఈ చారిత్రాక పరిణామం నేపథ్యంలో అసోంలోని దరంగా వద్ద ఏర్పాటు చేసిన 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు' ప్రారంభ కార్యక్రమంలో కొద్దిసేపటి క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ... 'ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్' ప్రారంభంతో భారత్, భూటాన్ దేశాల బహుళ సంబంధాన్నిమరింత సన్నిహితం చేయడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలలో ప్రామాణికత ఏర్పడిందన్నారు. భారత-భూటాన్ సంబంధాలు పరస్పర గౌరవం, సాంస్కృతిక సౌభ్రాతృత్వం, గొప్ప విశ్వాసం పైన నిర్మించబడ్డాయన్నారు. ఇరుదేశాల మధ్య స్నేహం, సహకారం, సామాజికత మన భాగస్వామ్యానికి ప్రబల సాక్ష్యమని పేర్కొన్నారు. ఇరు దేశాల భాగస్వామ్యం సహకార భద్రతా పునాదులు. నీటి వనరులు, విద్యుత్ ఉత్పత్తి, సమాచార, ఆరోగ్యం, సాంస్కృతిక మార్పిడి, వ్యవసాయం, అంతరిక్ష పరిశోధన మరియు విద్య వంటి కీలక రంగాలకు విస్తరించిందన్నారు. ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటువల్ల రవాణా, వాణిజ్య తోడ్పాటు అందించడం మాత్రమే కాకుండా పొరుగున ఉన్న దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలన్న భారత్ దృష్టికోణానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. హెూంశాఖ పరిధిలోని ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సరిహద్దుల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునిక మౌలిక వసతులు కూడా అందిస్తుందన్నారు. అట్లాగే ప్రయాణికులకు, వ్యాపారులకు సౌకర్యవంతమైన, భద్రత, సమర్థవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తోందన్నారు. దరంగా ఇమ్మిగ్రేషన్ చెక్ పోస్ట్ ద్వారా పొరుగు దేశాలతో ఆర్థిక సహకార, సామాజిక సంబంధాల్లో నూతన అవకాశాలను సృష్టించేందుకు అవసరమైన డిజిటల్ మార్గాలను అన్వేషిస్తోందన్నారు. సరిహద్దుల వ్యాపారంలో విప్లవాత్మక మార్పులకు, భద్రతను పెంచడానికి అత్యాధునిక వనరులను ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సమకూర్చిందన్నారు. అట్లాగే ల్యాండ్ పోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్లైన్ పార్కింగ్ రిజర్వేషన్, ఆటోమేటెడ్ స్టోరేజ్, సులభతర నియంత్రణ అనుమతులు వంటి సౌకర్యాలతో ల్యాండ్ పోర్ట్ కార్యకలాపాలను డిజిటైజ్ చేస్తుందన్నారు. ఇది కేవలం ఆపరేషనల్ సమర్థతను పెంచేదే కాకుండా, సరకు మరియు ప్రయాణికుల భద్రతను కూడా మెరుగుపరుస్తోందన్నారు. ల్యాండ్ పోర్ట విస్తరణ కేవలం రోడ్డు మార్గం వరకు పరిమితం కాదన్నారు. మల్టీమోడల్ కనెక్టివిటీకి మార్గం సుగమమైందన్నారు. రైల్వే, అంతర్రాష్ట్ర జలమార్గాలను రోడ్డుకు కనెక్ట్ చేసి పొరుగుదేశాలతో మరింత వాణిజ్య సామర్థ్యాన్ని పెంపొందించడమే ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యమన్నారు. భవిష్యత్తులో భూమి, రైల్వే, జలమార్గాలను కలిపి సరిహద్దుల మధ్య సరకు, సేవలు నిరంతరం కొనసాగేలా మద్దతు ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. దీనివల్ల లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గుతాయన్నారు. 2030 నాటికి లాజిస్టిక్స్ పర్ఫార్మెన్స్ ఇండెక్స్లో ప్రస్తుత టాప్ 25 దేశాల జాబితాలో చేరాలన్న ప్రభుత్వ విజన్ కు కూడా నేటి కార్యక్రమం బలాన్ని ఇస్తుందన్నారు.

# అమెరికా ఇక తప్పులు సరిదిద్దుకోవచ్చు



టెల్ అవీవ్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ గెలవడంపై ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. మునుపటి తప్పులను సమీక్షించుకునేందుకు అమెరికాకు ఇదో అవకాశంగా పేర్కొంది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయి పేర్కొన్నారు. గతంలో అమెరికా ప్రభుత్వ విధానాలతో తమకు చాలా చేదు అనుభవాలు ఉన్నాయని ఎస్మాయిల్ వెల్లడించారు. ఈ సందర్భంగా మునుపటి తప్పుడు విధానాలను సమీక్షించడానికి ఇది మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ఫలితాలకు ముందు ఆ ఎన్నికలు అసంబద్ధమైనవిగా ఇరాన్ పేర్కొంది. 'అమెరికా అధ్యక్ష ఎన్నికలతో మాకు ప్రత్యేకంగా ఒరిగేదేమీ ఉండదు. అధ్యక్షులు మారినంత మాత్రాన విధానాలు పెద్దగా మారవు. మేం ఇప్పటికే ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాం' అని అధ్యక్షుడు పెజెష్కియాన్ అధికార ప్రతినిధి ఫతేమే మొహజెరానీ వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా.. ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధించడంతో ఇరాన్ కరెన్సీ విలువ భారీగా క్షీణించింది.

# నా భర్త గురించి పార్లమెంట్ లో మాట్లాడండి

రాహుల్ గాంధీకి యాసిన్ మాలిక్ భార్య లేఖ



ఢిల్లీ: తన భర్తకు న్యాయం చేసేవిషయంలో సహాయం చేయాలని కోరుతూ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కి లేఖ రాశారు. పాకిస్థాన్ జాతీయురాలైన ఆమె రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. "రాహుల్జీ.. యాసిన్ మాలిక్ కు తగిన అవకాశం ఇస్తే, జమ్మూకశ్మీర్లో శాంతిని నెలకొల్పడంలో ఒక శక్తిగా మారతాడు. ప్రస్తుతం నా భర్తతో వ్యవహరిస్తోన్న తీరు వేధింపులకు ఏ మాత్రం తీసిపోదు. ఆయనకు న్యాయం చేకూర్చడంలో మీ సహాయాన్ని కోరుతున్నాం" అని ఆ లేఖలో పేర్కొన్నారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారని, అది తీవ్ర పరిణామాలకు దారితీయకముందే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ అంశంపై పార్లమెంట్లో మాట్లాడాలని అడిగారు. దీనిపై భాజపా స్పందించింది. "తన భర్త గురించి భారత పార్లమెంట్లో మాట్లాడాలంటూ పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాది మాలిక్ భార్య రాహుల్కు లేఖ రాయడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు" అని విమర్శించింది.

**ఎవరీ ముషాల్..?:** ముషాల్ హుస్సేన్ మాలిక్ పాకిస్థాన్ దేశస్థురాలు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసింది. 2009లో యాసిన్ను వివాహం చేసుకుంది. అప్పటికి ఆమె వయసు 23 ఏళ్లు కాగా.. యాసిన్కు 42 సంవత్సరాలు. ముషాల్కు చిత్రకారిణిగానూ పేరుంది. ఆమె గీసిన కొన్ని చిత్రాలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం ముషాల్ 2014లో రెండుసార్లు భారత్కు వచ్చింది. ఆ తర్వాత తన వీసా రెన్యువల్ చేసుకోలేదు. 2019లో యాసిన్ అరెస్టు నేపథ్యంలో మళ్లీ వీసా కోసం దరఖాస్తు చేసుకుంది. వీరికి ఒక కుమార్తె ఉంది. కశ్మీర్ వేర్పాటువాదిగా యాసిన్ మాలిక్ ప్రస్తుతం తిహాడ్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చాడనే ఆరోపణలు నిరూపితం కావడంతో అతడికి శిక్ష పడింది.ముషాల్ గతంలో పాక్ ప్రధానికి ప్రత్యేక సలహాదారుగా పనిచేశారు.

# రణరంగంగా మారిన కశ్మీర్ అసెంబ్లీ

● తోపులాడుకుంటూ.. పిడిగుద్దులు ● ఎమ్మెల్యేల బాహాబాహీతో అసెంబ్లీలో యుద్ధ వాతావరణం ● పరస్పరం ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్న ఎమ్మెల్యేలు ● ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని తీర్మానం



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ లో ఆర్టికల్ 370 పునరుద్ధరణపై నేడు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులు చేసుకొన్నారు. నేడు కార్యక్రమాలు మొదలుకాగానే.. ఇంజినీర్ రషీద్ సోదరుడు, ఎమ్మెల్యే ఖుర్షీద్ అహ్మద్ షేక్ ఆర్టికల్ 370 పునరుద్ధరించాలనే బ్యానర్ను ప్రదర్శించగా, దీనిపై ప్రతిపక్ష భాజపా నేత సునీల్ శర్మ అభ్యంతరం తెలిపారు. దీంతో తీవ్ర గందరగోళం మొదలైంది. ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూసుకుపోయి పిడిగుద్దులతో దాడులు చేసుకొన్నారు. దీంతో రంగంలోకి దిగిన అసెంబ్లీ మార్షల్స్ దాడులకు దిగిన ఎమ్మెల్యేలను విడదీశారు. కొందరు భాజపా ఎమ్మెల్యేలను బయటకు పంపారు. ఈ ఘటనపై భాజపా నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే ఖుర్షీద్కు అనుకూలంగా స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్ సభను కొద్ది సేపు వాయిదా వేశారు.

**మూజువాణి ఓటుతో తీర్మానంః** 2019లో కేంద్రం తొలగించిన ఆర్టికల్ 370, 32ఎ ను పునరుద్ధరించాలని కోరుతూ పీడీపీ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ప్రత్యేక రాష్ట్ర హెూదాను కూడా ఇవ్వాలని కోరింది. బుధవారం కూడా జమ్మూకశ్మీర్కు ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలంటూ శాసనసభ తీర్మానం చేసింది. దీనిని కూడా భాజపా సభ్యులు వ్యతిరేకిస్తూ తీర్మానం కాపీలను చింపేశారు. ఈ ఘటనపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర రైనా స్పందిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు జాతి వ్యతిరేక శక్తులకు ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. 'కాంగ్రెస్ పాక్తో చేయి కలిపింది.. ఉగ్రవాదులతో చేయి కలిపింది' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

సుప్రీంకోర్టులో ఆసక్తికర సన్నివేశం

# ఏఐ టెక్నాలజీ పనితీరును పరీక్షించిన చీఫ్ జస్టిస్

● మరణశిక్షపై 'ఏఐ లాయర్'కు సీజేఐ ప్రశ్న ● భారత్ లో రాజ్యాంగబద్ధమేనని బదులిచ్చిన ఏఐ ● అత్యంత ఘోరమైన నేరాల్లో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇస్తుంది ● అరుదైన కేసుల్లో దీనిని విధిస్తారని జవాబిచ్చిన ఏఐ



ఢిల్లీ: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గురువారం ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఏఐ సాంకేతికత పనితీరును పరీక్షించారు. నేషనల్ జ్యుడీషియల్ మ్యూజియం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన..అక్కడ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఏర్పాటైన వర్చువల్ లాయర్తో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ ప్రశ్న సంధించారు. మరణశిక్ష రాజ్యాంగబద్ధమేనా..? అని సీజేఐ అడగ్గా.. "అవును. భారత్లో మరణశిక్ష రాజ్యాంగబద్ధమైనది. అత్యంత ఘోరమైన నేరాల్లో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇస్తుంది. అరుదైన కేసుల్లో దీనిని విధిస్తారు" అని ఆ ఏఐ లాయర్ బదులిచ్చారు. ఆ సమాధానం ప్రధాన న్యాయమూర్తిని మెప్పించింది. కళ్లజోడు, టై, కోటు ధరించిన అచ్చం న్యాయవాది రూపంలో ఉన్న ఆ ఏఐ లాయర్ వీక్షకులను ఆకట్టుకున్నారు. యంత్రాలు- వాటికి అందజేసిన సమాచారాన్నీ, అనుభవాన్నీ ఉపయోగించుకుని ఒక స్థాయి వరకూ ఆలోచిస్తాయి, సమస్యల్ని పరిష్కరిస్తాయి. డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ అనే విధానాలను అందుకు ఉపయోగించుకుంటాయి. ఏఐ సాంకేతికతతో ఫలానా పని చేసేలాగా కంప్యూటర్లకు శిక్షణ ఇవ్వవచ్చు. అందుకు అవసరమైన 'డేటా'ని అందించడమే మన పని. ఆ డేటా ఎంత ఎక్కువ ఉంటే అంత కచ్చితమైన ఫలితం ఉంటుంది. కృత్రిమమేధ సాయంతో యంత్రాలు ఇప్పుడు చదవగలవు, రాయగలవు, మాట్లాడగలవు... మనిషి చేసే ఎన్నో పనుల్ని అవి చేయగలుగుతున్నాయి కాబట్టి వాటికి ఆ పనులు అప్పజెప్పి మనుషులు అంతకన్నా పై స్థాయిలో... సృజనాత్మకత, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అవసరమైన పనులు చేసుకోవాలన్నది నిపుణుల సూచన.

మహారాష్ట్ర రాజకీయాల్లో

# అక్బరుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యల దుమారం

● ఎక్స్ వేదికగా స్పందించిన తెలంగాణ బీజేపీ ● అసదుద్దీన్ నీ తమ్ముడికి మీరు నేర్పిన సెక్యులరిజం ఇదేనా అంటూ ప్రశ్న ● అక్బరుద్దీన్ వ్యాఖ్యలు కుక్కతోక వంకర అన్న చందంగా ఉన్నాయని ఆగ్రహం ● బీజేపీ నేత నవనీత్ కౌర్ కౌంటర్



ముంబై: పోలీసులు హెచ్చరించినా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తీరు మారలేదని సెక్యులరిజం ముసుగులో ఆయన అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని తెలంగాణ బీజేపీ ఫైర్ అయింది. అసదుద్దీన్ నీ తమ్ముడికి మీరు నేర్పిన సెక్యులరిజం ఇదేనా అంటూ ప్రశ్నించింది. గతంలో అక్బరుద్దీన్ చేసిన '15 నిమిషాల' వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా 15 నిమిషాలు అని కోడ్ చేస్తూ ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన వ్యాఖ్యలు మహా పాలిటిక్స్ లో రచ్చగా మారాయి. దీంతో అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై టీ బీజేపీ గురువారం ఎక్స్ వేదికగా ధ్వజమెత్తింది. నాడు మారలేదు.. నేటికీ బుద్ధిరాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.
కాగా ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అక్బరుద్దీన్.. ఇప్పుడు టైమ్ 9:45 అవుతున్నదని ప్రచారం రాత్రి 10 గంటల వరకు చేసుకోవచ్చుఅని అక్బరుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఇంకా 15 నిమిషాలు మిగిలి ఉందని పదే పదే చెప్పారు. ఓవైసీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు. అక్బరుద్దీన్ వ్యాఖ్యలు కుక్కతోక వంకర అన్న చందంగా ఉన్నాయని మండిపడింది. అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎంపీ, బీజేపీ నేత నవనీత్ కౌర్ కౌంటర్ ఇచ్చారు. చోటా ఓవైసీ హైదరాబాద్ నుంచి మాకు చెబుతున్నావ్.. మీ గడియారంలో పది కావడానికి ఇంకా 15 నిమిషాలు ఉందేమో కానీ నా గడియారంలో ఇంకా 5 సెకండ్లు మాత్రమే ఉందంటూ కౌంటర్ ఇచ్చారు. మీకు 15 నిమిషాలు పడుతుందేమో కానీ మాకు కేవలం 5 సెకండ్లు మాత్రమే చాలు అంటూ కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి వర్సెస్ మహా వికాస్ అఘాడి మధ్య ప్రచారం హెూరాహెూరీగా సాగుతున్న తరుణంలో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ రచ్చగా మారాయి. దీంతో ఈ వ్యవహారం రాజకీయంగా ఎలాంటి మలుపు తీసుకుంటుందో చూడాలి.

# ఇష్టానుసారం సోదాలు చేస్తారా ?

● వయనాడ్ పోలీసుల తీరుపై ప్రియాంక ఆగ్రహం ● మహిళల గదుల్లోకి పోలీసులు వెళ్లడం తప్పు ● స్పందించిన కేరళ ప్రభుత్వం ● విచారణ జరపాలంటూ పోలీసు అధికారులకు ఆదేశం



వయనాడ్: కేరళలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో పార్టీ మహిళా నేతలు ఉన్న గదుల్లోకి ప్రవేశించడం తప్పంటూ మండిపడ్డారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. వయనాడ్, పాలక్కాడ్లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్లోని ఓ హెూటల్లో ఉన్నారు. ఒక కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్తో లోపలికి ప్రవేశించారు. ఇదంతా సీసీటీవీలో రికార్డు కావడంతో అనుమానాలకు దారి తీసింది. ఎన్నికల వేళ నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. సోదాలు నిర్వహించేందుకు పోలీసులు హెూటల్కు వెళ్లారు. దీనిపై తాజాగా స్పందించిన ప్రియాంక గాంధీ.. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. "సోదాల పేరుతో అర్ధరాత్రి వేళ మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం చాలా పెద్ద తప్పు.
పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది" అని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. మరోవైపు.. దీనిపై భాజపా స్పందిస్తూ.. హెూటల్ నుంచి నల్లధనాన్ని తరలించేందుకు కాంగ్రెస్కు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని తీవ్ర ఆరోపణలు చేసింది. కాగా.. కేరళలో కల్పతి రథోత్సవం ఉత్సవాల సందర్భంగా పాలక్కాడ్లో జరగాల్సిన ఉప ఎన్నికలను ఈసీ వాయిదా వేసింది. నవంబరు 20న ఎన్నిక జరగనుంది.

# వ్యాపారాలకు వ్యతిరేకిని కాదు

● గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తా ● వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది ● కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



ఢిల్లీ: తాను వ్యాపార వ్యతిరేకిని కాదని, కేవలం గుత్తాధిపత్యాన్ని వ్యతిరేకిస్తానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తనను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందన్నారు. "ఓ విషయంపై స్పష్టతనివ్వాలని అనుకుంటున్నా. భాజపాలోని కొందరు వ్యక్తులు నన్ను వ్యాపార వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నారు. ఉద్యోగాల కల్పన, వ్యాపారానికి, ఆవిష్కరణలకు, పోటీతత్వానికి మద్దతు ఇస్తా. నేను వ్యాపార వ్యతిరేకిని అస్సలే కాదు. గుత్తాధిపత్యానికి, మార్కెట్ నియంత్రణ శక్తులకు వ్యతిరేకం. కేవలం వేళ్ల సంఖ్యలో వ్యక్తులు ఆధిపత్యం చెలాయించడానికి విరుద్ధం. మేనేజిమెంట్ కన్సల్టెంట్గా నా కెరీర్ను ప్రారంభించా. వ్యాపార విజయానికి అవసరమైన అంశాలను అర్థం చేసుకోగలను" అని పేర్కొంటూ
సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ఓ వీడియో పోస్టు చేశారు. దేశంలో కొందరు వ్యాపారవేత్తలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఇటీవల ఓ ఆంగ్ల వార్తా పత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ పేర్కొన్నారు. మార్కెట్ను నియంత్రిస్తున్న అటువంటి శక్తుల వల్ల అనేక వ్యాపారాలు క్షీణించాయని, ఉద్యోగాల సృష్టి కూడా కష్టమయ్యిందని అభిప్రాయపడ్డారు. అనేకమంది యువ వ్యాపారవేత్తలు ఇటువంటి గుత్తాధిపత్యాన్ని చూసి భయపడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. దీనిపై భాజపా నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో రాహుల్ దీనిపై క్లారిటీ ఇచ్చారు.

# కర్ణాటకలో వక్ఫ్ భూముల పంచాయితీ

బెంగళూరు: కర్నాటకలోని వక్ఫ్ భూముల వివాదం నేపథ్యంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్పర్సన్ జగదాంబికా పాల్ హుబ్లీలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అంతేకాకుండా.. ఫిర్యాదులను కూడా స్వీకరించారు. వక్ఫ్ బోర్డు రైతుల భూ ఆక్రమణలపై విచారణ జరిపేందుకు రాష్ట్రానికి వచ్చినట్లు జగదాంబిక పాల్ తెలిపారు. అయితే.. జగదాంబిక పాల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రభుత్వం మండి పడుతోంది. ఈ సందర్భంగా డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.కర్ణాటకలోని హుబ్బళ్లి, విజయపురాలో రైతుల సాగు భూములు వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తూ నోటీసులు జారీ చేయడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులను ఉపసంహరించుకున్నప్పటికీ.. బీజేపీ మాత్రం ఆగ్రహం వ్యక్తంచేస్తోంది.. తరతరాలుగా రైతులు సాగుచేసుకుంటున్న భూములపై వక్ఫ్ బోర్డు నోటీసులు పంపడం పట్ల కర్ణాటక బీజేపీ వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి ఫిర్యాదు చేసింది.. దీంతో వక్ఫ్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్పర్సన్ జగదాంబికా పాల్.. గురువారం కర్నాటకలో పర్యటించడంతో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి.. వాస్తవానికి.. మొదట బోర్డు భూములను వక్ఫ్ ఆస్తిగా ప్రకటించింది.

# కెనడాలో దాడిని ఖండించిన రవిశంకర్



ఢిల్లీ: కెనడాలోని హిందూ దేవాలయంపై జరిగిన దాడిని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ ఖండించారు. భిన్న సంస్కృతులకు నెలవైన కెనడా వంటి దేశంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. హిందూ దేవాలయంపై దాడులకు పాల్పడిన వారు కోట్లాది మంది హిందువుల మనోభావాలతో పాటు సిక్కు మతాన్ని, సిక్కు గురువులను కూడా అవమానిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆలయాల రక్షణకు, సనాతన ధర్మాన్ని కాపాడేందుకు సిక్కు మతానికి 10 మంది గురువులు తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. అలాంటి వారి త్యాగాలను కొందరు వ్యక్తులు చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# జోరుగా బిజెపి మెంబర్ షిప్ డ్రైవ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతో కృషి చేస్తుందని భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు, గురువారం అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివేక్ నగర్ బస్తీ నందు నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంతారావు హాజరై సభ్యత్వ నమోదు తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా జరుగుతుందని, భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు, కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేసామని నిర్ణీత సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, 88 00 00 2024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా వచ్చే లింక్ లో వివరాలు జతపరచి బీజేపీ సభ్యత్వం సులువుగా పొందవచ్చని తెలిపారు, ఒకవేళ స్మార్ట్ ఫోన్ లేకుంటే, స్థానిక బీజేపీ కార్యకర్త అందించే పేపర్ ఫాంలో సమాచారాన్ని నింపి పార్టీ సభ్యులుగా పొందే సదుపాయం ఉందని తెలిపారు. మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి మద్దతుగా ప్రతిఒక్కరూ భాజపా సభ్యులుగా చేరాలని..దేశంలో బిజెపి నాయకత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, చందు, సాయి, లహరి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన సర్వేలో

# మనం దేశానికి దిక్సూచి

- హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్ మున్సిపాలిటీలో రేషన్ షాపులు పెరిగేలా చర్యలు తీసుకుంటాం
- బుడగ జంగాల కాలనీకి అవసరమైన రోడ్లు మంజూరు చేస్తం
- బుడగ జంగాల కాలనీ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం పెట్టుకొని చౌరస్తా అభివృద్ధి చేస్తాం
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి
- అందరి సమక్షంలోనే లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ మున్సిపాలిటీలో 3,4,5,18 వార్డుల్లో ఒక్కో వార్డుకు 50లక్షల చొప్పున 2 కోట్ల రూపాయలతో రోడ్లు ,మురుగు కాలువల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని 20 మున్సిపల్ వార్డుల్లో 50 లక్షల చొప్పున ప్రతి వార్డులలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు 3,4,5,10 వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలిపారు. హుస్నాబాద్ లో రీడింగ్ రూమ్స్ పేరుతో అన్ని కులాలకు 45 లక్షల చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. బుడగ జంగాలకు కూడా ఇందిరమ్మ పేరు మీద కమ్యూనిటీ హల్ నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుడగ జంగాల కాలనీ వద్ద ఇందిరమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఆ చౌరస్తా ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. బుడగ జంగాల కాలని కి అవసరమైన రోడ్లు నిర్మిస్తామని అందుకు సంబంధించిన వాటి వివరాలు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో గాంధీ , అంబేద్కర్ ,నాగరం , కరీంనగర్ చౌరస్తా ల అభివృద్ధికి 50 లక్షల చొప్పున కేటాయించుకున్నామన్నారు. ఎల్లమ్మ చెరువు బండ్ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు టెండర్ ఐపోయి సిద్ధంగా ఉందనీ హుస్నాబాద్ లో పూర్తైన భవనాలు ఏసిపి, ఆర్డీవో , మార్కెట్ , లైబ్రరీ , మున్సిపాలిటీ, కరీంనగర్ 4 లైన్ల రహదారి మొదటి దశకు 75 కోట్లకు కేటాయించడం జరిగిందనీ,150 పడకల ఆసుపత్రి , సర్వాయి పాపన్న గౌడ్ టూరిజం అభివృద్ధి , మహాసముద్రం గండి అభివృద్ధి , ఆర్టీవో ఆఫీస్ స్థలం సేకరించడం జరిగింది.. స్టేడియం పనులు ఇలా అన్నిటికీ ఒకేసారి ప్రారంభించుకోవడానికి ముఖ్యమంత్రి లేదా ఉప ముఖ్యమంత్రి గారిని తీసుకొచ్చి ఫౌండేషన్ వేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ లో వర్షాలకు వరద నీరు ఇళ్లలోకి రాకుండా డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయడానికి ఒక ప్రణాళిక బద్దంగా ముందుకు పోతున్నామన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు చిరస్థాయిగా గుర్తుండేలా కార్యక్రమాలు చేపడుతున్నారు. వరి ధాన్యం కొనుగోలు ,పత్తి మార్కెట్ కేంద్రాలు ప్రారంభించుకున్నామని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడానికి ఇండస్ట్రియల్ ఎండీ తో కలిసి చౌటపల్లి వద్ద స్థల పరిశీలన చేశామని దాని వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఏదైనా సలహాలు సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఒక రోల్ మోడల్ గా దేశానికి దిక్సూచి లాగ కుల గణన సర్వే జరుగుతుందనీ ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ సర్వే ఎక్స్ రే మాదిరి సమాజం లో ఉన్న రుగ్మతలు తేడాలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో ఎన్యుమరేటర్స్ తో కలిసి ఇంటికి స్టిక్కరింగ్ వేశారు. సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే కి ప్రజలంతా సహకరించాలని కోరారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 10 లక్షల ఆరోగ్య శ్రీ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ ఇస్తున్నామని ఎవరికైనా రాకపోతే అధికారులను సంప్రదించాలన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. వ్యవసాయానికి సంబంధించి 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పూర్తైందనీ. 2 లక్షల పైన ఉన్న వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైంది పైన డబ్బులు చెల్లిస్తే మిగిలినవి మాఫీ అవుతాయి త్వరలోనే దానికి సంబంధించిన విది విధానాలు వస్తాయన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2006 లో 8 రేషన్ షాపులు ఉంటే 2024 లో కూడా 8 ఉండడం దురదృష్టకరమన్నారు. ఎంత జనాభా కి ఎన్ని రేషన్ షాపులు ఉండాలని వివరాలు సేకరించాలనీ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో కొత్త రేషన్ షాపులు తీసుకొచ్చి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఎల్లమ్మ చెరువు, మున్సిపల్ కార్యాలయం, లైబ్రరీ బిల్డింగ్, మరియు ఓవర్ అల్ వర్క్ వార్ పుట్టింగ్ లో పూర్తి చేసి ప్రజలకు మంచి సౌకర్యాలు అందించాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మంచి సంకల్పంతో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో పగడ్బందీగా చేపట్టామనీ తెలిపారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే ఎన్యూమారేటర్ అధికారులకు వివరాలు పూర్తిగా అందించాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 36 వేల ఇండ్లు ఉన్నాయనీ గ్రామలు, పట్టణాలలో సర్వే కోసం ప్రత్యేకంగా అధికారులను నియమించామనీ, నవంబర్ చివరి వరకు సర్వే పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న , వైస్ చైర్మన్ ఐలేని అనిత, సిద్దిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ , కౌన్సిలర్లు ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## నంద్యాలను ఆదుకోండి-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్లలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా (ఆన్ లైన్) ద్వారా 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడ్డ నంద్యాల జిల్లాకు మీ సహాయ, సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబును కోరారు. నాపరాతి పరిశ్రమలు అధికంగా ఉన్న బేతంచెర్ల ప్రాంతంలో నిత్యం విద్యుత్ లోవోల్టేజ్ సమస్య, కరెంటు కోత అధికంగా ఉండడం వల్ల నాపరాతి పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు ఇబ్బంది పడేవారన్నారు. 2018-2019 లో మీ చేతుల మీదుగా ఈ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారన్నారు. గత ఇదేళ్ళ వైసీపీ పాలనలో నిర్లక్ష్యం కాబడ్డ ఈ సబ్ స్టేషన్ కు మళ్ళీ మీరు ముఖ్యమంత్రిగా అయిన వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి మీ చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విద్యుత్ కష్టాలు తొలగించిన మీకు బేతంచెర్ల ప్రాంతం రుణపడి ఉంటుందని సీఎం చంద్రబాబుకు ఎంపీ బైరెడ్డి శబరి చెప్పారు.

## బీసీ కులగణనను వ్యతిరేకించే పార్టీలు బీసీ ద్రోహులే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో ప్రారంభమైన సమగ్ర కులగనన సర్వేలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాదులోని కాచిగూడ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా సమగ్ర కుల గణన జరుగుతున్న దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీ వలె బిజెపి టిఆర్ఎస్ పార్టీలు కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు కులగణకు బేషరతుగా మద్దతు ప్రకటించి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కులగణనలో ఆయా పార్టీల భాగ స్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన జిఓ విడుదలై సమగ్ర కులగలను సర్వే ప్రారంభమైన కూడా నేటి వరకు బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, కిషన్ రెడ్డిలు కులగణన పై మాట్లాడకుండా ఎన్ని రోజులు మౌనం వహి స్తారని, కులగననకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి తమ విధాన నిర్ణయాన్ని ఆయా పార్టీలు ఎందుకు ప్రకటించడం లేదని ఆయన ప్రశ్నించారు. బీసీ కులగననకు వ్యతిరేకమైన పార్టీ లను బీసీ ద్రోహులుగా ప్రకటించి వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీ లు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మురళి కృష్ణ , పండరినాథ్, సూర్యనారాయణ, జానయ్య మరియు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జన గణనలో కులగణన చేపట్టాల్సిందే



పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టాలని భారీ ప్రదర్శన

70 కోట్ల బి.సిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ యుండదా?

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జన గణనలో కులగణన చేపట్టాలని పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ/ ఎస్టీ బి.సి లకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . రాజ్యాధికారంలో వాటా పంచకుండా బీసీలకు ఎన్ని రోజులు అన్యాయం చేస్తారని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి అఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 సం.రాలుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. చివరకు కులగణన చేసి బీసీల జనాభా కూడా లెక్కించడానికి ఈ అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని భయపడుతున్నారు. ప్రజలకు, కుక్కలకు, ఇతర జంతువులకు లెక్కలు ఉన్నవి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవన్నారు. బీసీలకు కేంద్రస్థాయిలో ఒక్క స్కీము కూడా లేదు. కాలేజీ కోర్సుల్లో చదివే విద్యార్థులకు ఫీజులు కూడా మంజూరు చేయడం లేదు. భారతదేశం అగ్ర దేశంగా తయారవుతుందని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు చదువుకునే పేద పిల్లలకు ఫీజులు కూడా కట్టే స్థితిలో లేదన్నారు. రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు ఏయే రంగాలాలో అన్యాయం జరిగిందో చూద్దాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలి. కానీ మనదేశంలో 56 శాతం జనాభా కలిగిన బీసీలకు ఇంతవరకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా ఈ కులాలను అణచిపెట్టారు. ప్రపంచంలో అణచివేతకు వివక్షకు గురైన అన్ని వర్గాలకు, అన్ని రంగాలలో వాటా ఇచ్చి ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చేశారు. కానీ మనదేశంలో పీడిత కులాలను ఇంకా అంది వేయడానికి చూస్తున్నారు తప్ప అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రాజకీయ రంగంలో బి.సి ల ప్రతినిత్యం 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బి.సి లకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలుపుతునాయి 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సభ్యులు లేరు. అలాగే ప్రస్తుత లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే యున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి ఇ ఎక్కడ కనిపిస్తుంది. తెలంగాణ లో 119 ఎమ్మెల్యేలు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉండగా 18 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. ఆంధ్రప్రదేశ్ 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా బీసీ 40 మంది దాటడం లేదు

# తిరుమల కొండపై మళ్లీ వెలుగులు

- రాజకీయాలకు కేంద్ర బిందువైన తిరుమల
- కొత్త పాలకవర్గం ముందున్న సమస్యలు
- వివాదరహితుడైన చైర్మన్ పాలనపై సర్వత్రా ఆసక్తి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః గత ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేసిన నాటి నుంచి తిరుమల రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రపంచంలోనే పెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా ఫరిఢ విల్లుతున్న తిరుమల ప్రతిష్టపై ఒక్కసారిగా సందేహాలు వ్యక్తం అయ్యాయి. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలోనే కల్తీ ఆవు నెయ్యి కలిసిందనే ఆరోపణలు నిజమే అయితే అక్కడ ఇంతకు మించి ఎన్నోఘోరాలు జరిగే అంటాయనే అభిప్రాయం సర్వత్రా వినపడింది. ఈ పరిస్థితుల్లో టీటీడీ పాలకవర్గ నియామకం జరిగింది. సభ్యుల మాటెలా ఉన్నా పాలకవర్గ చైర్మన్ విధి నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఛైర్మన్ గా పగ్గాలు చేపట్టిన టీవీ 5 ఛైర్మన్ బిఆర్ నాయుడుకి ఈ పదవి కత్తి మీద సాము వంటిదే అనడంలో సందేహం లేదు. స్వతహాగా వివాదరహితుడైన బిఆర్ ఐదువేల కోట్ల రూపాయల బడ్జెట్ 80 కి పైగా విభాగాలు కలిగిన సంస్థకు, ప్రతినిత్యం విఐపి ల సందడి, రోజుకో పూజా విశేషంతో కూడిన అత్యంత ప్రతిష్ట కలిగిన సంస్థను ఎటువంటి లోపాలు లేకుండా చూడగలగాలి. తిరుమల ప్రపంచంలో అతిపెద్ద ఆదాయం కలిగిన రెండవ ధార్మిక సంస్థ. వాస్తవంగా ఇక్కడి ఉద్యోగులు, అధికారులు, కార్మికులలో ఎంతో అంకితభావం కలిగిన వారు ఉన్నారు. తిరుపతి ప్రజలకు కూడా టిటిడితో విడదీయరాని బంధం శతాబ్దాలుగా కొనసాగుతోంది. కుల మతాల కతీతంగా కొన్ని సాంప్రదాయాలు ఏర్పడి ఉన్నాయి. ఇక్కడి విద్యాలయాల్లో చదువుకోవడం ఉద్యోగులుగా కార్మికులుగా పనిచేయడం, టిటిడి అనుబంధ పరిశ్రమలు, సంస్థలు, వ్యాపారాలలో ఉపాధి కలిగి ఉండటం ఇక్కడి అదనపు అంశాలు. టీటీడీ లేని తిరుపతిని ఊహించలేము. కరోనా సమయంలో తిరుపతికి యాత్రికులు రాకపోవడంతో దీనిపై ఆధారపడిన ప్రజలు అల్లాడిన తీరు దీనికో ఉదాహరణ. తప్పులు చేస్తే ఎంతటి పెద్దవారినైనా ప్రశ్నించగలిగే భక్తి భావంతో కూడిన అధికారుల సంఖ్య కూడా టిటిడిలో ఎక్కువే. బయట జరిగే వివాదాలు, రాద్ధాంతాలతో ఇక్కడి ఉద్యోగులకు, తిరుపతి ప్రజలకు ఏమాత్రం సంబంధం ఉండదు. వెంకన్న స్వామిని అడ్డం పెట్టుకొని దేశమంతటా లబ్ది పొందాలన్నా స్వార్థపూరిత ప్రయోజనాలు కలిగిన శక్తులు తిరుమల పై కన్నేసి ఉన్నాయి. బిఆర్ నాయుడు అప్రమత్తంగా ఉండాల్సింది వీరి తోనే. తెలివైన వారు వివాదాల జోలికి వెళ్లకుండా టీటీడీలో ఉన్న ఉద్యోగులు, వెంకన్నను దర్శించే భక్తులు, తిరుపతి ప్రజల ఆదరాభిమానాలు పొందిన వారు తమ పాలనలో జయప్రదం అయ్యారు. వివాదం ముంగిట్లోకి తలదూర్చిన పెద్దలు ఎంతటి వారైనా ఇబ్బందులు పడిన సందర్భాలు గతంలో అనేకం చూశాం. టీటీడీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బలమైన వ్యక్తులతో బోర్డు ఏర్పడింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గాను పని చేసిన జస్టిస్ హెచ్ ఎల్ దత్తు లాంటి అత్యున్నత స్థాయి వ్యక్తి కూడా టీటీడీ బోర్డులో ఓ సభ్యుడుగా ఉండటం గతంలో ఎన్నడూ లేదు. కేంద్ర పెద్దలు తమ పెత్తనం సాగించు కోవడానికి ఇప్పటికే నిబంధనలు సైతం మార్చేసి తమ అనుయాయులను సభ్యులుగా చేర్చారు. గతంలో వివాదాలకు కేంద్రమైన వారు ప్రస్తుతం సభ్యులుగా ఉన్న విషయాన్ని బి ఆర్ నాయుడు విస్మరించడం లేదని భావించాలి. మీడియా సంస్థను నడిపినంత తేలికగా టీటీడీని నడపడం అంత సులువు కాదు. ఇప్పటివరకు మీడియా అధిపతిగా ఇతరులను విమర్శించడం ప్రశ్నించడం చూశాం. ఇప్పుడు తాను కూడా అతీతం కాదనే విషయాన్ని నాయుడు గ్రహించి ఉంటారు. తిరుమల కొండపై రాజకీయ దందా, దళారీల దందా, మీడియా దందా, పోలీసు దందా, జ్యుడీషరీ దందా, కార్పొరేట్ దందాలను అరికట్టడానికి, ఈ బోర్డు తగిన చర్యలు తీసుకుంటుందని అంతా ఆశిస్తున్నారు.

# దేవాదాయ శాఖలో త్వరలో 500 పోస్టుల భర్తీ

- దేశీయ రకం గోవులను పెంచేవారికి దేవాదాయ శాఖ తరపున 5 శాతం సబ్సిడీ
- త్వరలో దేవాలయ ట్రస్టు బోర్డుల నియామకాలు
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో నిరుద్యోగ సంభావన
- ప్రసాదాలు, అన్న ప్రసాద తయారీలో ఏ గ్రేడ్ సామాగ్రే వాడాలి
- దేవాలయాల్లో కావాల్సింది ఆధ్యాత్మిక చింత.. వ్యాపార ధోరణి కాదు
- ఆలయాల్లో ఓంకారాలు, దేవతా మూర్తుల వేద మంత్రోచ్ఛారణ నిరంతరం వినిపించాలి
- ఎన్నికల హామీల అమలులో అగ్రభాగంలో దేవాదాయ శాఖ
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయ రెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ క్యాడెర్లలోని అధికారులు, అర్చకులకు సంబంధించి 500 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గొల్లపూడిలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం రాష్ట్రంలోని దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాదాయ శాఖలో చాలా కాలంగా ఖాళీగా ఉన్న అర్చక విభాగం, పరిపాలనా పరమైన విభాగంలో సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేవాలయాలన్నీ పరిశుభ్రత, ఆధ్యాత్మికతలో కళకళలాడేట్లుగా అధికారులందరూ పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఆలయానికి ఒక చరిత్ర ఉందని దానిని కాపాడే విషయంలో నిర్లిప్తత ఉండకూడదన్నారు. కార్తీక మాసంలో నిర్దేశించిన ప్రాంతాల్లో చతుర్వేద సభలు నిర్వహించాలని, అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడచిన నాలుగు నెలల కాలంలో దేవాదాయ శాఖలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని, ఇంతవరకు దేవాదాయ శాఖ అంటే చాలా చిన్నదిగా భావించే అందరి భ్రమలను తొలగిస్తూ ఈ శాఖ ఎంతో గొప్పది అనే విధంగా పేరు సాధించామని, ఈ పేరు చిరకాలం నిలిచిపోయేలా అధికారులందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. 50 వేలకు పైబడిన ఆదాయం ఉన్న దేవాలయాల్లోని అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలు ఉండేలా నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తుకు తెస్తూ, దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరి సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి సంబంధించిన ఆర్డినెన్స్ త్వరలో జారీ అవుతుందన్నారు. నిర్దేశిత కాలపరిమితితో, స్పష్టమైన మార్గదర్శకాలతో సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ ను వెలువరిస్తామన్నారు. దసరా నవరాత్రుల సందర్భంగా కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన వేద సభలో వేదపారాయణం పండితులనే కాకుండా పామరులను కూడా ఉత్తేజితం చేసిందని, దానిని ఒక ప్రాంతానికే పరమితం చేయకుండా, వేద పఠనం విశిష్టత, వేద స్ఫూర్తి నలుదిశలా కొనసాగుతూ, దాని అర్థాన్ని తెలుసుకోవాలనే ఉత్సుకత అందరిలో వచ్చేలా చూడాలన్న లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలన్నిటా వేద సభలను నిర్వహించాలన్నారు. వేదాధ్యయనం చేసి, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వేద పండితులకు , యువగళం స్ఫూర్తితో సంభావన పేరుతో నెలకు 3 వేల ను అందించేందుకు ఉత్తర్వులు జారీ చేశామని, ఈ పథకం కింద గుర్తించిన సుమారు 600 మందికి త్వరలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ లబ్ధిని అందించనున్నామన్నారు. దేవాలయాల్లో ప్రసాదం, అన్న ప్రసాదం తయారీలో వినియోగించే సామగ్రిని అంతటినీ, ఏ గ్రేడ్ రకానివే వినియోగించేలా చూడటానికి, కేంద్రీకృత వ్యవస్థను తీసుకురానున్నామని,ఇందుకు సంబందించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. అంతే కాకుండా, ఆయా దేవాలయాల్లో పారిశుద్ధ్య పనులు, భద్రతా ఏర్పాట్లు, ఇతరత్రా మానవ వనరుల వినియోగంలో కుడా కేంద్రీకృత విధానాలు తీసుకుని వస్తున్నామన్నారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని ప్రదానమైన దేవాలయాన్నిటిలోనూ ప్రసాదం రుచి గతంలో కంటే మెరుగ్గా ఉందన్న ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ పడవద్దన్నారు. అవసరాలకు అనుగుణంగా ఆవు నెయ్యిని సరఫరా చేసేందుకు వీలుగా, దేశీయ గోవులను పెంచేందుకు ఆసక్తి చూపే వారికి దేవాదాయ శాఖ తరపున 5 శాతం సబ్సిడీని ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. అంతే కాకుండా ఆయా దేవాలయాలకు దాతలు వివిధ రూపాల్లో విరాళాలు ఇస్తుంటారని, వాటిపై దాతల పేర్లు తప్పకుండా ఉండేలా చూడటంతో పాటు, వారికి ఆలయాల్లో సముచిత గౌరవమిస్తే, మరింత మంది దాతలు ముందుకు వస్తారన్న విషయాన్ని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లందరూ గుర్తించుకోవాలన్నారు. అలాగే దాతలిచ్చిన విరాళాల వివరాలను ఎలక్ట్రానిక్ రూపంలో తప్పని సరిగా రికార్డు చేయాలన్నారు. ఆలయాల ఆస్తులు పరిరక్షణ చేయాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని, ఇప్పటికే వివిధ రకాలుగా కబ్జా అయిన వాటిపై సమగ్రంగా నివేదిక రూపొందించాలన్నారు. అలాగే కొంత మంది అధికారులు ప్రైవేటు వ్యక్తుల భూములను 22(ఎ) కింద గుర్తించినందువల్ల, ఆయా వ్యక్తులు నష్టపోతున్నారని, దీనిని దేవాదాయ శాఖ అధికారులతో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని, జిల్లా కలెక్టర్ ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆలయంలోనూ ఆయా దేవతా మూర్తుల, నామ స్మరణ క్రమం తప్పకుండా జరిగేలా ఆలయం విశిష్టతను కాపాడాలని మంత్రి వివరించారు. పర్యాటక శాఖ తో సమన్వయం చేసుకుంటూ త్వరలోనే టెంపుల్ టూరిజం ను అభివృద్ధి చేస్తామని, ఇందుకోసం నియమించిన మంత్రివర్గ ఉప సంఘం సమావేశం కూడా త్వరలోనే నిర్వహించనున్నామన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, అదనపు కమిషనర్లు చంద్రకుమార్, రామచంద్రమోహన్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**ఎక్స్‌ట్రార్డినరీ**
**అధికారం ద్వారా ప్రచురించబడింది**

నెం. జి/998/2024 తేది: 16-10-2024
నెం.29/2024 తేది: 16-10-2024

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19 (1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) నుసరించి)

**ఫారం VII రూఢీ ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)**

ఈదిగువ నిర్దిష్ట పరిచిన వనపర్తి జిల్లా పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామాము పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.04.14 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అవసర నిమిత్తం భూమి సేకరించనైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

కావున వనపర్తి జిల్లా పానగల్ మండలం గోప్లాపూర్ గ్రామము విస్తీర్ణము ఎ. 04-14 గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమై నదున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర.సంఖ్య | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం ఎ.గు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు | చెట్లు మరియు ఇతర నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 38 | ప్రభుత్వ | మెట్ట | 00.17 | గోలల్దుల బాలరాజు తండ్రి బాలయ్య | లేవు |
| | | | | 00.16 | మిద్దె చిట్టి బాబు తండ్రి బాలయ్య | లేవు |
| | | | | 00.07 | మిద్దె మనేలు తండ్రి బాలయ్య | లేవు |
| | | | | 00.05 1/2 | మనిగిల్ల భారతమ్మ భర్త తిరుపతయ్య | లేవు |
| | | | | 00.05 1/2 | మిద్దె రాజు తండ్రి బాలస్వామి | లేవు |
| | | | | 00.07 | మిద్దె భిచన్న తండ్రి బాలాస్వామి | |
| 2 | 35 | ప్రభుత్వ | మెట్ట | 00.15 | మిద్దె రామచంద్రయ్య తండ్రి మిద్దె రాములు | లేవు |
| | | | | 00.15 | మిద్దె ఆంజనేయులు తండ్రి మిద్దె బాలాస్వామి | లేవు |
| | | | | 00.02 | చాకలిడొకయ్య & శ్రీను తండ్రి నరసింహ | లేవు |
| | | | | 00.16 | నీలం నరసింహ & కృష్ణయ్య తండ్రి కుర్మన్న | లేవు |
| | | | | 00.12 | నీలం చిన రాయుడు తండ్రి నీలం గుటాలయ్య | లేవు |
| | | | | 00.15 | నీలం శ్రీనివాస్ తండ్రి చెనయ్య | లేవు |
| | | | | 00.15 | నీలం రవీందర్ తండ్రి కుర్మయ్య | లేవు |
| | | | | 00.05 | నీలం వెంకట్రాముడు తండ్రి కుర్మయ్య | లేవు |
| | | | | 00.04 | వటేలు కసాన్న తండ్రి నరసింహ | లేవు |
| 3 | 28 | పట్టా | మెట్ట | 0.04 | పుట్ట దేవమ్మ భర్త భంగారయ్య | లేవు |
| | | | | 00.04 | వట్టెలు కసాన్న తండ్రి నరసింహ | లేవు |
| | | | | 00.09 | 1) వట్టెలు దానయ్య, 2) వట్టెలు శివుడు 3) వట్టేలు శాంతయ్య 4) వట్టేలు శ్రీను తండ్రి చిన్న బాలయ్య | లేవు |
| | | | | | వట్టేలు వెంకటమ్మ భర్త వట్టేలు బాలాస్వామి | లేవు |
| | మొత్తము | | | 4.14 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30 / 2013 క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయునైనది.

భూ సేకరణ చట్టం 30 / 2013 సంబందింత ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 50 (జె. ఏ & ఎల్.ఎ) రెవిన్యూ శాఖా తెలంగాణ రాష్ట్రము తేది 09-12-2014 ప్రకారం ఇండ్లు మరియు భూ సేకరణ వలన నిర్వాసితులు కాబడిన కుటుంబాలకు పునరావాసము మరియు వారిని యధాస్థితికి తీసుకురావడానికి వారికి లబ్ది చేకూర్చడం జరుగుతుంది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లెట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్‌కు నిర్మాణము లకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టర్, (భూసేకరణ), ఆర్.ఎల్.ఐ.ఎస్.పి-2 పెబ్బేర్, హెడ్ క్వార్టర్ ఐ.డి.ఓ.సి, వనపర్తి గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-2, పెబ్బేరు
సం/ అదనపు కలెక్టర్, వనపర్తి
సం/ జిల్లా కలెక్టర్, వనపర్తి

DIPR.Ro.No.345/LA-PP/ADVT/PUB/2024-25

# అనుకున్నది సాధించిన పెద్దన్న

## అమెరికా అధ్యక్ష పీఠం అధిరోహించనున్న ట్రంప్

## ట్రంప్ విజయంతో విశ్వశాంతి షురూ అంటున్న పలు దేశాలు


AFP

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. పోగొట్టుకున్న చోటే వెతుక్కోవాలనే నానుడి ట్రంప్ విజయానికి సరిగ్గా సరిపోతుంది. నాలుగేళ్ల కిందట ఎన్నికల్లో ఓడిపోయినా పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడి అనుకున్నది సాధించారు. దీంతో 131 సంవత్సరాల కిందట రికార్డును తిరగరాశారు. 1892లో రెండోసారి ఓడిపోయి నాలుగేళ్ల విరామం తర్వాత ఎన్నికైన గ్రోవర్ క్లీవ్లాండ్ సరసన చేరారు. ఆయన తర్వాత అమెరికా అధ్యక్షుడిగా విరామం తర్వాత మళ్లీ ఎన్నికయ్యింది ట్రంప్ మాత్రమే. . "ట్రంప్ గెలిస్తే భారతదేశానికి లాభం.. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులకు మాత్రం నష్టం" అన్న అభిప్రాయం చాలామందిలో నెలకొంది. ఈ పరిస్థితుల్లో ట్రంప్ విజయం భారత్కు వరమా లేక శాపమా అన్న విశ్లేషణ చాలా అవసరం. ముందుగా సానుకూలాంశాలను ఓ సారి పరికిస్తే...**

రియల్ ఎస్టేట్ దిగ్గజం ఫ్రెడరిక్ ట్రంప్, మేరీ దంపతుల నాలుగో సంతానమైన డొనాల్డ్ ట్రంప్ 1946 జూన్ 14న న్యూయార్క్ శివార్లలోని క్వీన్స్లో జన్మించారు. తోటి విద్యార్థులతో ట్రంప్ ప్రవర్తన సరిగా లేకపోవడంతో 13 ఏళ్ల వయసులో సైనిక అకాడమీలో తండ్రి చేర్పించారు. ఇది ట్రంప్ జీవితాన్ని మలుపు తిప్పింది. దీని గురించి ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సైనిక అకాడమీకి వెళ్లినప్పుడు జీవితంలో తొలిసారి వేరొకరు నా చెంప చెళ్లుమనిపించారని,ఇది నేను ఊహించలేదన్నారు. ఉద్వేగాలకు దూరంగా ఉండటం తండ్రి నుంచే నేర్చుకున్నానని, ఆయన ఆయనే స్ఫూర్తి అని చెబుతుంటారు. డెమొక్రాట్ నేత గ్రోవర్ క్లీవ్లాండ్ 1884 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి 1885-89 మధ్య అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన రెండోసారి పోటీచేసి త్రుటిలో ఓడిపోయారు. మళ్లీ 1892 ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుని.. 1893లో పీఠాన్ని అధిష్ఠించారు. అప్పటికి మొత్తం 444 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు ఉండగా.. క్లీవ్లాండ్ 277 ఓట్లతో ఘన విజయం సాధించారు. కాగా, అమెరికా చరిత్రలో ఇప్పటి వరకు ఒక్కరు మాత్రమే నాలుగుసార్లు వరుసగా అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు. ఫ్రాంక్లిన్ డి.రూజ్వెల్ట్ రెండో ప్రపంచ యుద్ధంలాంటి రాజకీయ పరిస్థితుల కారణంగా 1932, 1936, 1940, 1944 ఎన్నికల్లో ఆయన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

### రాజకీయ జోక్యం

భారత్లో ప్రజాస్వామ్యం, మత స్వేచ్ఛ గురించి అమెరికా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటుంది. కానీ ట్రంప్ హయాంలో అలాంటి జోక్యమేదీ కనిపించలేదు. ఆయన అధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. పైగా మోదీ-ట్రంప్ మధ్య వ్యక్తిగత స్థాయిలో కూడా మంచి సంబంధాలున్నాయి. గత ఎన్నికల్లో ట్రంప్ కోసం మోదీ అమెరికాలో పరోక్షంగా ప్రచారం కూడా చేశారు. అలాగే గుజరాత్ వచ్చినప్పుడు ట్రంప్ సైతం మోదీని కొనియాడి తమ స్నేహాన్ని చాటుకున్నారు. కాబట్టి రానున్న నాలుగేళ్ల పాటు భారత అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం, వ్యాఖ్యానాలు ఉండబోవని ఆశించవచ్చు.

### వాణిజ్యం

వాణిజ్యం విషయంలో భారత్ విధానాలను ట్రంప్ తప్పుబడుతూ వచ్చారు. భారత్ దిగుమతి చేసుకునే అమెరికా ఉత్పత్తులపై అధిక పన్నులు, సుంకాలు విధిస్తున్నామని, తద్వారా వారి వ్యాపారం సాగడం లేదన్నది ట్రంప్ మనోగతం. అదే సమయంలో భారత్ నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న సేవలు, వస్తువులపై ఆ దేశం విధిస్తున్న పన్నులు, సుంకాలతో పోల్చితే.. భారత్ విధిస్తున్న పన్నులు చాలా ఎక్కువగా ఉన్నాయని, ఇది వాణిజ్యంలో సమతుల్యత లేకుండా చేస్తుందని ఆయన ఆరోపిస్తున్నారు. నిజానికి 4 దశాబ్దాల క్రితం అమెరికా వాణిజ్యం ప్రపంచమంతా విస్తరించగా, నేడు అమెరికా మార్కెట్ను చైనా ఆక్రమించుకుంది. ఐటీ వంటి సేవా రంగాన్ని భారత్ ఆక్రమించుకుంది. దీంతో స్థానిక పరిశ్రమలకు వ్యాపారం లేకుండా పోయింది. స్థానిక యువతకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. అందుకే భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 20% ఏకరూప సుంకం విధించాలని, చైనా నుంచి వచ్చే వస్తువులపై 60% సుంకం విధించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఒకవేళ ఇదే జరిగితే భారత జీడీపీ స్వల్పంగా దెబ్బతినే అవకాశం ఉంది. కొందరు ఆర్థికవేత్తల అంచనాల ప్రకారం 2028 నాటికి భారత జీడీపీ 0.1% మేర కుదించుకుపోవచ్చు.

### రెండుసార్లు అధ్యక్షులుగా

✓ వరుసగా రెండుసార్లు అధ్యక్షులుగా అయినవారి జాబితా చాలా పెద్దదే. జార్జ్ వాషింగ్టన్ (1789, 1792), థామస్ జెఫర్సన్ (1800, 1804), జేమ్స్ మాడిసన్ (1808, 1812), జేమ్స్ మోన్రో (1816, 1820), ఆండ్రూ జాక్సన్ (1828, 1832), అబ్రహం లింకన్ (1860, 1864), యులిసెస్ గ్రాంట్ (1868, 1872), విలియన్ మెకిన్లీ (1896, 1900), ఉడ్రో విల్సన్ (1912, 1916), డ్వైట్ ఐసన్హోవర్ (1952, 1956), రిచర్డ్ నిక్సన్ (1968, 1972), రొనాల్డ్ రీగన్ (1980, 1984), బిల్ క్లింటన్ (1992, 1996), జార్జ్ డబ్ల్యూ బుష్ (2000, 2004), బరాక్ ఒబామా (2008, 2012).

### ఇమ్మిగ్రేషన్

ఇది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపే అంశం. అమెరికాలో లక్షల సంఖ్యలో భారతీయులు వర్క్ వీసాపై పనిచేస్తున్నారన్న విషయం అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా వారిలో దక్షిణాది రాష్ట్రాలవారు, అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందినవారు అధిక సంఖ్యాకులు. భారత్ సహా ఆసియా దేశాల వచ్చేవారు అధిక జీతాలు పొందే ఉద్యోగాలు తన్నుకుపోతున్నారని, కింది స్థాయి ఉద్యోగాలను మెక్సికన్, లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ దేశాలవారు తన్నుకుపోతున్నారని అమెరికా సమాజం భావిస్తోంది. దీంతో స్థానిక అమెరికన్లు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. దేశ జనాభాలో 60% వరకు ఉన్న స్థానిక అమెరికన్లలో ఈ అంశంపై నెలకొన్న అసహనమే ట్రంప్ విజయానికి కారణమైందని కూడా అర్థం చేసుకోవచ్చు. ట్రంప్ గతంలోనూ హెచ్1-బి వీసాల జారీ విషయంలో అనేక సరికొత్త ఆంక్షలు తీసుకొచ్చి కఠినతరం చేశారు. అమెరికా వికాసానికి హెచ్1-బి ఒక ముప్పుగా మారిందని కూడా వ్యాఖ్యానించారు. అయితే గతంతో పోల్చితే భారతీయ వృత్తి నిపుణుల విషయంలో ఆయన కొంత సానుకూల వైఖరి కనబరుస్తున్నారు. అమెరికాలో శాశ్వత నివాసం కోసం ఎదురుచూస్తున్న భారతీయులకు గ్రీన్ కార్డ్ (శాశ్వత నివాసం కోసం ఇచ్చేవి) మంజూరు చేస్తారని ఆశిస్తున్నారు.

### నిలకడ లేని వ్యక్తిగా


అయితే ట్రంప్ నిలకడ లేని వ్యక్తిగా కూడా పేరొందారు. మిత్ర దేశాలైన జపాన్, సౌత్ కొరియాతోనూ పేచీకి దిగిన సందర్భాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ట్రంప్ తమ దేశ వలస చట్టాలు, విధానాల్లో ఎలాంటి మార్పులు తీసుకొస్తారోనన్న ఆందోళన అక్కడున్న భారతీయులతో పాటు ఆ దేశానికి వెళ్లి స్థిరపడాలని కోరుకుంటున్న భారతీయుల్లో నెలకొంది.

**సత్య ఎంవివిఎస్**
**హైదరాబాద్‌జి**

## వచ్చే ఏడాది ప్రమాణస్వీకారం





అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ ట్రంప్ ఇచ్చిన నినాదానికి అమెరికన్లు ఓట్ల వర్షం కురిపించారు. దీంతో అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయ్యారు. 538 ఎలక్టోరల్ ఓట్లలో విజయానికి కావాల్సిన 270 ఓట్లను ట్రంప్ సాధించారు. బుధవారం రాత్రి 11 గంటల సమయానికి ట్రంప్నకు 294 ఎలక్టోరల్ ఓట్లు దక్కగా, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 223 ఓట్లు సాధించారు. మొత్తంగా ట్రంప్ 71,727,828 (50.9 శాతం) ఓట్లు దక్కించుకోగా, కమలా హారిస్ 66,836, 253(47.4 శాతం) ఓట్లు సాధించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన ట్రంప్.. సగర్వంగా రెండోసారి శ్వేతసౌధంలోకి అడుగుపెట్టబోతున్నారు. అయితే, దానికి ఇంకా సమయం ఉంది. అమెరికాలో గెలిచిన అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేయడానికి సుదీర్ఘ సమయం పడుతుంది. ఇంచుమించు 11 వారాల సమయం పడుతుంది. అంటే ఇప్పుడు విజయం సాధించిన వారు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారం చేస్తారు . తొలుత నవంబర్లో ఎన్నికైన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీన జరిగేది. ఇందు కోసం దాదాపు నాలుగు నెలల సమయం పట్టేది. అమెరికాలో 'గ్రేట్ డిప్రెషన్' సందర్భంగా ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నిక నుంచి ప్రమాణ స్వీకారానికి మధ్యలో ఉన్న గ్యాప్ను మూడు నెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణను తీసుకొచ్చారు. దాని ప్రకారం నవంబర్లో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారు. దీని వెనుక చాలా కారణాలు ఉంటాయని చెబుతుంటారు. ఎన్నికల నుంచి ప్రమాణస్వీకారం మధ్య సుదీర్ఘ వ్యవధి ఉండటానికి అధికార బదలాయింపులు కూడా ఓ కారణమని అక్కడి అధికారులు పేర్కొన్నారు. కొత్త అధ్యక్షుడు, ఆయన బృందం పాలనకు సిద్ధం కావడానికి ఈ సమయం ఇస్తారని సమాచారం. 2025 జనవరి 3న కొత్తగా ఎన్నికైన కంగ్రెషనల్ రిప్రజెంటేటివ్స్, సెనేటర్స్ ప్రమాణ స్వీకారం జరుగుతుంది. 2025 జనవరి 6న ఎలక్టోరల్ కాలేజ్ ఓట్లను కాంగ్రెస్ లెక్కిస్తుంది. దీని కోసం కాంగ్రెస్ ప్రత్యేక సంయుక్త సమావేశం జరుగుతుంది. 270 లేదా అంతకన్నా ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని దేశాధ్యక్షునిగా ప్రకటిస్తారు. దేశ ఉపాధ్యక్షునికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. 2025 జనవరి 20న మధ్యాహ్నం దేశాధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేస్తారు.




## యుద్ధాలు ఆపస్తారా?

మళ్లీ అధికారంలోకి వస్తా.. యుద్ధాలు ఆపేస్తానని ఎన్నికల ప్రచారంలో వాగ్దానాలు చేసిన డొనాల్డ్ ట్రంప్.. చెప్పినట్లుగానే జయభేరి మోగించారు. మరి రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్, ఇజ్రాయెల్-హెజ్ బొల్లా మధ్య యుద్ధాలను ఎలా ఆపుతారనే అంశం.. ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య రాజీ కుదర్చడం, ఇజ్రాయె ల్ను శాంతింపజేయడం అంత సులభమేమీ కాదు. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే ట్రంప్.. యుద్ధాల విషయంలోనూ వ్యూహాత్మకం గానే వ్యవహరించే అవకాశాలున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ విజయం సాధించడంతో ఉక్రెయిన్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాటో మిత్ర దేశాల నుంచి ఉక్రెయిన్కు మద్దతు తగ్గించేందుకు ట్రంప్ ఒత్తిడి చేస్తాడేమో అని భయపడుతున్నారు. విక్టరీ స్పీచ్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా పేరు ప్రస్తావించకుండానే.. "యుద్ధాన్ని 24 గంటల్లో ముగిస్తా" అంటూ ట్రంప్ ప్రకటించడంతో ఎక్కడ తమపై ఆంక్షలు విధిస్తాడో అన్న భయం వారిలో నెలకొన్నది. ట్రంప్ విజయం.. ప్రపంచ అంతంలా కనిపిస్తున్నదని పలువురు ఉక్రెయిన్ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా బలగాలను ఉప సంహరించుకుంటే తమ పరిస్థితి ఏంటని భయపడ్తున్నారు.




## ట్రంప్ విదేశాంగ విధానం

అమెరికా విదేశాంగ విధానంలో ట్రంప్ ఆసియా దేశాల్లో భారతదేశానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. గత పాలకులు మాత్రం పాకిస్తాన్కు ఇతోధికంగా సహకరిస్తూ పరోక్షంగా భారతదేశానికి నష్టం కలిగిస్తూ వచ్చారు. కానీ ట్రంప్ హయాంలోనే భారత్-అమెరికా సంబంధాలు బలోపేతమయ్యాయి. ఆయన హయాంలోనే అమెరికాతో భారత్ అతి పెద్ద రక్షణ ఒప్పందం చేసుకుంది. అంతేకాదు, మూలనపడ్డ క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్)ని పునరుద్ధరించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారు. భారతదేశానికి సరిహద్దుల్లో సమస్యలు సృష్టించడంతో పాటు భారత మార్కెట్పై గుత్తాధిపత్యానికి ప్రయత్నాలు చేస్తున్న చైనా పట్ల ట్రంప్ అనుసరించే వైఖరి మన దేశానికి కలిసొచ్చే అంశం.అలాగే భారతదేశానికి చిరకాల మిత్రదేశం రష్యా పట్ల ట్రంప్ వైఖరి డెమొక్రాట్ల మాదిరిగా లేదు. పైగా రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్తో ట్రంప్కు సత్సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం మొదలైన తర్వాత భారత్ ఏ పక్షానికి మద్దతు ఇవ్వకుండా తటస్థ వైఖరిని అవలంబిస్తూ రష్యాతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇది పశ్చిమ దేశాలకు నచ్చలేదు. ఇప్పుటు ట్రంప్ రాకతో ప్రపంచ పరిణామాల్లో చోటుచేసుకునే మార్పులు భారత్కు అనుకూలంగా మారతాయని ఆశించవచ్చు. ఎందుకంటే.. ట్రంప్ కూడా భారత్ మాదిరిగానే ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలతోనే పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారు.





## గతేడాదే వీడ్కోలు చెబుదామనుకున్నా.. గంగూలీ మాటలతో ఆగిపోయా

ఇదే నా చివరి రంజీ ట్రోఫీ.. ఐపీఎల్లో ఆడటమూ కష్టమేనని ప్రకటించిన భారత క్రికెటర్ వృాఎద్ధిమాన్ సాహా క్రికెట్కు వీడ్కోలు గురించి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. గతేడాదే క్రికెట్ను ఆస్వాదించడం ఆపేశానని.. అప్పుడే రిటైర్మెంట్పై నిర్ణయం తీసుకున్నట్లు చెప్పాడు. కానీ, టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీతో సంభాషించిన తర్వాత నిర్ణయం మార్చుకున్నట్లు సాహా తెలిపాడు. అందుకే, ఈ రంజీ ట్రోఫీతో మరోసారి బెంగాల్కు ప్రాతినిధ్యం వహించి గుడ్బై చెబుతానని స్పష్టంచేశాడు. నాకు ఈ ఏడాది సీజన్ ఆడాలని అస్సలు లేదు. కానీ, సౌరభ్ గంగూలీ, నా భార్య నన్ను ప్రోత్సహించారు. త్రివురతో రెండు సీజన్లు ఆడిన నన్ను చివరిసారిగా బెంగాల్ తరవున బరిలోకి దిగమని సూచించారు. సొంత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం ఎప్పుడూ సంతోషంగానే ఉంటుంది. ఈ క్రమంలో గంగూలీతో సంభాషణ నన్ను మార్చింది. గతేడాది నా శరీరం సహకరించకపోవడంతో క్రికెట్ ఆడేందుకు కష్టంగా అనిపించింది. గాయాలు కూడా ఇబ్బంది పెట్టాయి. దీంతో అతికష్టంగా ఆ ఒక్క సీజన్ను నెట్టుకొచ్చా. అప్పటికీ సీజన్ మొత్తం ఆడలేకపోయా. ఈసారి మాత్రం మొత్తం ఎడిషన్ ఆడాలని నిర్ణయించుకున్నా. మేం క్వాలిఫై అయితే, సీజన్ ఆసాంతం ఆడతా. కనీసం ఈడెన్ గార్డెన్స్లో నా చివరి మ్యాచ్ ఆడేందుకైనా ప్రయత్నిస్తా. దేశవాళీ క్రికెట్లో యువ క్రికెటర్లతో కలిసి ఆడా. ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్తో కూడా జట్టును పంచుకున్నా. అంతర్జాతీయ క్రికెట్లో ఇటీవల ఎక్కువ అవకాశాలు రాలేదనే బాధ లేదు. నన్ను నేను అలా ఎప్పుడూ అనుకోను. అసలు నేను క్రికెట్ ఆడటం ఎందుకు ప్రారంభించాను? ఎందుకంటే నాకు ఇష్టం కాబట్టి ఆడా. కానీ, గతేడాది మాత్రం ఆటను ఆస్వాదించడం ఆపేశా. ఇక ఈ సీజన్ తర్వాత క్రికెట్ ఆడటం ఆపేసి ముందుకుసాగుతా. తప్పకుండా ఫైనల్కు చేరుకుంటామనే నమ్మకంతో ఉన్నా. అలా జరగకపోతే కనీసం ఈడెన్ గార్డెన్స్లోనైనా ముగిస్తా అని సాహా తెలిపాడు.

# నేడు సౌతాఫ్రికాతో తొలి టీ20



నవంబర్ 8 నుంచి భారత్–దక్షిణాఫ్రికా మధ్య 4 మ్యాచ్ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్లో తొలి మ్యాచ్ దర్బన్లోని కింగ్స్మీడ్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో జరిగే ఈ సిరీస్లో చాలా మంది యువ ఆటగాళ్లు ఆడనున్నారు. గతేడాది కూడా సూర్య సారథ్యంలో దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా 3 మ్యాచ్ల టీ20 సిరీస్ ఆడింది. అప్పుడు ఇరు జట్లు 1–1 మ్యాచ్లు ఆడగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. ఈసారి సౌతాఫ్రికాలో జరిగే టీ20 సిరీస్ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని భారత జట్టు ఉవ్విళ్లూరుతోంది. ఈసారి టీమిండియా బలమైన ప్లేయింగ్ 11 స్క్వాడ్తో బరిలో దిగుతుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో అభిషేక్ శర్మతో పాటు ఓపెనింగ్ సంజూ శాంసన్ రానున్నాడు. 2024 టీ20 ప్రపంచకప్ నుంచి అభిషేక్ శర్మ ఓపెనింగ్ వస్తున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్తో జరిగే టీ20 సిరీస్లో సంజూ శాంసన్కు ఓపెనర్ అవకాశం లభించింది. దాన్ని సంజూ అందివచ్చుకుని అద్భుత సెంచరీ కూడా చేశాడు. సూర్యకుమార్ యాదవ్ను మూడో స్థానంలో వస్తాడు. అతడితో పాటు తిలక్ వర్మ కూడా మిడిలార్డర్లో చోటు దక్కించుకోవచ్చు. గాయం నుంచి కోలుకున్న తర్వాత చాలా కాలం తర్వాత తిలక్ వర్మ టీ20 జట్టులోకి వచ్చాడు.

ఈ సిరీస్లో హార్దిక్ పాండ్యా కూడా భాగమయ్యాడు. అతను 5వ స్థానంలో రావచ్చు. ఇది కాకుండా రింకూ సింగ్, అక్షర్ పటేల్లకు ఫినిషింగ్ వస్తారు. ప్లేయింగ్ 11 లో 1 స్పిన్నర్, 3 ఫాస్ట్ బౌలర్లను ఉండవచ్చు. వరుణ్ చక్రవర్తి రెండవ స్పిన్నర్గా అర్ష్దీప్ సింగ్, యశ్ దయాల్, అవేష్ ఖాన్ ఫాస్ట్ బౌలర్లుగా జట్టులో ఉంటారు. ఒకవేళ యశ్ దయాల్కు అవకాశం లభిస్తే, ఇది అతనికి తొలి మ్యాచ్ అవుతుంది. ఇంతకు ముందు కూడా అతను టీమ్ ఇండియాకు ఎంపికయ్యాడు. కానీ ప్లేయింగ్ 11లో ఎప్పుడూ చేర్చబడలేదు. దీంతో పాటు జితేష్ శర్మ, రమణదీప్ సింగ్, రవి బిష్ణోయ్, విజయ్కుమార్ విశాక్ వంటి ఆటగాళ్లు కూడా టీమ్ ఇండియా జట్టులో ఉన్నారు.

**టీమిండియా అంచనా జట్టు:**
అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, యశ్ దయాల్, అర్ష్దీప్ సింగ్ మరియు అవేష్ ఖాన్.

**దక్షిణాఫ్రికా అంచనా జట్టు:**
ర్యాన్ రికెల్టన్, రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, కేశవ్ మహరాజ్, మార్కో జాన్సెన్, గెరాల్డ్ కోయెట్జీ, ఒట్నీల్ బార్ట్మన్, పాట్రిక్ క్రూగర్

**రికార్డుల వేటలో సూర్యకుమార్!**
సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమ్ఇండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లో ఇరు జట్లూ తలపడిన సంగతి తెలిసిందే. అప్పుడు భారత్ విజేతగా నిలిచి కప్పు సొంతం చేసుకుంది. ఇప్పుడు ద్వైపాక్షిక సిరీస్లో భాగంగా నాలుగు టీ20లను ఆడనుంది. పొట్టి ఫార్మాట్లో దక్షిణాఫ్రికా జట్టుపై టీమ్ఇండియాదే ఆధిక్యమైనప్పటికీ.. ఈసారి మాత్రం గట్టి పోటీనిచ్చేందుకు ఆతిథ్య టీమ్ సిద్ధంగా ఉంది. శుక్రవారం దర్బన్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈక్రమంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అరుదైన రికార్డులకు చేరువగా ఉన్నాడు. టీ20ల్లో దూకుడుగా ఆడే సూర్య 2021లో అరంగేట్రం చేశాడు. అప్పటినుంచి ఇప్పటివరకు 74 టీ20లు ఆడిన అతడు 2,544 పరుగులతో కొనసాగుతున్నాడు. 169.48 స్ట్రైక్రేట్తో నాలుగు సెంచరీలు, 21 హాఫ్ సెంచరీలు సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ దక్షిణాఫ్రికాపై 346 పరుగులు చేశాడు. కేవలం ఏడు మ్యాచుల్లోనే 175.63 స్ట్రైక్రేట్ సాధించాడు. మరో 107 పరుగులు చేస్తే భారత్ – దక్షిణాఫ్రికా టీ20 మ్యాచుల్లో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్గా నిలుస్తాడు. ఈయన కన్నా సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్ (452) ముందున్నాడు.

ఈ సిరీస్లో కనీసం మరో ఆరు సిక్సు కొడితే 150 మార్కు తాకిన బ్యాటర్గా నిలుస్తాడు. అతడికంటే ముందు మార్టిన్ గప్టిల్ (173), రోహిత్ శర్మ (205) ముందున్నారు. ప్రస్తుతం సూర్య 144 సిక్సతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. నికోలస్ పూరన్ (144) నాలుగులో ఉన్నాడు.ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ నాలుగు టీ20 సెంచరీలతో కొనసాగుతున్నాడు. అతడి కంటే ముందు గ్లెన్ మాక్స్వెల్ (5), రోహిత్ శర్మ (5) ఉన్నారు. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో కనీసం ఒక్క సెంచరీ సాధించినా వారితో సమంగా నిలుస్తాడు. రెండు శతకాలు చేస్తే అగ్రస్థానం దక్కించుకుంటాడు.

**దక్షిణాఫ్రికాతో టీ20లు.. మనదే ఆధిపత్యం**
భారత యువ బౌలర్ అర్ష్దీప్సింగ్ అరుదైన ఘనతలకు చేరువగా ఉన్నాడు. భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసే అవకాశంతోపాటు.. ఒకే క్యాలెండర్ ఇయర్లో ఎక్కువ వికెట్లు పడగొట్టిన బౌలర్గా నిలిచే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం అర్ష్దీప్ సింగ్ 56 అంతర్జాతీయ టీ20ల్లో 87 వికెట్లు తీశాడు. మరో 13 వికెట్లు తీస్తే వికెట్ల సెంచరీ అవుతుంది. ఇలా భారత్ తరఫున వంద వికెట్లు తీసిన తొలి బౌలర్గా నిలుస్తాడు. ఒకే క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్గా భువనేశ్వర్ కొనసాగుతున్నాడు. 2022లో 32 మ్యాచుల్లో 37 వికెట్లు తీశాడు. ఇప్పుడు అర్ష్దీప్ 14 మ్యాచుల్లో 28 వికెట్లతో ఉన్నాడు. మరో 10 వికెట్లు తీస్తే ఆ రికార్డునూ సొంతం చేసుకొనే అవకాశం ఉంది.

## డాన్ బ్రాడ్‌మెన్‌కు తప్పలేదు..
# పృథ్వీ షా అధైర్యపడొద్దు



యువ ఆటగాడు పృాఎథ్వీ షా( )ను జట్టు నుంచి ముంబయి తప్పించింది. రంజీ ట్రోఫీలోని మిగతా రౌండ్లలో ఆడకుండా పక్కనపెట్టింది. ఫిట్నెస్ స్థాయి మరీ దారుణంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత జట్టులోనూ స్థానం దక్కక.. ఇప్పుడు దేశవాళీ క్రికెట్లోనూ పక్కనపెట్టడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఈక్రమంలో పృాఎథ్వీషాకు ధైర్యం చెబుతూ మాజీ కోచ్ గ్రెగ్ ఛాపెల్ సోషల్ మీడియా వేదికగా ఓ లేఖ రాశారు. అథ్లెట్ల కెరీర్లో ఒడిదొడుకులు సహజమేనని, వాటికి ఎదురొడ్డి పోరాడాలని సూచించాడు. అప్పుడే సానుకూల మార్పులు వస్తాయని పేర్కొన్నాడు. గ్రెగ్ ఛాపెల్ భారత క్రికెట్ జట్టుకు గతంలో కోచ్గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. సౌరభ్ గంగూలీ కెప్టెన్గా ఉన్నప్పుడు ఛాపెల్ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. మాజీ క్రికెటర్ అయిన గ్రెగ్ ఇప్పుడు వ్యాఖ్యాత, క్రికెట్ విశ్లేషకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

హాయ్ పృాఎథ్వీ.. నీ పరిస్థితిని నేను అర్థం చేసుకోగలను. ఇప్పుడు నువ్వు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి తెలుసు. ముంబయి జట్టులో స్థానం దక్కలేదు. ఎవరికైనా నిరుత్సాహం కలగడం సహజమే. అథ్లెట్లకు ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణం. అయితే, ఇప్పుడు దొరికిన అవకాశాన్ని టర్నింగ్ పాయింట్గా మలుచుకోవాలి. కెరీర్, క్యారెక్టర్లను ఉన్నతంగా మార్చుకోవడానికి వినియోగించుకోవాలి. నిన్ను అండర్ –19 జట్టు నుంచి చూస్తున్నా. అద్భుతమైన టాలెంట్ కలిగిన ప్లేయర్వి. ఎంతోమంది యువ క్రికెటర్లను చూశా. వారిలో లేని స్పెషాలిటీ నీలో ఉందని గమనించా. నీ క్రికెట్ ప్రయాణాన్ని గమనిస్తూనే ఉన్నా. అయితే, ఇప్పటికీ నీ నుంచి అత్యుత్తమ ఆటతీరు బయటకు రాలేదని అనుకుంటున్నా అని గ్రెగ్ తెలిపాడు.

ఆ ఒక్కటి గుర్తుపెట్టుకో..
గొప్ప గొప్ప అథ్లెట్లకే కష్టాలు తప్పలేదు. క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్మన్ కూడా ఇలాంటివాటిని అనుభవించారు. కానీ, తన పంథాలో పోరాడి మరీ విజయం సాధించారు. అందుకే వారు దిగ్గజాలుగా మారారు. నా కెరీర్లోనూ చాలాసార్లు జట్టులో స్థానం దక్కించుకోలేకపోయా. ప్రతిసారి నన్ను నేను సమీక్షించుకొని ముందుకు సాగిపోయేవాడిని. అందుకే, మనం ఎలా స్వీకరించామనేది అత్యంత కీలకం. తప్పకుండా నువ్వు ఈ కష్టాల నుంచి గట్టెక్కుతావు. అప్పటివరకూ అధైర్యపడొద్దు అని ఛాపెల్ సూచించాడు.

## సఫారీలతో నాలుగు టీ20లు..
# ఫోకస్ అంతా సంజు శాంసన్‌పైనే



నాలుగు టీ20 మ్యాచ్ల సిరీస్ కోసం టీమ్ఇండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లింది. నవంబర్ 8న దర్బన్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్లో ఫోకస్ అంతా సంజు శాంసన్ ( )పైనే ఉంటుందని భారత మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. సంజు నిలకడగా రాణించకపోవడమే అందుకు కారణమని కుంబ్లే తెలిపాడు. దాదావు పదేళ్ల క్రితం భారత జట్టులోకి వచ్చిన శాంసన్ ఇప్పటికీ తన స్థానాన్ని పదిలం చేసుకోలేదు. నిలకడ లేమి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో సంజు విఫలమయ్యాడు. దీంతో అతడిని కొన్నిసార్లు తుది జట్టు నుంచి తప్పించడం లేదా జట్టులోకి తీసుకోకపోవడం చేశారు. అయితే, ఇటీవల బంగ్లాదేశ్తో జరిగిన టీ20లో మాత్రం శాంసన్ సెంచరీ బాదాడు. ఇప్పుడు అతను సఫారీలతో టీ20 సిరీస్కు ప్రధాన వికెట్కీపర్గా ఎంపికయ్యాడు.

సంజు శాంసన్ను జట్టులో పర్మినెంట్గా ఉంచడం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. బంగ్లాదేశ్పై చేసిన సెంచరీ అతనికి చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. శాంసన్ సామర్థ్యం మనకు తెలుసు. అతను క్లాస్ ప్లేయర్. ఆటలో స్థిరత్వం కొంచెం లోపించింది. భారత సెలక్టర్లు దానిని దృాఎష్టిలో ఉంచుకుంటారని కచ్చితంగా అనుకుంటున్నాను. శాంసన్ను ఓపెనర్గా లేక తర్వాతి మూడు స్థానాల్లో ఎక్కడ ఆడించినా రాణిస్తాడని నమ్ముతున్నాను. క్రీజులో లోపలికి జరిగి బ్యాక్ఫుట్పై బలంగా నిలబడి షాట్లు కొట్టగలడు. ఫాస్ట్ బౌలర్ల బౌలింగ్లో కాస్త సమయం తీసుకునే ఆడతాడు. స్పిన్నర్లపై మాత్రం బలమైన షాట్లతో విరుచుకుపడతాడు. దక్షిణాఫ్రికాలోని పరిస్థితుల్లో అతను నాలుగు మ్యాచ్లో ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది అని అనిల్ కుంబ్లే వివరించాడు.

శ్రేయస్ డబుల్ సెంచరీ
భారత టెస్టు జట్టులో తిరిగి చోటు దక్కించుకోవడంపై దృాఎష్టిపెట్టిన శ్రేయస్ అయ్యర్ రంజీ ట్రోఫీలో అదరగొడుతున్నాడు. ఒడిశాతో జరుగుతున్న మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో ఈ ముంబయి బ్యాటర్ 228 బంతుల్లో 233 పరుగులు చేశాడు. 201 బంతుల్లోనే శ్రేయస్ డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇదే సీజన్లో మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్లో శ్రేయస్ 142 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

## డబ్ల్యూపీఎల్ 2025
# రిటెన్షన్..




మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్ వచ్చే ఏడాది జరగనుంది. అంతకంటే ముందు వేలం నిర్వహించనున్నారు. దీంతో ఫ్రాంఛైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించడానికి నవంబర్ 7 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఇచ్చారు. ఆ గడువు ముగియడంతో ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుంది, ఎవరిని వదిలేసింది అనే వివరాలను వెల్లడించారు. వేలంలో ఒక్కో ఫ్రాంఛైజీ రూ.15 కోట్లు ఖర్చు పెట్టడానికి అనుమతి ఇచ్చారు. వేలం ఎప్పుడు నిర్వహిస్తారనేది ఇంకా ప్రకటించలేదు. ఏ జట్టు ఎవరిని రిటైన్ చేసుకుందంటే..

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**
స్మృతి మంధాన, ఎస్ మేఘన, రిచా ఘోష్, ఎలీస్ పెర్రీ, జార్జియా వేర్హామ్, శ్రేయాంక పాటిల్, ఆశా శోభనా, సోఫీ డివైన్, రేణుకా సింగ్, సోఫీ మోలినెక్స్, ఏక్తా బిష్త్, కేట్ క్రాస్, కనికా అహుజా, డాని–వ్యాట్ (యూపీ వారియర్స్ నుంచి ట్రేడ్).

**ముంబయి ఇండియన్స్**
అమన్జోత్ కౌర్, అమేలియా కెర్, క్లో ట్రయాన్, హర్మన్ప్రీత్ కౌర్ (కెప్టెన్), హేలీ మాథ్యూస్, జింతిమణి కలిత, నాట్ సివర్, పూజా వస్త్రాకర్, సైకా ఇషాక్, యాస్తికా భాటియా, షబ్నిమ్ ఇస్మాయిల్, ఎస్ సజన, అమన్దీప్ కౌర్, కీర్తన బాలకృాఎష్ణన్.

**దిల్లీ క్యాపిటల్స్**
అలిస్ క్యాప్సే, అరుంధతి రెడ్డి, జెమీమా రోడ్రిగ్స్, జెస్ జోనాస్సెన్, మారిజెన్ కాప్, మెగ్ లానింగ్ (కెప్టెన్), మిన్ను మణి, రాధా యాదవ్, షెఫాలీ వర్మ, శిఖా పాండే, స్నేహ దీప్తి, తానియా భాటియా, టిటాస్ సాధు, అన్నాబెల్ సదర్లాండ్.

**యూపీ వారియర్స్**
అలిస్సా హీలీ, అంజలి శర్వాణి, దీప్తి శర్మ, గ్రేస్ హారిస్, కిరణ్ నవ్గిరే, చమరి ఆటపట్టు, రాజేశ్వరి గైక్వాడ్, శ్వేతా సెహ్రావత్, సోఫీ ఎకిల్స్టోన్, తహ్లియా మెక్గ్రాత్, తహ్లియా మెక్గ్రాత్, వృాఎందా దినేష్, పూనమ్ ఖేమ్నార్, సైమా ఠాకూర్, గౌహెర్ సుల్తానా.

**గుజరాత్ జెయింట్స్**
ఆష్లీ గార్డ్నర్, బెత్ మూనీ, దయాళన్ హేమలత, హర్లీన్ డియోల్, లారా వోల్వార్డ్, షబ్నమ్ షకీల్, తనూజా కన్వర్, ఫోబ్ లిచ్ఫీల్డ్, మేఘనా సింగ్, కష్వీ గౌతమ్, ప్రియా మిశ్రా, మన్నత్ కశ్యప్, సయాలీ సత్ఘారే

## సెంచరీలతో చెలరేగిన బ్రాండన్ కింగ్, కార్టి

### 2-1తో సిరీస్ ను కైవసం చేసుకున్న వెస్టిండీస్.



కేసీ కార్టి, బ్రెండన్ కింగ్ ల సెంచరీల దెబ్బకు వెస్టిండీస్ మూడో మ్యాచ్లో ఇంగ్లాండ్ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి వన్డే సిరీస్ను కైవసం చేసుకుంది. సిరీస్లోని తొలి మ్యాచ్లో వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో గెలుపొందగా, రెండో మ్యాచ్లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సిరీస్ డిసైడ్ మ్యాచ్ లో వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో భారీ విజయంతో వన్డే సిరీస్ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్లో కేసీ కార్టి తన కెరీర్లో మొదటి సెంచరీని సాధించాడు. దింతో వెస్టిండీస్ జట్టు విజయాన్ని నమోదు చేయడంలో ఎలాంటి ఇబ్బంది పడలేదు. కార్టి కేవలం 114 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో అజేయంగా 128 పరుగులు చేశాడు. కార్టి 97 బంతుల్లో తన తొలి సెంచరీని సాధించాడు. వెస్టిండీస్ తరఫున ఈ ఘనత సాధించిన మొదటి సెయింట్ మార్టెన్ క్రికెటర్గా నిలిచాడు. అతని తర్వాత, కింగ్ తన సెంచరీని పూర్తి చేశాడు. రెండుసార్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సరైన సమయంలో సెంచరీ చేశాడు. జూలై 2023లో జరిగిన ప్రపంచ కప్ క్వాలిఫైయర్ తర్వాత వన్డేల్లో అతని ఈ ఇన్నింగ్స్ అతని మొదటి యాభై ప్లస్ స్కోరు.

ఆంటిగ్వాలో జరిగిన రెండో మ్యాచ్లో ఉత్కంఠ విజయం సాధించిన తర్వాత ఇంగ్లండ్ జట్టు ఆత్మవిశ్వాసంతో మూడో మ్యాచ్లోకి ప్రవేశించింది. అయితే ఇక్కడ బౌలర్లు రాణించలేకపోయారు. ఇంగ్లండ్ కెప్టెన్ లివింగ్స్టోన్ తన తొమ్మిది మంది బౌలర్లలో ఏడుగురిని కార్టి, కింగ్లను వికెట్ తీయడానికి ఉపయోగించాడు. కానీ, ప్రయోజనం లేకపోయింది. కార్టి–కింగ్ జోడీ మూడో వికెట్కు 209 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అంతకుముందు, ఇంగ్లండ్ పవర్ప్లే ముగిసే సమయానికి 24/4 పేలవమైన స్కోరు నుండి కోలుకుంది. చివరకు ఛేజింగ్ కు అవసరమైన 263 పరుగులు చేసింది. జట్టు తరఫున వికెట్ కీపర్ బ్యాట్స్మెన్ ఫిల్ సాల్ట్, డాన్ మౌస్లీ అర్ధ సెంచరీలతో రాణించారు. వీరిద్దరూ కాకుండా శామ్ కుర్రాన్ 40 పరుగులు, జోఫ్రా ఆర్చర్ 38 పరుగులు చేయగా, జామీ ఓవర్టన్ 32 పరుగులు చేశారు. వెస్టిండీస్ తరఫున మాథ్యూ ఫోర్డ్ 35 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా.. అతడితో పాటు అల్జారీ జోసెఫ్, రొమారియో షెపర్డ్ చెరో రెండు వికెట్లు తీశారు.

## టార్గెట్ బుమ్రా.. ఆసీస్ మాస్టర్ ప్లాన్



బోర్డర్– గావస్కర్ ట్రోఫీ ఇటు భారత్తోపాటు అటు ఆస్ట్రేలియాకు అత్యంత కీలకం. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు చేరుకోవాలంటే సిరీస్ విజయంతో పాటు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకూడదు. ఈ సిరీస్లో అందరి దృాఎష్టి బుమ్రాపైనే ఉంది. అతడిని అడ్డుకోవడంపైనే ఆసీస్ అవకాశాలు ఆధారపడి ఉన్నాయనేది ప్రతిఒక్కరికీ తెలిసిందే. ఈక్రమంలో బుమ్రాను కట్టడి చేసేందుకు ఆస్ట్రేలియా ఓ మాస్టర్ ప్లాన్ వేసినట్లు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ వ్యాఖ్యానించాడు. షెడ్యూల్ చూస్తే అలానే అనిపిస్తుందని పేర్కొన్నాడు. భారత జట్టులో బుమ్రా కాకుండా.. మిగతా పేసర్ల పరిస్థితి అంతర్జాతీయ స్థాయిలో లేకపోవడం కాస్త ఇబ్బందికరమేనని తెలిపాడు. షమీ ఉండుంటే టీమ్ఇండియాను అడ్డుకోవడం ఆసీస్కు కష్టంగా మారేదని స్పష్టంచేశాడు. షెడ్యూలింగ్లోనే ఆసీస్ స్మార్ట్గా వ్యవహరించింది. అలాగే తమ బ్యాటింగ్పైనా స్పష్టత ఉంది. కానీ, ఆస్ట్రేలియాకు బుమ్రా నుంచి అతిపెద్ద ముప్పు ఉంది. అందుకోసం మూడు పిచ్లను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పెర్త్ వేదికగా జరిగే మ్యాచ్లో వేడి దెబ్బకు బుమ్రా ఉడికిపోయేలా ప్రణాళికలను రూపొందించినట్లు ఉంది. సాధారణంగా అతడే ఎక్కువ ఓవర్లు వేయాల్సి ఉంటుంది. కానీ, అక్కడి పరిస్థితులు అందుకు సహకరించవు. ఇతర బౌలర్ల నుంచి సహకారం లేకపోతే మాత్రం బుమ్రా పైనే ఎక్కువ భారం పడనుంది. ఇదేతరహాలో అడిలైడ్, బ్రిస్బేన్లో కూడా పేస్ బౌలర్లకు పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. ప్రతి మ్యాచ్లో బుమ్రానే ఎక్కువ ఓవర్లు వేయాల్సి ఉంటుంది. షమీ లేకపోవడం ఇప్పటికైతే టీమ్ఇండియాకే నష్టం అని డౌల్ వ్యాఖ్యానించాడు.

# ఘాటుగా 'ఘాటి' ఫస్ట్ లుక్



క్వీన్ అనుష్క శెట్టి, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడితో ఎక్సయిటింగ్ న్యూ ప్రాజెక్ట్ 'ఘాటి' కోసం మరోసారి కొలాబరేట్ అయ్యారు. యు.వి. క్రియేషన్స్ సమర్పణలో, రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్ల మూడి నిర్మించిన ఈ చిత్రం, బ్లాక్ బస్టర్ 'వేదం' తర్వాత అనుష్క, క్రిష్ కాంబినేషన్ లో వస్తున్న సెకండ్ మూవీ. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై అనుష్కకు ఇది నాలుగో సినిమా. అనుష్క పుట్టినరోజును సెలబ్రేట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రివిల్ చేశారు. ఫస్ట్ లుక్ అనుష్క పాత్ర యొక్క స్టన్నింగ్ అండ్ రూత్ లెస్ అవతా ర్‌ను ప్రజెంట్ చేసింది. పోస్టర్‌లో, అనుష్క తల, చేతుల నుండి రక్తం కారుతున్నట్లు కనిపిస్తుంది, ఆమె నుదిటిపై బిందీతో, బంగా స్మోక్ చేస్తూ కనిపించడం స్టన్నింగ్‌గా వుంది. కన్నీటి కళ్ళు, నోస్ రింగ్స్, ఆమె పాత్ర ఇంటెన్స్‌ని తెలియజేస్తూ, పాత్రపై క్యురియాసిటీని క్రియేట్ చేశాయి. ఇమేజ్‌లోని ప్రతి ఎలిమెంట్ కథానాయిక జీవితంలోని కఠినమైన కోణాలను లోతుగా అన్వేషించే ఇంటెన్స్ ఫిల్మ్‌ని సూచిస్తున్నాయి. బ్లడ్ షేడ్స్, ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, మను గడ, పోరాటాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. పోస్టర్ ఎమోషనలీ చార్జ్, ఇంటెన్స్ జర్నీకి టోన్‌ని సెట్ చేస్తుంది. ఘాటీ గ్రిప్పింగ్ యాక్షన్ థ్రిల్లర్‌గా వుంటుంది, క్రిష్, అనుష్కను హై-ఆక్టేన్, యాక్షన్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌లో ప్రెజంట్ చేస్తున్నారు.

# శంకర్ సినిమాల్లో సామాజిక సందేశం

## - నిర్మాత దిల్ రాజు




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జనవరి 10, 2025న మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేస్తున్నారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నిర్మాతలు దిల్‌రాజు, ఆదిత్య రామ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా...

నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ "నా 21 ఏళ్ల ప్రయా ణంలో నిర్మాతగా 'గేమ్ చేంజర్' నా 50వ సినిమా. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. మూడేళ్ల క్రితం శంకర్ ఈ సినిమా స్టోరీ లైన్ నాకు చెప్పగానే ఎగ్జయిట్ అయ్యాను. ఆదిత్యరామ్ నాకు మంచి స్నేహితుడు. ఆయన ఇది వరకే తెలుగు సినిమాలను కూడా నిర్మించారు. తర్వాత ఆయన చెన్నైలో రియల్ ఎస్టేట్ చేస్తూ బిజీగా ఉండిపోయారు. ఇటీవల ఆయన్ని కలిసినప్పుడు నేను గేమ్ చేంజర్ మూవీని చేస్తున్నానని చెప్పగా, ఆదిత్య రామ్ కూడా ఇన్‌స్పైర్ అయ్యి ఇద్దరం కలిసి చేద్దామని నిర్ణయించుకున్నాం. ఈ ట్రావెల్ కంటిన్యూ అవుతుంది. ఈ సినిమాతో పాటు, మరికొన్ని తమిళ సినిమాలను, పాన్ ఇండియా సినిమాలను కూడా మేం నిర్మించటానికి ప్లాన్ చేస్తున్నాం. వారిసు సినిమా తర్వాత నేను తమిళంలో ఇంకా సినిమాలు చేయాలను కుంటున్నాను. నవంబర్ 9న గేమ్ చేంజర్ టీజర్‌ను లక్నోలో విడుదల చేయబోతున్నాం. తర్వాత యు.ఎస్‌లో ఓ భారీ ఈవెంట్ చేయటానికి ప్లాన్ చేస్తున్నాం. తర్వాత చెన్నైలో ఓ ఈవెంట్ చేస్తున్నాం. జనవరి తొలి వారంలో ఏపీ, తెలంగాణల్లో ఈవెంట్స్ నిర్వహిస్తాం. జనవరి 10న సంక్రాంతి స్పెషల్‌గా గేమ్ చేంజర్ సిని మాను రిలీజ్ చేస్తాం. చాలా ఎగ్జయిటింగ్‌గా ఉన్నాం. యూనివర్సల్‌గా గేమ్ చేంజర్ సినిమా అందరినీ మెప్పి స్తుంది. శంకర్ సినిమాలం టేనే స్పెషల్‌గా ఉంటాయి. సాంగ్స్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు సామాజిక సందేశం కూడా సినిమాలో ఉంటుంది.. అవన్నీ గేమ్ చేంజర్ మూవీలో ఉంటాయి. ట్రిపులార్ తర్వాత రామ్ చరణ్‌గారు గ్లోబల్ స్టార్ అయ్యారు. ఆయన హీరోగా నటిస్తోన్న సినిమా గేమ్ చేంజర్. కియారా అద్వానీ హీరోయిన్. ఎస్.జె.సూర్య కీ రోల్ చేశారు. తమన్ ఫెంటాస్టిక్ సాంగ్స్ అందించారు" అన్నారు.

# 'వికటకవి'... దేవతల గట్టు శాపం ఏంటి?



డిఫరెంట్ కంటెంట్‌తో వెబ్ సిరీస్, సినిమాలతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న వన్ అండ్ ఓన్లీ ఓటీటీ జీ5. ఈ మాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌ను తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ చేయబోతున్నారు. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే కావటం విశేషం. తాజాగా మేకర్స్ ఈ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ యంగ్ హీరో విశ్వక్ సేన్ ఈ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్‌ను గమనిస్తే.. హైదరాబాద్ విలీనం తర్వాత నల్లమల ప్రాంతంలోని 'అమరగిరి' అనే ప్రాంతాన్ని 30 ఏళ్లుగా ఓ శాపం పట్టి పీడిస్తుంటుంది. అమరిగిరిలోని దేవతల గట్టుకి వెళ్లటానికి ప్రజలు భయపడుతుంటారు. దాన్ని దేవత శపించిన గ్రామమని అక్కడి ప్రజలు భావిస్తుంటారు. అయితే ఆ గ్రామానికి చెందిన ప్రొఫెసర్ మాత్రం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తుంటాడు. అమరగిరిలో ఎవరూ చేదించలేని సమస్య ఉందని భావించి, దాని పరిష్కారానికి తన శిష్యుడైన రామకృష్ణను పంపిస్తాడు. అమరగిరి ప్రాంతానికి వెళ్లిన రామకృష్ణ ఏం చేస్తాడు.. అక్కడి సమస్యను ఎలా గుర్తిస్తాడు.. ఎలా పరిష్కరిస్తాడు.. అనే అంశాలను ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

# ఇండియా రన్ ఆఫ్ సిల్హౌట్స్ టూర్ 2024 హైదరాబాద్‌లో

ప్రపంచవ్యాప్తంగా 38 నగరాల్లో విజయవంతమైన తర్వాత, ప్రతీక్ కుహాద్ తనని తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిల్హౌట్స్ %% మా 2024 భారతదేశానికి, పర్యటన నవంబర్ 8 హైటెక్స్ సెంటర్‌లో హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. హిందీ రెండింటిలోనూ అతని ఆత్మీయమైన, ఆత్మపరిశీలనాత్మక సంగీతానికి ప్రసిద్ధి చెందాడు. బరాక్ ఒబామా యొక్క 2019 ఇష్టమైన సంగీతం ప్లే జాబితాలో ప్రదర్శించారు. అయితే "కసూర్" విడుదలైన తర్వాత చార్ట్-టాపింగ్ హిట్ అయింది. ముంబైలోని మాథమెటిక్స్ %% మాది, ఇది భారతదేశంలోని అతిపెద్ద అంతర్జాతీయ కచేరీలలో ఒకటి అని పేర్కొన్నాడు. సిల్హౌట్స్ వరల్డ్ టి మా, ప్రతీక్ హద్దులు దాటి భారత్‌లో తన స్థానాన్ని పదిలపరుచుకుంటూనే ఉన్నాడు. తన రాబోయే భారత పర్యటన గురించి ప్రతీక్ ఇలా పంచుకున్నాడు, "భారత్‌కు తిరిగి రావడం ఎప్పుడూ ప్రత్యేకమే. ప్రదర్శనలు ఇవ్వడానికి నాకు ఇష్టమైన నగరాల్లో హైదరాబాద్ ఒకటి మరియు అభిమానుల నుండి ఆదరణ ఇక్కడ నేను నిజంగా ఆరాధించే విషయం ఉంది. ఈ పర్యటన పెద్ద స్థాయిలో ఉంటుంది మరియు నేను దానితో థ్రిల్‌గా ఉన్నాను అది హైదరాబాద్‌లో మొదటిది. ఈ పర్యటనను నిర్వహిం చడానికి మేము చాలా కృషి చేసాము అన్నారు. ప్రతీక్ యొక్క సిల్హౌట్స్‌టూర్ హైదరాబాద్ షో నవంబర్8, సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది.



# విజువల్ ఫీస్ట్ 'థగ్ లైఫ్'


ఉలగనాయకన్ కమల్ హాసన్ ఇండియన్ సినిమా లివింగ్ లెజెండ్. 6 దశాబ్దాల సినీ కెరీర్‌లో ఎన్నో కల్ట్ క్లాసిక్ విజయాలతో, ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు సరికొత్తగా అద్భుతమైన సినిమాలిని అందించాలనే తపనతో పని చేస్తున్నారు. చాలా మంది దర్శకులు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా కమల్ హాసన్‌తో కలిసి పనిచేయాలని కోరుకుంటారు, ఎందుకంటే సినిమాలని చేయడంలో కమల్ హాసన్ ఓ యూనివర్సిటీ. తన అద్భుతమైన విజన్, రైటింగ్, డైరెక్షన్ తో అశేషమైన ప్రేక్షకాద రణ పొందిన లెజెండరీ దర్శకుడు మణిరత్నం. కమల్ హాసన్, మణి రత్నం 37 సంవత్సరాల క్రితం నాయకన్/నాయకుడు లాంటి ఆల్-టైమ్ క్లాసిక్‌ని అందించారు. ఈ ఆల్-టైమ్ క్లాసిక్ ఇండియన్ ఫిల్మ్ తరతరాలుగా ప్రేక్షకులలో కల్ట్ ఫాలోయింగ్ వుంది. టైమ్ మ్యాగజైన్ ప్రపంచ సినిమాల్లోని 100 ఆల్-టైమ్ క్లాసిక్స్ జాబితాలో వున్న ఏకైక భారతీయ చిత్రం ఇది. ఇలాంటి సెన్సేషనల్ కాంబినేషన్‌లో వారి అప్ కమింగ్ మూవీ 'థగ్ లైఫ్'ను ప్రకటించినప్పుడే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. చాలా మంది అభిమానులు, సినీ ప్రేమి కులు ఈ కాంబినేషన్ కోసం వేచి ఉన్నారు. చివరకు వారు 37 సంవత్సరాల తర్వాత ఒక ఎపిక్ యాక్షన్ డ్రామాను అందించడానికి రెడీ అయ్యారు. కమల్ హాసన్ విక్రమ్, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్ సినిమాల తర్వాత ఈ కాంబినేషన్ పై అంచనాలు మరింతగా పెరిగాయి.



# మట్కా కి మ్యూజిక్ చేయడం వెరీ ఛాలెంజింగ్‌గా

## అనిపించింది: జివి ప్రకాష్ కుమార్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**అమరన్, లక్కీ భాస్కర్, ఇప్పుడు మట్కా.. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు.. ఎలా అనిపిస్తోంది?**

చాలా హ్యాపీగా వుంది. దీపావళికి వచ్చిన అమరన్, లక్కీ భాస్కర్ ఈ రెండు సినిమాలు మంచి విజయాన్ని అందుకోవడం సంతోషంగా వుంది. మట్కా కూడా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని పూర్తి నమ్మకం వుంది.

మట్కా డైరెక్టర్ కరుణ కుమార్ గారికి అద్భుతమైన స్క్రిప్ట్ నాలెడ్జ్ వుంది. ఆయనకి ఉన్న డార్క్ ఫిలిం మేకింగ్ స్టయిల్ బ్రిలియంట్. మట్కా చాలా మంచి స్క్రిప్ట్. నాకు చాలా నచ్చింది. మట్కా తప్పకుండా మరో బ్లాక్ బస్టర్ మూవీ అవుతుంది.

**మీరు ఫస్ట్ ప్రిఫరెన్స్ స్క్రిప్ట్‌కి ఇస్తారా?**

నా ఫస్ట్ ప్రిఫరెన్స్ స్క్రిప్ట్‌కి ఉంటుంది. తర్వాత డైరెక్టర్ గురించి కూడా ఆలోచిస్తాను. తను ఇంతకుముందు ఎలాంటి సినిమాలు చేశారు? తన ఫిల్ మేకింగ్ స్టైల్ ఏమిటి, విజువల్ గా కథని ఎలా తీస్తారనేది కూడా చూస్తాను.

కరుణ్ కుమార్ స్క్రిప్ట్ పరంగా, విజువల్‌గా, టెక్నికల్‌గా చాలా అద్భుతమైన డైరెక్టర్. చాలా హై బడ్జెట్‌తో ఈ సినిమా గ్రాండ్‌గా తీశారు. లక్కీ భాస్కర్, అమరన్ లానే ఈ సినిమా కూడా చాలా పెద్ద హిట్ అవుతుంది.

**మట్కా పిరియాడికల్ స్టోరీ కదా.. మ్యూజిక్ కోసం ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

ఇది పిరియాడికల్ స్టోరీ. మ్యూజిక్ కూడా పిరియాడికల్‌గానే ఉండాలి. ఆడియన్స్ ని ఆ టైమ్స్‌లోకి తీసుకెళ్లాలి. ఈ విషయంలో మాకు చాలా రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. మోడరన్ సింథ్స్ వాడడం కుదరదు. పిరియాడిక్ టోన్‌ని క్రియేట్ చేయడానికి ఆ తరహా మ్యూజిక్‌ని సృష్టించాలి. ఆ టైమ్ పీరియడ్‌కి ఆడియన్స్‌ని మళ్లీ తీసుకురావాలంటే అలాంటి మ్యూజిక్ ని ప్రొడ్యూస్ చేయాలి. అది నాకు బిగ్ ఛాలెంజ్ అనిపించింది. మట్కా గ్యాంగ్ స్టర్ ఫిలిం. వైలెన్స్, యాక్షన్, హై ఎమోషన్ వుంటుంది. ఇది గాడ్ ఫాదర్ తరహా సినిమా.

# విడుదలకు సిద్ధమైన M4M(Motive For Murder)



తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసేలా.. సిల్వర్ స్క్రీన్‌పై మునుపెన్నడూ చూడని థ్రిల్లింగ్ సబ్జెక్టుతో రాబోతున్న చిత్రం వీ4వీ (Motive For Murder). తెలుగుతో పాటు ఐదు భాషలలో దర్శకనిర్మాత మోహన్ వడ్లపట్ల తెరకెక్కిం చిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల సన్నా హాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒకే ఒక కిల్లర్ క్యారెక్టర్ కనిపి స్తుంది. ఈ రెడ్ కలర్ పోస్టర్ చూస్తుంటే ఈ కిల్లర్ పూర్తిగా డిఫరెంట్‌గా.. నా రూటు వేరు అన్నట్లు ఉంది. ఆ పోస్టర్ డిజైన్, వీ4వీ టైటిల్ చూస్తుంటే హాలీవుడ్ సినిమా రేంజ్‌లో కనిపిస్తూ ఆ ఫీల్ కలుగుతుంది.

# 'లెవెన్' నుంచి లవ్లీ మెలోడీ

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి తగువాడు దొరికెనే సాంగ్ రిలీజ్ చేశారు. డి. ఇమ్మాన్ ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచిగా వున్నా యి. శ్వేతా మోహన్ లవ్లీ వాయిస్ తో మెస్మరైజ్ చేశారు. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీని చాలా ఇంట్రస్టింగ్ గా ప్రజెంట్ చేశారు. సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# కుటుంబ సమేతంగా చూడదగ్గ 'జాతర'

సతీష్ బాబు రాటకొండ హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహించిన సినిమా 'జాతర'. దీయా రాజ్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని గల్లా మంజునాథ్ సమర్పణలో మూవీటెక్ ఎల్ఎల్‌సితో కలిసి రాధాకృష్ణ ప్రొడక్షన్ కంపెనీ పతాకంపై రాధాకృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి నిర్మించారు. ఇంత వరకు ఎవ్వరూ టచ్ చేయని పాయింట్‌తో రగ్గ్‌గా, ఇంటెన్స్ డ్రామాతో 'జాతర' తెరకెక్కింది. చిత్తూరు జిల్లా బ్యాక్ డ్రాప్‌లో జరిగే జాతర నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఈ నెల 8న థియేటర్లలోకి రాబోతోంది. ఈ క్రమంలో నిర్మాత శివ శంకర్ రెడ్డి చిత్ర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. సాయి కుమార్, వినోద్ కుమార్ కాంబోలో ఇది వరకు ఓ సినిమాను నిర్మించాను. నాకు సినిమాలంటే చాలా ఇష్టం. ఈ క్రమంలో నా స్నేహితుడు సతీష్ చెప్పిన ఓ పాయింట్ చాలా నచ్చింది. అదే జాతర కథ. సతీష్ బాబు ఈ జాతర కథను యథార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్నారు. నాకు కథ చాలా నచ్చింది. అందుకే సినిమాను నిర్మించాను. చిత్తూరు జిల్లాలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ కథను సతీష్ బాబు రాశారు. 18 గ్రామాలకు కాపు కాసే దేవత.. చుట్టూ ఈ కథ తిరుగుతుంది. విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉంటుంది. టెక్నికల్‌గా హై స్టాండ ర్డ్‌లో ఈ మూవీ ఉంటుంది. ప్రసాద్ కెమెరా వర్క్ అందరినీ మెస్మరైజ్ చేస్తుంది. సీజీ వర్క్ కూడా చక్కగా కుదిరింది. ప్రణవ్ అందించిన పాటలు, ఇచ్చిన ఆర్ఆర్ సినిమాకు ప్రాణంగా నిలుస్తుంది. జాతర చిత్రాన్ని మూడు షెడ్యూల్స్‌లో 73 రోజుల పాటు చిత్రీకరించాం. షూటింగ్ చేసినన్ని రోజులు వర్షం పడుతూనే వచ్చింది. కానీ ఎప్పుడూ షూటింగ్‌కు ఆటంకం కలగలేదు. అదంతా కూడా పాలేటమ్మ మహిమ అని నేను నమ్ముతాను. మాకు ఎక్కడా కూడా అంతరాయం కలగలేదు. జాతర చిత్రానికి అందరూ కొత్త వాళ్లే పని చేశారు. టెక్నికల్ టీం కూడా కొత్తదే. కానీ చాలా అనుభవం ఉన్న వాళ్లు తీసిన చిత్రంలా ఉంటుంది. అందరూ ప్రాణం పెట్టి ఈ జాతర కోసం పని చేశారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా తెరకెక్కించాం.








PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.